VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

702951

సంపుటి 18 సంచిక 318] విజయవాడ 23—2—1969 ఆదివారం [8 పేజీలు 15 పై.

"విశాలాంధ్ర" సర్క్యులేషన్ పెంపుదల
ఉద్యమం సందర్భంగా ఫిబ్రవరి 15 నుండి మార్చి 15 వరకు
"విశాలాంధ్ర" చందా ప్రత్యేక తగ్గింపు రేట్లు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 40—00	....	రు. 55—00
6 నెలలకు	20—00	....	28—00
3 నెలలకు	11—00	....	14—00
నెలకు	3—75	....	5—00

దొంగలు జరిపిన కాల్పుల్లో ఎస్. ఐ. మృతి

జైపూర్, ఫిబ్రవరి 22

అల్వార్ సమీపంలో గతరాత్రి గజదొంగ రామనారాయణ్‌తో జరిగిన ఘర్షణలో రాజస్థాన్ పోలీసు సబ్ఇన్‌స్పెక్టరు శ్రీ భిక్కీలాల్ మరణించారని నేడు యిక్కడ అధికారరీత్యా ప్రకటించారు.

పంజాబు, హర్యానా, రాజస్థాన్‌లలో జరిపిన అనేక దాడులకు కారణమైన రామనారాయణ అరెస్టు అయినాడు. అతని సహచరులు ముగ్గురు పారిపోయారు.

ఢాకా కుట్ర కేసు ఉపసంహరణ

కాబినెట్ ఉపసంఘం

సర్వీసుల విలీనీకరణ జాబితా తయారీకి

హైదరాబాదు, ఫిబ్రవరి 22

రెవిన్యూ; పి. డబ్ల్యు. డి.; అటవీ; దేవాదాయ; ధర్మాదాయ శాఖలలోని సర్వీసుల విలీనీకరణ జాబితాను తయారు చేసేందుకు ఐదుగురు రాష్ట్ర మంత్రులతో కాబినెట్ ఉపసంఘం నేడు ఏర్పడింది.

మంత్రులు శ్రీయుతులు పి. వి. రాజా, తోట రామస్వామి, జె. వి. నర్సింగరావు, ఎస్. సిద్ధారెడ్డి వి. రామలింగరాజులతో ఏర్పడ్డ ఈ సంఘం నెటిసామ్యంత్రం ఈ జాబితాను తయారుచేసేందుకు సమావేశమౌతున్నది.

గూడ్సు బండికి ప్రమాదం

హైదరాబాదు, ఫిబ్రవరి 22

దక్షిణ మధ్యరైల్వేలోని నాందేడ్, ముగట్ స్టేషన్లమధ్య నేటి ఉదయం గూడ్సు బండి పట్టాలు తప్పి పడిపోయింది.

18 వాగన్లు పట్టాలు తప్పిపోయాయి అందులోని ఆరు వాగన్లు బోల్తా కొట్టాయి.

ప్రయాణీకులను ఒక రైలునుండి మరో రైలుకు చేరవేసేందుకు ఈ ప్రాంతంలో స్పెషల్ బస్సులు ఏర్పాటు చేశారు.

నేరుగా బండ్లు నడుచుటకు యింకా 24 గంటలు పడుతుందని అధికారులు తెలుపుతున్నారు.

వరంగల్‌కు మరో రిగ్గు

హైదరాబాదు, ఫిబ్రవరి 22

వరంగల్ పట్టణంలో త్రాగే నీటికి ఏర్పడ్డ కొరతను తొలగించేందుకు ప్రభుత్వం త్రవ్వకం పని అతిత్వరగా చేయగల మరో రిగ్గును పంపింది.

ఇంతవరకు పట్టణంలో ఐదు గొట్టపు బావులు పూర్తి చేయబడ్డాయి.

ఇవి గంటకు 4000 గ్యాలన్ల నీరు యిస్తున్నాయి.

పాక్ రక్షణ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

ఢాకాకుట్ర కేసును పాకిస్తాన్ ప్రభుత్వం ఉపసంహరించిందని పాకిస్తాన్ రేడియో నేటి మధ్యాహ్నం ప్రకటించింది.

ఈ కుట్ర కేసు సందర్భంగా అరెస్టు చేసిన వారినందరినీ విడుదల చేశారు.

విడుదలైన వారిలో షేక్ ముజిబుర్ రహ్మాన్, ఇతర నిందితులు ఉన్నారు.

కుట్ర కేసును ఉపసంహరించిన విషయాన్ని పాకిస్తాన్ రక్షణమంత్రి ఎ. ఆర్. ఖాన్ ఢాకాలో పత్రికల వారికి వెల్లడించారు.

అత్యవసర పరిస్థితిని రద్దు చేసిన అనంతరం తీసుకున్న చర్య ఇది అని, ప్రాథమిక హక్కులు పునరుద్ధరించబడినాయని ఆయన చెప్పారు.

పశ్చిమ పాకిస్తాన్ నుంచి తూర్పు పాకిస్తాన్‌ను విడగొట్టాలని, అందుకుగాను భారతీయులతో కలసి కుట్రపన్నారని ఆరోపిస్తూ షేక్‌ముజిబుర్ రహ్మాన్ తదితరులపై పాకిస్తాన్ ప్రభుత్వం ఈ కేసును బనాయించింది.

పాకిస్తాన్‌లో అయూబ్ పాలనకు, నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా చెలరేగిన ప్రజా వెల్లువ ఉధృతికి పాకిస్తాన్ ప్రభుత్వం లొంగివచ్చిన ఫలితంగానే ఢాకా కుట్ర కేసును ఎత్తివేయటం జరిగింది.

రానున్న యేడాదిలో అధ్యక్ష పదవికి తాను నిలబడబోనని గత రాత్రి అయూబ్ రేడియో ప్రసంగంలో ప్రకటించిన సందర్భంలోనే ఢాకా కుట్ర కేసును ఉపసంహరించే విషయాన్ని సూచన ప్రాయంగా తెలిపారు.

ప్రజాతంత్ర సంస్కరణలపై ప్రతిపక్షలతో అయూబ్ చర్చలు జరిపే విషయంలో ఉన్న ఆటంకం ఈ చర్యతో తొలగిపోయిందని పరిశీలకులు భావిస్తున్నారు.

షేక్‌ముజిబుర్ రహ్మాన్‌ను విడుదలచేయాలని, ఆయన చర్చలలో పాల్గొనాలని ప్రజాస్వామిక కార్యాచరణ కమిటీ, ఇతర ప్రతిపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేసిన విషయం పాఠకులకు విదితమే.

ప్రజాతంత్ర కార్యాచరణ కమిటీ కన్వీనరు హర్షం

ప్రస్తుతం రావల్పిండిలో ఉన్న ప్రజాతంత్ర కార్యాచరణ కమిటీ కన్వీనరు నవాబ్ జాదానస్రుల్లాఖాన్ ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ 'ఇదిశుభవార్త' అన్నారని పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

ప్రభుత్వం, అన్ని ప్రతిపక్షాల నాయకుల

[మిగతా 2 వ పేజీలో]

పాదరక్షలు వేసుకుంటే ఢాకాలో దేహశుద్ధి

ఢాకా, ఫిబ్రవరి 22

విదేశీయుడైనా, స్వదేశీయుడైనా, నిన్న ఢాకాలో పాదరక్షలు వుంచుకొని తిరిగిన వాళ్ళకు విద్యార్థులు, యువకులు దేహశుద్ధి చేశారు.

1952 లో జరిగిన భాషాపరమైన కల్లోలాలకు గురయి మరణించినవారి స్మృత్యర్థం నిన్న ఢాకాలో ప్రదర్శనలు జరిగాయి. వేలాది ప్రజలు, మృతుల సమాధులవద్దకు పాదరక్షలు లేకుండా నడిచివెళ్ళి శ్రద్ధాంజలి ఘటించారు.

అలా తాము వెళ్తుండగా దారిలో ఎవరు పాదరక్షలు వేసుకు కనిపించినా అటువంటి వారిని పట్టుకుని, ఇనుపకడ్డీలు, కర్రలు, రాళ్ళతో కొట్టారు.

కార్లలో పోతున్న బ్రిటన్ దేశస్తులను ఇతర దేశాల వారిని కూడా వదలలేదు. కార్లలో వెళ్తూకూడా విదేశీయులు తమ పాదరక్షల్ని చేతులతో పట్టుకు కూర్చున్నారు.

విద్యార్థులు, యువకులు ప్రారంభించిన ప్రదర్శనల్లో పాల్గొనటానికి నిరాకరించిన బెర్మకీ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షుణ్ణి చితకగొట్టడంతో ఆయన మృతిచెందారు.

ప్రజాస్వామ్య మండలి అధ్యక్షుని వధ

ఢాకాలో

రావల్పిండి, ఫిబ్రవరి 22

పాక్ ప్రభుత్వం యింతవరకు కాల్పులు జరిపి అనేక మందిని పొట్టబెట్టుకున్నందుకు ప్రతిగా ఢాకాలోని బెరామరా మౌలిక ప్రజాస్వామ్యమండలి 'అధ్యక్షుణ్ణి ప్రజలు చావగొట్టినట్లు ఢాకా నుండి వార్తలు అందాయి.

తన యింటి ముందు గుమిగూడిన ప్రజలపై తొలుత ఆయన కాల్పులు జరిపారనీ, దానితో రెచ్చిపోయినజనం ఆయన గృహాన్ని దహనం గావించి చావగొట్టినట్లు తెలియవచ్చింది.

2 లక్షల ఏండ్లనాటి రాతి పనిముట్లు

ఖాట్మండు, ఫిబ్రవరి 22

రెండు లక్షల సంవత్సరాల క్రితం నాటివని చెప్పబడుతున్న వివిధ రకాల రాతి ఆయుధాలు నారాయణినది ప్రాంతంలో జరిపిన త్రవ్వకాలలో బయటపడ్డాయని అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

ఇందులో రాతిగొడ్డళ్లు, పొడవైన ఆయుధం గల పొట్టి గొడ్డలి, పారలు వున్నాయి.

ఇటువంటి త్రవ్వకాలనే నేపాల్‌ప్రభుత్వం భారత్ సహకారంతో నేపాల్‌లోని భాగమతి విష్ణుమతి నదీ ప్రాంతాలలో జరిపింది.

1970 నాటికి బీట్ దుంపల నుంచి పంచదార ఉత్పత్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

1970 సంవత్సరము నాటికి భారత్ ప్రప్రథమంగా బీట్‌రూట్ దుంపల నుండి పంచదార ఉత్పత్తి ప్రారంభమవుతుంది.

బీట్ దుంపల నుంచి పంచదార తయారుచేసే యంత్రాలకై యు. పి. లోని రెండు ఫ్యాక్టరీలు, మీరట్‌లోని ఒక ఫ్యాక్టరీ పంత్ నగర్‌లోని మరొక ఫ్యాక్టరీ ఆర్డర్లు చేశాయి.

అధిక ఖనిజ లవణాలున్న భూమిలో బీట్ రూట్‌పంటలో పండించవచ్చునని పంత్ నగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయాల నిపుణులు పేర్కొన్నారు.

ఉత్తర భారతదేశంలో బీట్ పంచదార ద్వారా పరిశ్రమలు ఆర్థికంగా అభివృద్ధిచెందడానికి అవకాశాలున్నాయి.

విజయవాడలో 3 కళాశాలలకు పూర్తిహాజరు

విజయవాడ, ఫిబ్రవరి 22

విజయవాడలో నేడు కె. బి. యస్. కళాశాల 99 శాతంహాజరుతోనూ, లయోలాకళాశాల 97 శాతం హాజరుతోను, మేరీస్‌స్టెల్లా కళాశాల 96 శాతంతోను తరగతులు జరుగుతున్నాయని కళాశాలల బాధ్యులు విశాలాంధ్ర విలేకరికి తెలియపరిచారు.

ఎస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాల విద్యార్థులు మాత్రం నేడు పూర్తిగా సమ్మె చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థులు కూడా తరగతులకు హాజరు కాలేదని తెలియవచ్చింది.

నేడు పట్టణంలో ఎట్టి అవాంఛనీయ ఘటనలు జరుగలేదు. మిగిలిన పాఠశాలలు, హైస్కూళ్ల విద్యాసంస్థలు మామూలుగానే పని చేస్తున్నాయి.

ఎస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాలముందు నేడు శ్రీయుతులు జి. చంద్రశేఖరశాస్త్రి, ఎస్. సత్యప్రసాద్‌లు నిరాహార దీక్ష ప్రారంభించారు.

సమ్మె విరమణకు నెల్లూరు కళాశాల విద్యార్థుల నిర్ణయం

నెల్లూరు, ఫిబ్రవరి 22

నెల్లూరు వి. ఆర్. కళాశాల విద్యార్థుల సర్వసభ్య సమావేశంలో సమ్మెను విరమించాలని నిర్ణయించారు.

తదనుగుణంగా వి. ఆర్. కళాశాల విద్యార్థులంతా నిన్న తరగతులకు హాజరయ్యారు. నిన్న కళాశాల జరుగుతుండగా కొంతమంది హైస్కూలు విద్యార్థులు వచ్చి, కళాశాలపై రాళ్ళు రువ్వడం ప్రారంభించారు. అందుచేత కళాశాల ప్రిన్సిపాల్ నిన్న, ఈ రోజు సెలవు ప్రకటించారు.

మహిళా కళాశాల మామూలుగానే పని చేస్తోంది. నెల్లూరులో గత మూడురోజులుగా హైస్కూలు విద్యార్థులు సమ్మెకు సారథ్యం వహిస్తున్నారు.

నెల్లూరులోని అన్ని పాఠశాలలలో సమ్మె జరుగుతోంది. నెల్లూరు జిల్లాలో దాదాపు అన్ని హైస్కూళ్ళు మూసివేయబడ్డాయి.

అనంతపురంలో

అనంతపురం, ఫిబ్రవరి 21

అనంతపురంలో నేడు కళాశాలలను పునః ప్రారంభించగా విద్యార్థులు హాజరుకాలేదు, విద్యార్థులు కళాశాలల వద్దకువచ్చి శాంతియుతంగా తిరిగి వెళ్ళిపోయారు.

ఉన్నత పాఠశాలలన్నీ మామూలుగానే పనిచేస్తున్నాయి.

పట్టణంలో 16 వ తేదీనుంచి సెక్షన్ 30 క్రింద నిషేధాజ్ఞలు అమలులోవున్నాయి.

ప్రధాని ప్రకటనలకూ ఆచరణలకు తేడా

శ్రీ నంబూద్రిపాద్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

కాంగ్రెసేతర ప్రభుత్వాలకు సహకారమిస్తానని శ్రీమతి ఇందిరాగాంధి చేసిన ప్రకటనలో తనకు నమ్మకం లేదని కేరళ ముఖ్య మంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు యిక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

1967 సాధారణ ఎన్నికల అనంతరం కాంగ్రెసేతర ప్రభుత్వాలకు యిచ్చినటువంటి సహకారమే పునరావృతం కావచ్చునని ఆయన అన్నారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలకు పూర్తిసహకారం లభిస్తుందని లాంఛనంగానూ బహిరంగంగానుచెప్పడం ప్రధానికిమామూలు అయిపోయిందనీ, ఇటువంటి మాటలే 1967 సాధారణ ఎన్నికల అనంతరం చెప్పిన వెంటనే కాంగ్రెసేతర ప్రభుత్వాల పట్ల అవలంబించిన వైఖరి అందరికీ తెలిసిందేననీ ఆయన అన్నారు.

బొంబాయిలోని కేరళ ప్రజల దురవస్థలు

బొంబాయిలోని కేరళ ప్రజలు ఇటీవల శివసేన దుండగాలకు గురి అయిన ఘటనలపై ప్రధాని, హోంమంత్రి తమ విచారాన్ని వ్యక్తంచేశారని వారికి నష్టపరిహారం చెల్లించాలని తాను సూచించానని ఆయన అన్నారు.

ఈ విషయాన్ని పరిశీలిస్తామని మాత్రం వారు అన్నారని ఆయన చెప్పారు.

కారు-లారీ ఢీకొని 6 గురి మరణం

బెంగుళూరు, ఫిబ్రవరి 22

బెంగుళూరు-మైసూరు రోడ్డుమీద రామనగరంవద్ద కారు-లారీ ఢీకొని అయిదుగురు ప్రమాద స్థలంలో చనిపోయారు. మరొకడు ఆస్పత్రిలో మరణించారు.

అసలు బలం



— By Agreement With Sankar's Weekly

పంజాబు ప్రభుత్వంచే

కేంద్ర ప్రభుత్వోద్యోగులపై కేసుల ఉపసంహరణ

అమృతసర్, ఫిబ్రవరి 22

గత సెప్టెంబరు సమ్మె సందర్భంగా కేంద్ర ప్రభుత్వోద్యోగులపై విధించిన కేసులను పంజాబ్ ప్రభుత్వం ఉపసంహరించుకోనున్నది.

ఈ విషయాన్ని గత రాత్రి యిక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గుర్నామ్‌సింగ్ వెల్లడించారు.

గత సెప్టెంబరు 19 న సమ్మె చేసిన కేంద్ర ప్రభుత్వోద్యోగులకై వివిధ రూపాల్లో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు శిక్షలు విధించిన విషయం కేసులు పెట్టిన విషయంపాఠకులకు విదితమే.

న్యాయస్థానాలు అనుమతించిన మేరకు కేరళ ప్రభుత్వం కేసులు ఉపసంహరించుకున్న విషయం కూడా పాఠకులకు విదితమే.

కెనడా ప్రధాని అంగీకారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

మార్చినెల చివరిభాగంలో తనను కలుసుకోమని వచ్చిన ప్రెసిడెంటు నిక్సన్ ఆహ్వానాన్ని కెనడా ప్రధాని అంగీకరించారు. నిక్సన్ అధికారంలోకి వచ్చాక ఆయనను కలుసుకునే విదేశప్రముఖులలో ట్రుడో ప్రథముడు.

"శ్రీ ధర్మవీరను రప్పించుకోండి"

కేంద్రానికి బెంగాల్ ఐక్యసంఘటన విజ్ఞప్తి

కలకత్తా, ఫిబ్రవరి 22

ఐక్య సంఘటన ప్రభుత్వంతో సత్సంబంధాలు నెలకొల్పుకునేందుకు మొదటి చర్యగా గవర్నర్ ధర్మవీరను వెనక్కి పిలుపించుకోవాలని నేడు పశ్చిమ బెంగాల్ ఐక్య సంఘటన కేంద్రాన్ని కోరింది.

"రాజ్యాంగాన్ని ఉల్లంఘించి, ప్రజాస్వామ్యపద్ధతుల్లో, ఎన్నికైన ఐక్యసంఘటనకువ్యతిరేకంగా 1967లో గవర్నర్‌ధర్మవీర ప్రవర్తించారు. అని ప్రధానికి పంపిన తీర్మానంలో ఐక్యసంఘటన పేర్కొన్నది.

"భారత రాజ్యాంగానికి, ఒక రాష్ట్రానికి రాజ్యాంగ పరమైన అధికారిగా ప్రస్తుతమున్న ధర్మవీర నిష్పాక్షికంగా బెంగాల్ ప్రజల పట్ల వ్యవహరించలేదు" అని ఇంకా ఆ తీర్మానంలో వుంది.

గవర్నర్‌కు వర్తమానం

మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం గవర్నర్ పంపే ప్రతి ఆహ్వానాన్ని ఐక్యసంఘటన బహిష్కరిస్తుందని గవర్నర్‌కు తెలిపామని నేడు పత్రికల వారితో ఐక్యసంఘటన కన్వీనర్ శ్రీ సుధీన్ కుమార్ అన్నారు.

ఆర్. టి. సి. సిబ్బంది "నిరసన దినం"

విజయవాడ, ఫిబ్రవరి 22

తమ కోర్కెల సాధనకై ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి వర్గం పిలుపునందుకొని నిన్న రాష్ట్రంలోని 17 వేల మంది ఆర్. టి. సి. ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన దినం పాటించారు.

విజయవాడలోని రీజినల్ వర్క్‌షాపు, స్టోర్సు ఉద్యోగులు నేడు సమావేశం జరిపారు. ఎంప్లాయీస్ యూనియన్ కృష్ణా బ్రాంచి నాయకులు శ్రీ వెల్లంకి సుబ్బారావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఎ. పి. యస్. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ ఎ. రాములు ఉద్యోగుల కోర్కెలను, యాజమాన్యం వైఖరిని వివరించారు.

ఉద్యోగుల కోర్కెలు ఆమోదించకుండా జాప్యం చేయడానికి యాజమాన్యానికి చేయూత నివ్వడానికి, ఉద్యోగుల ఐక్యతను దెబ్బతీయడానికి టి. ఎన్. టి. యు. సి. మజ్దూర్ యూనియన్ వహించిన పాత్రను ఆయన బహిర్గతం చేశారు.

విచ్ఛిన్నకులైన పోటీ యూనియన్ చర్యలపై ఆధారపడకుండా సమస్యలను సత్వరం సామరస్య పూర్వకంగా పరిష్కరించాలని ఇంకా జాప్యం చేయుట ద్వారా ఉద్యోగులలో అసంతృప్తి పెరుగుతుందని ప్రశాంత వాతావరణాన్ని కలిగించమని ఆయన కార్పొరేషన్‌ను కోరారు.

కోర్కెలు సాధించుకొనడానికి ఆర్. టి. సి ఎంప్లాయీస్ యూనియన్ బ్యానర్ క్రింద సమైక్యంగా నిలువవలసిందిగాను, విచ్ఛిన్నకుల చర్యలకు లోనుకాకుండావుండవలసిందిగాను శ్రీరాములు ఉద్యోగులకు విజ్ఞప్తిచేశారు.

పరిస్థితిని చర్చించి భవిష్యత్ కార్యాచరణను నిశ్చయించడానికి ఎంప్లాయీస్ యూనియన్ కేంద్రకమిటీ మార్చి 5 వ తేదీన హైదరాబాదులో సమావేశమౌతున్నది.

విశాఖజింక్ ఫ్యాక్టరీకి స్వస్తి

రాజస్థాన్ అభ్యంతరంతో

జైపూర్, ఫిబ్రవరి 22

రాజస్థాన్ ప్రభుత్వం వ్యతిరేకత తెలిపిన దృష్ట్యా విశాఖలో జింక్ స్మెల్టర్ కర్మాగారాన్ని నెలకొల్పాలనే ప్రతిపాదనకు స్వస్తి చెబుతూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వుచేసిందని రాజస్థాన్ ముఖ్య మంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నేడిక్కడ వెల్లడించారు.

పారిశ్రామికసంబంధాలున్న అంశంపై జరిగిన ఒక రోజు గోష్ఠిలో ఆయన ప్రసంగిస్తూ పై విషయం తెలిపారు.

రాజస్థాన్‌లో దేశ అవసరాలకు సరిపడా జింకు నిధులు ఉన్న కారణంగా విశాఖలో గుమతి చేసుకొనే ముడి జింకు ప్రాతిపదికపై జింక్‌స్మెల్టర్ కర్మాగారాన్ని నెలకొల్పాలనే ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించామని శ్రీ సుఖాడియా అన్నారు.

రాష్ట్రం వెలుపలనున్న కర్మాగారాలకు ముడి పదార్థాలను సరఫరాచేసే రాష్ట్రంగా మాత్రమే రాజస్థాన్ ఉండాలని తాను వాంఛించడంలేదని ఆయన చెప్పారు.

అందువలన రాజస్థాన్‌ప్రభుత్వం కేంద్రానికి గట్టిగా చెప్పినమీదట విశాఖలో జింక్ స్మెల్టర్ కర్మాగారాన్ని నెలకొల్పే ప్రతిపాదనను నిలుపుదలచేస్తూ కేంద్రం ఆదేశాలు పంపించిందని అన్నారు.

ముడి పదార్థాలను దిగుమతి చేసుకొనే ప్రాతిపదికపై విశాఖలో జింక్ స్మెల్టర్ కర్మాగారాన్ని నెలకొల్పితే, రాజస్థాన్ ముడిపదార్థాలను ఎగుమతి చేసే రాష్ట్రంగా ఉంటుందని తెలిపారు.

రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు రావలసిందిగా విజ్ఞప్తి చేస్తూ పరిశ్రమలకు సక్రమంగా విద్యుత్, నీరు, ఇతర సౌకర్యాలు కలుగజేస్తామని ఆయన హామీ యిచ్చారు.

దేశంలోని ఎక్కడివారైనా యిక్కడకు వచ్చి పరిశ్రమలు స్థాపించవచ్చునని అన్నారు.

ఈ గోష్ఠిలో భారత వాణిజ్య, పరిశ్రమల మండలుల అధ్యక్షపదవికి ఎన్నికైన శ్రీ రామనాథ్ పొదార్, గోష్ఠి అధ్యక్షులు శ్రీ కమల్‌నయన్ బజాజ్ (పార్లమెంటు సభ్యులు) ప్రసంగించారు.

"కేంద్రం నిర్ణయం నాకేమీ తెలియదు"

విశాఖ జింక్ వార్తపై ముఖ్యమంత్రి వ్యాఖ్య

హైదరాబాదు, ఫిబ్రవరి 22

విశాఖపట్నంలో జింక్‌స్మెల్టర్ ఫ్యాక్టరీని నెలకొల్పే ప్రతిపాదనను కేంద్రం విరమించుకున్నదన్న సంగతి తనకేమీ తెలియదని నేడు యిక్కడ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఆ ప్రతిపాదనను విరమించు కొన్నదని రాజస్థాన్ ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను ఆయన దృష్టికితేగా రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై యింకా ప్రయత్నాన్ని విరమించుకోలేదని అన్నారు.

సింగరేణి గనులకు కేంద్రం ఋణం

హైదరాబాదు, ఫిబ్రవరి 22

సింగరేణి బొగ్గు గనులకు కేంద్రం రు. 2.12 కోట్ల మూలధనం కేటాయించింది.



1969 ఫిబ్రవరి 1969

◆ పండుగలు ◆
2 మహామాఘి
12 స్మార్త ఏ ◆ కుంభసంక్రమణం
18 వైష్ణవ ఏ ◆
◆15 మహాశివరాత్రి
20 శుక్రగుప్తవ్రతం
21 శ్రీరామకృష్ణజయంతి
23 [illegible] జయంతి
◆27 ఒక్కొక [illegible]
28 [illegible] 11 ◆
పూర్ణిమ

27

విడుదల

తే.	సూ.ఉ.	సూ.అ.
1	6-37	5-59
10	6-35	6-3
20	6-29	6-7
28	6-24	6-6

రేపటినుండి అన్ని ముఖ్య కేంద్రములలోను అడ్వాన్సు బుకింగ్ కలదు.

మన రాజకీయాలు

ప్రాంతీయ అసమానతలు: విచ్ఛిన్నకర శక్తులు

ప్రాంతీయ అసమానతలు, వాటిని అవకాశంగా తీసుకుని తలెత్తుతున్న విచ్ఛిన్నకర ధోరణులు, శక్తులు — ఈ రెండూ పార్లమెంటులో గత వారం చర్చలలో ప్రధాన స్థానం వహించాయి.

ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై ప్రసంగాలలో నేమి, రాష్ట్రపతి ప్రసంగంపై సాగిన చర్చలో నేమి, పదే పదే ఈ అంశాలే ప్రస్తావించబడ్డాయి. ప్రతిపక్ష సభ్యులేగాక, కాంగ్రెసుపార్టీ సభ్యులు సైతం ఈ అంశాలను పేర్కొన్నారు.

ఎటుతిరిగి, ఈ దుస్థితి ఇలా పెరగటానికి బాధ్యులెవరు ఇందుకు పరిష్కార మార్గమేమిటి అనేదే ప్రశ్న.

బొంబాయిలో శివసేన గూండాచర్యలవల్ల దాదాపు, 5 కోట్లఆస్తినష్టమైంది. పోలీసు కాల్పుల్లో 52మందిచనిపోయారు. 127మందికి పైగా గాయపడ్డారు. గూండాల చర్యలవల్ల నష్టపడది హెచ్చుగా దాక్షిణాత్యులు, వారి ఆస్తిపాస్తులు, దుకాణాలు, హోటళ్ళు.

హోంమంత్రి చావన్ శివసేనను ఫాసిస్టు సంస్థగా వర్ణించారు. దుశ్చర్యలకు గాఢ విచారం వ్యక్తం చేశారు.

ఐతే శివసేనను ఎందుకు నిషేధించరాదు? అందుకు సిద్ధపడటం లేదు.

శివసేనకు మద్దతు

శివసేనను పరోక్షంగా పెంచి పోషించింది, కాంగ్రెసు నాయకులు, కృష్ణమీనన్‌ను ఓడించటానికి పాటిల్ వాడుకున్న సాధనమే ఈ సంస్థ. ఈ నాడది మితిమీరి వైరితత్వాలు వేసి, కాంగ్రెసు నాయకులను సైతం ఎదురు తిరుగుతున్నది. ఇందుకు నైతిక బాధ్యతను స్వీకరించటానికి చావన్ సిద్ధపడటంలేదు. కనీసం తమ పాపకృత్యాలే తమకు ఎదురు తిరుగుతున్నాయన్న గుర్తింపేలేదు.

ఆర్.యస్.యస్. మరొక విచ్ఛిన్నకర సంస్థ. ముస్లిములపట్ల విద్వేషాన్ని రెచ్చగొట్టటం ఈ సంస్థ లక్ష్యం. అంతటితో ఆగక, ఇప్పుడు గోల్వాల్కార్ మరొక అడుగు ముందుకు వేశారు. హిందూ సమాజంలో చాతుర్వర్ణ వ్యవస్థ ఉండితీరాలని. అగ్రవర్ణాల ఆధిపత్యానికి, క్రింది వర్ణాలవారు లొంగిపడి వుండాలిసిందేనన్న అహంకార పూరిత సిద్ధాంతాన్ని బాహాటంగా ప్రచారం చేస్తున్నారు.

దీంతో మరికొంతమందికి కనువిప్పు కలుగుతున్నది. నాగపూర్‌లో రిపబ్లికన్ పార్టీకి చెందిన విద్యార్థులు ఆర్.యస్.యస్. వ్యతిరేక ప్రదర్శనలు జరిపి గోల్వాల్కార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పూనాలోను గోల్వాల్కార్ రాకపట్ల, తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది.

భారతజాతి సమైక్య జాతి. హిందువులు, ముస్లిములు, తదితర మతస్థులందరూ కలిసి మెలిసి జీవించాలి. వేలాది సంవత్సరాలుగా ఇలాగే సాగింది. ఇక ముందూ ఇదేమార్గం. తద్విరుద్ధంగా, ముస్లిం విద్వేషాన్ని రెచ్చగొట్టే ఆర్. యస్. యస్. భూస్వామ్య, అగ్రవర్ణ నిరంకుశత్వాన్ని పునః స్థాపితం చేయాలని చూస్తున్న ఫాసిస్టుసంస్థ. ఇలాంటి సంస్థలను నిషేధించటం ఏకైక కర్తవ్యం.

ఆర్. యస్. యస్. పై గాఢ విమర్శలైతే చావన్ చేశారుకాని నిషేధించరట. ప్రజానీకం ఆర్. యస్. యస్. ను అదుపులో పెట్టగలదట.

మత, కుల విద్వేష సంస్థలపట్ల చావన్‌కీ మెతకతనం ఏందుకు? శివసేన విచ్ఛిన్నకర కార్యకలాపాలపట్ల మొగమాటమెందుకు?

ప్రజాతంత్ర ఉద్యమాలను వెన్నుపోటు పొడవడానికి ఈ దుష్టశక్తులను వాడుకునేందుకు కాంగ్రెసు జంకటం లేదు. కనుకనే ఈ మెతకనం.

ఇరవై ఏండ్ల దుష్ఫలితం

పెట్టుబడిదారీ పంథాలో పారిశ్రామికాభివృద్ధికి కాంగ్రెసుపార్టీ యత్నిస్తున్నది. బిర్లా, టాటా, గోయెంకావంటి కొన్నిగుత్త కుటుంబాలకు సర్వ సౌకర్యాలుకలిగించి వారికి ధన రాసులను ముట్టచెబుతున్నది. అన్నిరాష్ట్రాలలో ఈ గుత్తకుటుంబాలు తమ సామ్రాజ్యాన్ని విస్తరింపజేస్తున్నాయి. స్థానిక పెట్టుబడుల అభివృద్ధికి వీరు ఆటంకంగా తయారైనారు. ఈ పోటీ తట్టుకోలేక లఘు పరిశ్రమలు దివాలా తీస్తున్నాయి ఈ గుత్త కుటుంబాలు విదేశీ పెట్టుబడిదారులతో లాలూచీపడి దేశ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారు. మన దేశంలోతయారయ్యే పారిశ్రామిక సరుకులను కాదని విదేశీ దిగుమతులకు ధనాన్ని వెచ్చిస్తున్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థనంతా వీరు గుప్పెటలో పెట్టుకుంటూ మరొకవంక కాంగ్రెసు పార్టీకి ప్రధానంగానూ, స్వతంత్రపార్టీకి కొంతవరకూ, రాజపోషకులుగా ఉంటున్నారు. ప్రభుత్వ యంత్రాంగ మంతా తమకనుసన్నలలో మెలిగేలాగా చేసుకోగల పలుకుబడి వీరికి ఉంది.

కనుకనే బిర్లా కుటుంబం పారిశ్రామిక రంగంలో చేస్తున్న అవకతవలను గురించి విచారించవలసిందిగా ప్రజాతంత్ర, ప్రతిపక్షాలు కాంగ్రెసులోని వామపక్షాలు ఎంత వత్తిడి చేసినా కాంగ్రెసు నాయకత్వం వినిపించుకోవడం లేదు. నెలల తరబడి ఈ విచారణను వాయిదా వేస్తున్నది.

గుత్త కుటుంబాలకు ఊడిగంచేసే ఈ దుష్ట విధానం అంతం కానంతవరకు ప్రాంతీయ అసమానతలు తగ్గకపోగా పెరుగుతూనే ఉంటాయి. నిరుద్యోగ సమస్య తీవ్రమౌతూనే ఉంటుంది. ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటున్నదని ప్రభుత్వం పదేపదే లెక్కలను ప్రకటించవచ్చు. ఆర్థిక మాంద్యం తీవ్రత కొంతతగ్గి, కొన్ని రంగాలలో ఉత్పత్తి పెరుగుతున్నమాట నిజమే. కాని మహమ్మారిగా పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను. ఉపాధి కల్పనను పరిష్కరించే స్తోమత ప్రభుత్వాని కున్నదా?

ప్రస్తుత ఆర్థిక విధానాలు కొనసాగినంతవరకూ అది అసంభవం.

విచ్ఛిన్న శక్తులనుపెంచి పోషిస్తున్న భౌతిక కారణం ఇది.

బెంగాల్: బొంబాయి

వామపక్షప్రజాతంత్రశక్తులు బలంగాఉన్న చోట్లప్రజలఅసంతృప్తి ప్రజాతంత్ర మార్గాన్ని చేపట్టింది. పశ్చిమ బెంగాల్ వామపక్ష ఐక్యసంఘటన అఖండవిజయమందుకు తార్కాణం. కాని ప్రజాతంత్రశక్తులు బలహీనంగావున్న బొంబాయిలాంటి చోట, శివసేన విజృంభిస్తున్నది. మధ్యప్రదేశ్ వంటిచోట్ల ఆర్. యస్. యస్. బలపడుతున్నది

ఆర్. యస్. యస్., శివసేనలపట్ల మాటల్లోమాత్రం కాఠిన్యత అవలంబిస్తూ మెతకతనం చూపెడుతున్న కాంగ్రెసు నాయకత్వం, ప్రజాతంత్ర ప్రతిపక్షాలపట్ల మాత్రం తమ కుట్రలను సాగించే దుర్బుద్ధి వదులుకోలేదు.

బెంగాల్లో ఐక్యసంఘటన పెద్ద మెజారిటీ సంపాదించింది. కాంగ్రెసు నాయకత్వం చేయగలిగిందేమీలేక, శాపనార్థాలకు దిగుతున్నారు. మార్కిస్టు పార్టీ చేతుల్లో ఐక్య సంఘటన భాగస్వాములు ఖైదీలంటూ హోం మంత్రి చావన్ ఇటీవల చేసిన ప్రకటన యిందుకు తార్కాణం.

బీహార్‌లో కాంగ్రెసు పార్టీ ఏకైక మెజారిటీ పార్టీ ఐనా పూర్తిమెజారిటీ పార్టీ లేదు ఐనా ఆపార్టీ నాయకుడైనహరిహరసింగ్‌ను మంత్రివర్గం ఏర్పాటు చేయవలసిందిగా గవర్నర్ ఆహ్వానించాడు.

యస్. యస్. పి. నాయకుడు కర్పూరీ ఠాకూర్ అంతకుముందు గవర్నర్‌ను కలుసుకుని తనకు 170 మంది సభ్యుల మద్దతున్నదని తెలియజేసినా గవర్నర్ ఆయనను ఆహ్వానించలేదు.

చూడగా బీహార్‌లో తిరిగి దొడ్డిదోవన కాంగ్రెసు పార్టీ మంత్రివర్గం ప్రతిష్ఠించటానికి కేంద్ర నాయకత్వం ప్రయత్నిస్తున్నదని తోస్తున్నది. ఇలాంటి ఎత్తుగడలవల్లనే మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెసు ఘోరంగా ఓడిపోయింది. ఐనా ఎట్టి గుణపాఠం గ్రహించకుండా తిరిగి అవే ఎత్తుగడలను కాంగ్రెసు నాయకత్వం అనుసరిస్తున్నది. ఈ కుట్రలు, కుహకాలు, విఫలం కావటమేకాక, బీహారులో కాంగ్రెసు పార్టీ మరింతఅప్రతిష్టపాలుకావటం మాత్రం ఖాయం.

కాంగ్రెసుఅనుసరిస్తున్న మౌలిక ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా, కుల, మత, ప్రాంతీయ విభేదాలకు అతీతంగా ప్రజాతంత్ర శక్తులను సమీకరించటం ఒక్కటేపురోగతికి మార్గం. ఈ ఉద్యమాన్ని పక్కదారులు పట్టించేందుకు పెట్టుబడిదారులు, భూస్వాములు తదితర అభివృద్ధి నిరోధక శక్తులు, కార్మిక, మధ్య తరగతి తదితర పేదప్రజానీకంలో కులమత ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతున్నారు. వీరి కుట్రలకు ప్రజానీకం లోనుకావటం అత్యంత హానికరం.

యు. పి. గవర్నర్‌తో బి.కె.డి., జనసంఘం నాయకుల చర్చలు

లక్నో, ఫిబ్రవరి 21

రాష్ట్రంలో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసే విషయమై భారతీయ క్రాంతిదళ్, జనసంఘం నాయకులతో ఉత్తరప్రదేశ్ గవర్నరు శ్రీ బి. గోపాలరెడ్డి లాంఛన ప్రాయంగా చర్చలు జరిపారు.

గవర్నరుతో బి. కె. డి. నాయకులు శ్రీ చరణ్‌సింగ్ అరగంటకు పైగా చర్చలు జరిపారు.

రాష్ట్ర రాజకీయాలకు సంబంధించిన ప్రతి అంశంపై చర్చలు జరిగాయని బి. కె. డి. ప్రతినిధి ఒకరు తెలిపారు.

అఖిలభారత జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ నానాజీదేశ్‌ముఖ్, ఉత్తర ప్రదేశ్ మాజీముఖ్యమంత్రి శ్రీ రాంప్రకాష్ గుప్తా గవర్నర్‌తో 40 నిమిషాలపాటు చర్చలు జరిపారు.

డాక్టరు హోయల్‌కు కళింగ బహుమతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

ప్రముఖ శాస్త్రజ్ఞులు ఫ్రెడ్ హోయల్‌కు నేడిక్కడ విద్యా మంత్రి వి. కె. ఆర్. వి. రావు కళింగ బహుమతి ప్రదానం చేశారు. ఐ. రా. స. ఆధ్వర్యాన ఈ బహుమతిని, ఒరిస్సా కాంగ్రెసు నాయకుడు బిజూ పట్నాయక్ ఏర్పరచారు.

ఈ బహుమతి విలువ వెయ్యి పౌన్లు.

ఫ్రెడ్ హోయల్ రచనలు ప్రపంచ ప్రసిద్ధి చెందినవి. హోయల్ బ్రిటిష్‌దేశస్థుడైన ఖగోళ శాస్త్రజ్ఞుడు. శాస్త్రవిజ్ఞానాన్ని కథలరూపంలో నవలలరూపంలో వివరించటం హోయల్ ప్రత్యేకత.

బహుమతి ప్రదానంచేస్తూ విద్యామంత్రి హోయల్ సేవలను ప్రస్తుతించారు. హోయల్‌తో పాటు కృషిచేసిన భారతీయ శాస్త్రజ్ఞుడు శ్రీనార్లకర్ కృషిని, ఇతరభారతీయ ఖగోళ శాస్త్రజ్ఞులైన డాక్టర్ కొఠారి తదితరులకృషిని శ్రీ రావు ప్రస్తావించారు.

ఢాకా కుట్రకేసు

(1 వ పేజీ తరువాయి)

యిప్పుడు చర్చలు జరపడం సాధ్యమౌతుందనీ. దేశాన్నెదుర్కొంటున్న రాజ్యాంగ, రాజకీయ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన తన ఆశా భావాన్ని వ్యక్తంచేశారు.

అయూబ్‌తో గవర్నర్ల సమావేశం

నేడు రావల్పిండిలో అయూబ్‌ఖాన్‌తో తూర్పు,పశ్చిమ పాకిస్తాన్ల గవర్నర్ల సమావేశం జరుగనున్నది. పశ్చిమ పాకిస్తాన్ గవర్నరు జనరల్ మూసా, లాహోరునుండి రాజధానికి చేరుకున్నారు. తూర్పుపాకిస్తాన్ గవర్నరు అబ్దుల్ మోనెంఖాన్ నేటి సాయంత్రానికి రాజధానికి చేరుకుంటారని భావిస్తున్నారు.

కుట్రకేసు వివరాలు

గత యేడాది జనవరిలో పెట్టిన కుట్రకేసును ప్రత్యేక సైనిక న్యాయస్థానం విచారణ జరిపింది. తూర్పు పాకిస్తాన్‌ను విడగొట్టేందుకు భారతీయ అధికారులతో కలిసి తూర్పు పాకిస్తానీయులు కుట్ర పన్నారని పాక్ హోం మంత్రిత్వశాఖ ఆరోపించింది.

జనవరి 6 వ తేదీన రక్షణశాఖలోని కొంతమంది జూనియర్ అధికారులతోసహా 28 మందిని అరెస్టుచేసినట్లు పాక్ ప్రభుత్వం ప్రకటించింది. అగర్తాలా, త్రిపురలలోని భారతీయ అధికారులతో కలిసి కుట్ర పన్నారని నేరారోపణచేసి కేసుపెట్టారు.

పాకిస్తాన్ నుంచి బహిష్కరింపబడిన ఢాకాలో భారత డిప్యూటీ హైకమిషనర్ శ్రీ పి. యన్. ఓఝూతో తూర్పు పాకిస్తానీయులకు సంబంధాలున్నాయని పాక్ ప్రభుత్వం ఆరోపించింది.

ఆరోపించబడిన కుట్రలో భారతీయులు ఉన్నారనే ఆరోపణను భారత్ ప్రభుత్వం నిరాకరించింది. అయితే పాక్ ప్రచార సాధనాలు అగర్తాలా కుట్రకేసుగానే దానిని పేర్కొంటూ వచ్చాయి.

కుట్రకు పథకం వేశారని, కుట్రను నడిపించాడనే అనుమానంపై నేషనల్ అవామీలీగ్ అధ్యక్షులు షేక్ ముజిబుర్ రహ్మాన్‌ను అరెస్టు చేసినట్లు జనవరి 18 న అధికార ప్రకటన వెలువడింది.

జనవరి 19 వ తేదీన కేసు విచారణను ప్రత్యేక సైనిక న్యాయస్థానం ప్రారంభించినపుడు భారతదేశ ప్రస్తావనను తీసుక వచ్చారు. అందుకు భారత ప్రభుత్వం అసమ్మతి తెలిపింది.

ఆ కేసు సందర్భంగా 600 మందికి పైగా అరెస్టయ్యారు. కేసు సైనిక న్యాయస్థానం ఎదుటకు వచ్చేసరికి ముజిబర్ రహ్మాన్‌తో సహా 35 మంది నిందితులు మాత్రమే ఉన్నారు.

విషయాలను రాబట్టే ప్రయత్నంలో జైలులో తమపట్ల అమానుషంగా ప్రవర్తించారని విచారణ సందర్భంలో నిందితులు తెలిపారు.

పారిపోవడానికి ప్రయత్నించారనే ఆరోపణపై గత వారంలో యిద్దరిపై పోలీసులు కాల్పులు జరిపారు, అందులో ఒకనిందితుడు ఆస్పత్రిలో మృతి జెందాడు.

ముఖ్యమంత్రికి డాక్టర్ గౌడ్ విజ్ఞప్తి

హైదరాబాదు, ఫిబ్రవరి 22

జనవరి 19 వ తేదీ అఖిలపక్ష ఒప్పందం, ఫిబ్రవరి 20 వ తేదీ హైకోర్టు తీర్పు దృష్ట్యా, ఆయా సమస్యలపై ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని సాధించే ఉద్దేశంతో ప్రభుత్వోద్యోగుల సమస్యలపై చర్చించడానికి గాను ప్రభుత్వ శాఖలు, సంస్థలలో గుర్తించబడిన వివిధ యూనియన్లు, అసోసియేషన్ల ప్రతినిధుల సమావేశాన్ని తక్షణమే ముఖ్యమంత్రి యేర్పాటుచేయాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రెస్ ఎంప్లాయీస్ యూనియన్ ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు డా. రాజ్‌బహదూర్ గౌడ్ నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

కొన్ని మాసాలక్రితం ప్రారంభమై నిలిచిపోయిన వేతనాల రివిజన్‌పై చర్చలుజరపాలని ప్రభుత్వోద్యోగులు విశేషఆసక్తితో ఉన్నారు.

పెరిగిన కరువు భత్యాన్ని కొంత భాగం ప్రావిడెంటు ఫండుకాక మొత్తంగాచెల్లించాలనికూడా ఉద్యోగులు ఆసక్తికనబరుస్తున్నారు అని ఆయన చెప్పారు.

సమస్యలపట్ల ఆదరణాత్మక దృక్పథం అనుసరించాలని ప్రభుత్వోద్యోగుల సంఘాల నాయకులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

కొన్ని వివాదాలు కార్యాచరణలో ఎలా ఉంటాయో ఉద్యోగులు ఆలోచించాలి. ముల్కీయేతర ఉద్యోగులను తక్షణమే ఇక్కడనుండి పంపివేయాలనే డిమాండువల్లన మన సోదరులకు ఇబ్బందులుకలగడమేగాక తత్ఫలితంగా కొన్ని పాఠశాలలు, ఆస్పత్రులు మూతబడతాయి. ఇక్కడ నుంచి 600 మంది నర్సులను పంపివేసి ఆస్పత్రులను నడపడం సాధ్యంకానిపని. దానివలన ప్రజలకు కలిగే బాధనుకూడ పరిగణనలోకి తీసుకోవాలి అని అయన చెప్పారు.

రక్షణలపట్ల మనం అనుకూలమైన దృక్పథాన్ని అవలంభించాలి. తెలంగాణా అభివృద్ధికి రక్షణలు బృహత్తరమైనవి. అయితే ఆ రక్షణలు రాష్ట్రంలోని ఉభయ ప్రాంతాల మధ్య దుర్భేద్యమైన అడ్డు గోడ లాంటివికాదు. మన సభ్యుల సంక్షేమం ప్రయోజనం దృష్టిలో ఈ విషయంలో యూనియన్లు, అసోసియేషన్లు ఆదరణాత్మక దృక్పథం అనుసరించాలని ఆయన అన్నారు.

సమస్యా పరిష్కారం నిమిత్తం మనం తప్పనిసరిగా సమీకృతం గావాలి. దానిని తప్పనిసరిగా పరిష్కరించగలమనే విశ్వాసం కలిగించాలి. అందుచేత ముఖ్యమంత్రి అటువంటి సమావేశాన్ని యేర్పాటు చేయాలని ఆయన తెలిపారు.

మధ్యప్రదేశ్‌కు లోటు బడ్జెట్

భోపాల్, ఫిబ్రవరి 21

30.00 కోట్ల రూపాయల రెవిన్యూలోటుతో మధ్యప్రదేశ్ రాష్ట్ర 1969-70 వార్షిక బడ్జెట్ నేడు శాసనసభకు సమర్పించబడింది.

6.85 కోట్ల రూపాయల అదనపు పన్నులు విధించాలని ప్రతిపాదించారు. ఆర్థికమంత్రి ప్రధాన బడ్జెట్‌ను శాసనసభకు నేడు సమర్పించారు.

ప్రాంతీయవిభేదాలనుఈనాటికీ రెచ్చగొడుతున్న కాంగ్రెస్

పక్షం రోజుల రాష్ట్ర పర్యటన అనంతరం

ఏ. పి. టి యు. సి. ప్రధాన కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 22

తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలు రెండింటిలోను యిటీవల జరిగిన అల్లర్లకు ముఠా తగవులకు ఆలవాలమైన కాంగ్రెసే కారణమనీ, ఉభయ ప్రాంతాల్లోనూ కాంగ్రెస్ యీనాటికీ ప్రాంతీయ విభేదాలను రెచ్చగొడుతున్నదనీ, ప్రత్యేక తెలంగాణా ఆందోళనను కొనసాగించాలని ప్రయత్నాలు జరుపుతూనే ఉన్నదనీ ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సభ్యుడు శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి నేడొక ప్రకటనలో చెప్పారు.

తెలంగాణాలోని పలు ప్రాంతాల్లో జరిగిన గృహదహనాలకు, లూటీలకు, యితర అత్యాచారాలకూ తోడ్పాటు, ఏర్పాట్లు చేసినది కాంగ్రెస్ వాదులు, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకులే. అత్యాచారాలు జరిగిన చోట్ల పోలీసులు కేవలం సాక్షీభూతులుగా, మిగిలిపోవడం దురదృష్టకర విషయం.

వరంగల్లు మొదలైన ప్రాంతాల్లో తమ ముఠాకు చెందిన దోషులను విడుదల చెయ్యడం ద్వారా పోలీసులు కాంగ్రెస్‌వారి కొమ్ము కాసినట్లు, పోలీసులకు కూడా లూటీల్లో వాటా వున్నట్లు న్యాయ విచారణ జరిపితే తేలికగా రుజువులు లభిస్తాయి.

తెలంగాణా రక్షణలను అమలు జరపక పోవడంలో నేమి, ఆంధ్ర ప్రజల అజ్ఞాన దారిద్ర్యాలకేమి రెండు దశాబ్దాలు అవిచ్ఛిన్నంగా పరిపాలన వెలగబెడుతున్న కాంగ్రెస్ నాయకమ్మన్యులదే పూర్తి బాధ్యత అని శ్రీ సత్యనారాయణరెడ్డి చెప్పారు.

తెలంగాణా రక్షణలను వెంటనే అమలు జరపడం, సమగ్ర పోచంపాడు పథక నిర్మాణానికి పూనుకోవడం, కాకతీయ విశ్వవిద్యాలయ స్థాపన, తెలంగాణా ఉపాధ్యాయులకు ఉద్యోగులకు జరిగిన అన్యాయాలను తొలగించడం, వివిధతెలంగాణాజిల్లాలలో సాంకేతిక, ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాలను స్థాపించడం మొక్కటే తెలంగాణా ప్రజల్లో పాతుకుపోయిన భయానుమానాలను తొలగించటానికి మార్గమని శ్రీ సత్యనారాయణరెడ్డి తన ప్రకటనలో ఉద్ఘాటించారు.

తెలంగాణా హక్కుల కోసం, ఆంధ్ర ప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికోసం, కాంగ్రెస్ దుష్పరిపాలనను అంతమొందించడం కోసం ఉభయ ప్రాంత ప్రజలూ ఏకమై సంఘటిత పోరాటాలు నడపాలని శ్రీ సత్యనారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు.

తెల్లంపల్లి, రామకృష్ణాపురం, గోదావరిఖని, కొత్తగూడెం, భద్రాచలం, పాల్వంచ, ఖమ్మం, వరంగల్లు, హనుమకొండ, గుంటూరు, విజయవాడ, ఏలూరులో గత పక్షం రోజులుగా పర్యటించి తిరిగి వచ్చిన శ్రీ సత్యనారాయణరెడ్డి, ఉభయ ప్రాంతాలోనూ భావసమైక్యతకు అనుకూలంగాను, వేర్పాటు ధోరణులకు వ్యతిరేకంగాను కమ్యూనిస్టుపార్టీ, ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌లు సాహసికమైన కృషి చేస్తున్నాయని శ్రీ సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణా సత్వరాభివృద్ధి కోసం, తెలంగాణాలోని వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకుంటున్న, నివసిస్తున్న ఆంధ్ర ప్రజల ఆస్తి ప్రాణాలకు రక్షణ కల్పించటం కోసం కమ్యూనిస్టులు, ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యకర్తలు అవిరామకృషి జరుపుతారని కూడ శ్రీ సత్యనారాయణరెడ్డి తన ప్రకటనలో హామీ యిచ్చారు.

సమ్మెలో పాల్గొన్న కేంద్ర ఉద్యోగుల కేసుల పరిశీలన

లోక్‌సభలో శ్రీ శుక్లా వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

గత ఏడాది సెప్టెంబరు 19 వ తేదీన జరిగిన కేంద్రఉద్యోగుల సమ్మెలోపాల్గొన్న ఉద్యోగుల కేసులను, పదవీ విరమణకు సమీపంలోనున్న వ్యక్తుల కేసులను పరిశీలించవలసిందిగా తత్సంబంధమైన శాఖలకు హోం మంత్రిత్వశాఖ ఆదేశాలు యిచ్చిందని నేటి లోక సభలో హోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. సి. శుక్లా తెలిపారు.

ప్రతి కేసులోని యోగ్యతలను పరిశీలించిన అనంతరం సర్వీసులో కోతపెట్టిన విషయంపై నిర్ణయిస్తారని ఆయనతెలిపారు.

శివసేన చర్యలపై న్యాయవిచారణ

కాంగ్రెస్‌అధ్యక్షుడుశ్రీనిజలింగప్పడిమాండ్

బెంగుళూరు, ఫిబ్రవరి 22

మహారాష్ట్రలో శివసేన కార్యకలాపాలపై న్యాయ విచారణ జరపాలని, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడిక్కడ చెప్పారు. ఇది తన వ్యక్తిగత అభిప్రాయమన్నారు.

శివసేన వెనుక ఎవరున్నారు? అది ఎలా బలపడింది అన్న విషయం కనుగొనడం అవసరమని శ్రీ నిజలింగప్ప నేడిక్కడ మైసూర్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

ఇటీవల బొంబాయిలో జరిగిన సంఘటనలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరే అనధికారతీర్మానాన్ని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిశీలిస్తూంది.

శివసేన వలంటీర్లు - ప్రత్యేకించి దక్షిణ భారతీయుల హోటళ్ళు, సంస్థలు, నివాసాలపై జరిపిన అత్యాచారాలను శ్రీ నిజలింగప్ప పునరుద్ఘాటిస్తూ బాధలకు గురైనవారికి తగినంత నష్ట పరిహారం ఇవ్వడం అవసరమని ఆయన చెప్పారు.

శివసేనకు ఇంతబలం ఎలా చేకూరిందో తనకు అర్థం కావడంలేదని. అది హింసాయుత చర్యలు జరపడం ఎలా అనుమతించబడిందో తెలియకున్నదని ఆయన అన్నారు.

భారత దేశంలోని ప్రజలందరి ప్రయత్నంవల్లనే బొంబాయి నగరం పెరిగిపెద్దదయింది. బొంబాయి మహారాష్ట్రమునకే చెందినదని యోచించడం మూఢత్వానికి పరాకాష్ఠ అని శ్రీ నిజలింగప్ప అన్నారు.

రాణీ అన్నాదురైకి పెన్షన్ సౌకర్యం

కాంగ్రెస్ సభ్యుని సూచన

మద్రాసు ఫిబ్రవరి 22

శ్రీమతి రాణి అన్నాదురైకి ఆమె జీవితపర్యంతం పెన్షన్ సౌకర్యం కల్పించాలని తమిళనాడు శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. జి. కరుత్తిరామన్ (కాంగ్రెస్) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

అన్నాదురై తన కుటుంబానికి మిగిల్చినది ఏమీలేదని. అందువల్ల ఆయన కుటుంబం పట్ల శ్రద్ధ చూపటం ప్రభుత్వ బాధ్యతఅని ఆయన అన్నారు.

అన్నాదురై సతికి ఆమె జీవితపర్యంతం పెన్షన్ యివ్వాలని సూచించారు. ఇటువంటి అభిప్రాయాన్నే కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ కామరాజ్‌నాడార్, ప్రభృతులు కల్గిఉన్నారని చెప్పారు.

శ్రీమతి అన్నాదురైతో సంప్రదించి, ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటించుతుందని ముఖ్యమంత్రికరుణానిధి అన్నారు.

నాగాలాండ్ మంత్రివర్గ పదవీస్వీకారం

కొహిమా, ఫిబ్రవరి 22

శ్రీ హోకిషె సేమా నాయకత్వాన 16మంది సభ్యులుగల నాగాలాండ్ మంత్రివర్గం నేటి ఉదయం ప్రమాణస్వీకారం చేసింది.

గవర్నర్ శ్రీ బి. కె. నెహ్రూ నూతన మంత్రి మండలిచే ప్రమాణస్వీకారం చేయించారు. 15 నిమిషాలు జరిగిన ఈ ఉత్సవానికి 8 కొండల డివిజన్ జనరల్ రేమే పౌర, పోలీసు అధికారులు హాజరైనారు.

క్రొత్త మంత్రుల పోర్టుఫోలియోలు సోమవారంనాడు ప్రకటింపబడగలవని భావింపబడుతున్నది.

ఈ మంత్రివర్గంలో పిన్నవయస్కుడైన శ్రీ చింగ్‌వాంగ్ కోన్‌యాక్ వయస్సు 25 సంవత్సరాలు. ఆయన స్టేట్ మంత్రి.

నూతన మంత్రివర్గంలో ముఖ్యమంత్రితో సహా అరుగురు కాబినెట్ మంత్రులు, ఐదుగురు స్టేట్‌మంత్రులు, ఐదుగురు డిప్యూటీ మంత్రులు వున్నారు. కాబినెట్ మంత్రులలో మాజీముఖ్యమంత్రి శ్రీ టి. ఎన్. అంగామీ కూడా వున్నారు.

నాగాలాండ్ శాసన సభలో సభ్యులసంఖ్య 52. ఇందులో ఎన్నుకోబడిన సభ్యులు 40. నామినేటెడ్ సభ్యులు 12 మంది

భారత్ - థాయిలాండ్ వాణిజ్య చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

భారతదేశంనుండి థాయిలాండ్ రైల్వే, విద్యుత్ పరికరాలను, ఉక్కు పరికరాలను దిగుమతి చేసుకోవచ్చునని థాయిలాండ్ ఆర్థికవాణిజ్య ప్రతినిధివర్గ నాయకుడు నామ్‌పూన్ వత్తు విన్న యిక్కడ సూచించారు.

మొన్న రాత్రి భారతదేశం చేరుకున్న థాయ్ వాణిజ్యవర్గ, సభ్యులు భారత వాణిజ్య మంత్రి శ్రీ బి.ఆర్. భగత్‌ను నిన్న ఉదయం కలుసుకున్నారు.

ఉభయ దేశాల వాణిజ్య సంబంధాలను గురించి నిన్న మధ్యాహ్నం అధికార చర్చలు జరిగాయి.

ముందు ముందు భారత్ - థాయ్‌దేశాల వాణిజ్య సంబంధాలు మరింత పెంపొందుతాయన్న ఆశాభావాన్ని శ్రీ భగత్ ప్రకటించి, భారతదేశం థాయ్ అభివృద్ధి ప్రణాళికల అమలుకు అవసరమైన అనేక పారిశ్రామిక వస్తువులను, యంత్రాలను సరఫరా చెయ్యగలదని సూచించారు.

భారతదేశంతో వాణిజ్యాభివృద్ధిపట్ల థాయ్ ప్రతినిధివర్గ నాయకుడు తన ఉత్సుకతను ప్రకటించారు.

చర్చలు నేడు ముగుస్తాయని తెలుస్తున్నది.

శ్రీ గోవిందన్ ఎన్నిక

తమిళనాడు శాసనసభ స్పీకర్‌గా

మద్రాసు, ఫిబ్రవరి 22

తమిళనాడు శాసన సభ స్పీకరుగా శ్రీ పులవార్, కె. గోవిందన్ డి. యం. కె; నేడు పోటీ లేకుండా ఎన్నికైనారు.

ఆయన ఇంతవరకు డిప్యూటీ స్పీకర్‌గా వున్నారు.

శ్రీ గోవిందన్ పేరును ముఖ్య మంత్రి శ్రీకరుణానిధి ప్రతిపాదించారు. ఆర్థిక మంత్రి శ్రీ మతియళగన్ బలపరిచారు.

శ్రీ గోవిందన్ ఏకగ్రీవ ఎన్నిక తదుపరి శ్రీ కరుణానిధి, కాంగ్రెస్ విప్ శ్రీ కె. వినాయగంలు ఆయనను స్పీకర్‌స్థానం అలంకరింప జేశారు.

ఉత్తర ఆర్కాట్ జిల్లాలోని చేయార్ నియోజకవర్గం నుండి డి. యం. కె. అభ్యర్థిగా శ్రీ గోవిందన్ శాసన సభకు ఎన్నికైనారు.

శ్రీగోవిందన్ వయస్సు 51 సంవత్సరాలు ఉత్తర ఆర్కాట్ జిల్లాలోని చేయార్‌లో హైస్కూల్లో విద్యాభ్యాసంచేశారు. బి.ఓ.ఎల్. ఎం. ఎ. డిగ్రీలను ప్రైవేటుగా పదవి సంపాదించారు.

1962,1967 ఎన్నికలలోచేయార్ నియోజక వర్గంనుండి శాసనసభకు ఎన్నికైనారు. 1967 మార్చిలో శాసనసభడిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైనారు. ఆదిత్యన్ గతఅక్టోబరులో స్పీకర్ పదవికి రాజీనామా ఇచ్చినప్పటినుండి తాత్కాలిక స్పీకర్‌గా వ్యవహరిస్తున్నారు.

శ్రీ గోవిందన్ తమిళ రచయిత. 45 గ్రంథాలు రచించారు. కాల్డువెల్స్ కంపారిటివ్ గ్రామర్‌ను తమిళంలోనికి అనువదించారు.

ఫిరోజ్‌పూరు, ఫిబ్రవరి 22

ఫిరోజ్‌పూరు పట్టణంలోకి పెద్దయెత్తున వందరూపాయల దొంగనోట్లు ప్రవేశించినందువల్ల వ్యాపారులలో ఆందోళన చెలరేగింది.

స్థానిక స్టేట్‌బ్యాంకు అధికారుల ఆరోపణపై మూడు కేసులను పోలీసులు నమోదు చేశారు ఆ కేసులలో ఒక గ్రామీణుడు, ఒక ఎక్సైజు కంట్రాక్టరు, పోస్టల్ గుమస్తా ఉన్నారు.

అభివృద్ధి చెందిన దేశాల సభలో పశ్చిమ జర్మనీకి స్థానం

సోవియట్ బహిష్కరణ

ఐ. రా. స, ఫిబ్రవరి 21

ఐ రా స ఆధ్వర్యాన జరిగే అభివృద్ధి దేశాల మహాసభకు ప. జర్మనీని ఆహ్వానించినందున, తాను సభను బహిష్కరిస్తున్నానని సోవియట్ ప్రతినిధి నేడు ఐరాస వర్గాలకు తెలియజేశారు.

ప. జర్మనీతోపాటు తూర్పు జర్మనీ ప్రతినిధిని కూడా మహాసభకు పిలవాలని సోవియట్ ప్రతిపాదించింది. ఇందుకు బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు ఆమోదించలేదు.

ఆసియా దేశాలమధ్య పరస్పర సహకారం

శ్రీ దినేష్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

ఆసియాదేశాల సత్వర ఆర్థికాభివృద్ధి సాధనకుగాను ఆసియా దేశాలమధ్య పరస్పర సహకారం పెంపొందాల్సిన అవసరాన్ని గురించి విదేశ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నిన్న యిక్కడ ఉద్ఘాటించారు.

ఇండొనేసియా విదేశాంగ మంత్రి డాక్టర్ ఆదమ్‌మాలిక్ గౌరవార్థం ఏర్పాటుచేసిన విందు సందర్భంగా ప్రసంగిస్తూ, యిటీవల బాంగ్‌కాక్‌లో స్థాపించబడిన ఆసియా దేశాల మంత్రులసమితిఆసియావాసుల ఆశలను, ఆకాంక్షలను తీర్చడంలో విశేషంగా తోడ్పడుతుందనీ శ్రీ దినేష్‌సింగ్ చెప్పారు.

భారత - ఇండొనేసియా దేశాల మధ్య ప్రస్తుతం ఉన్న మైత్రి డాక్టర్ మాలిక్ రాకవల్ల మరింత ఘనిష్ఠ మవుతుందన్న ఆశాభావాన్ని శ్రీ దినేష్ సింగ్ వెల్లడించారు.

శక్తి సంపదలొక్కటే ఏ దేశానికి సరిపోవనీ, ఏదేశం అభివృద్ధికావాలన్నా భౌతిక, ఆధ్యాత్మికాభివృద్ధులు రెండూ సాధింపబడాలనీ డాక్టర్ మాలిక్ చెప్పారు.

ఆసియా దేశాల మధ్య సహకార ప్రాముఖ్యతను గురించి, ఇండొనేసియా, భారతదేశాలు ప్రపంచ శాంతికై కృషి జరప వలసిన ఆవశ్యకతను గురించి కూడా డాక్టర్ మాలిక్ ఉద్ఘాటించారు.

మంగళవారంనాడు బెంగాల్ మంత్రివర్గ పదవీస్వీకారం

కలకత్తా, ఫిబ్రవరి 22

32 మంది సభ్యులుగల ఐక్య సంఘటన మంత్రివర్గం బంగ్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అజయ్ ముఖర్జీ నాయకత్వాన ఫిబ్రవరి 25 వ తేదీన (మంగళవారం) మధ్యాహ్నం 3 గంటలకు ప్రమాణ స్వీకారం చేస్తుంది.

ఐక్యసంఘటన మంత్రివర్గంలో 28 మంది కాబినెట్ మంత్రులు నల్గురుస్టేట్ మంత్రులు వుంటారని ఐక్యసంఘటన తాత్కాలికంగా నిర్ణయించింది. అవసరం అయితే తర్వాత యింకా మంత్రివర్గాన్ని విస్తరింపచేయవచ్చునని ఐక్యసంఘటన కన్వీనర్ శ్రీ సుధీన్‌కుమార్ చెప్పారు.

మూడు గంటలపాటు జరిగిన ఐక్యసంఘటన సమావేశం అనంతరం ఈ ప్రకటన వెలువడింది.

మంత్రివర్గంలో డిప్యూటీముఖ్యమంత్రితో సహా 9 మంది మార్కిస్టులు ముఖ్యమంత్రితో సహా బంగ్లా కాంగ్రెస్ సభ్యులు 4 గురు, కమ్యూనిస్టుపార్టీ సభ్యులు 4 గురు, ఫార్వర్డ్ బ్లాక్ 3, ఆర్. యస్. పి. సభ్యులు యిద్దరు కేబినెట మంత్రులుగా వుంటారు. యస్. యస్. పి. కి చెందిన సభ్యుల్లో ఒకరు కాబినెట్ మంత్రిగా మరొకరుస్టేట్‌మంత్రిగా వుంటారు.

సోషలిస్టు యూనిటీ సెంటర్‌కు ఒక కాబినెట్ మంత్రి పదవి, మరొక స్టేట్ మంత్రి పదవి లభిస్తుంది. గూర్ఖాలీగ్‌కు ఒక కాబినెట మంత్రి లోక్ సేవక్ సంఘ్‌కు ఒక కాబినెట్ మంత్రి వుంటారు. రివల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీ, వర్కర్స్‌పార్టీలకు చెరొక కాబినెట్ మంత్రి స్థానం వుంటుంది.

ఫార్వర్డు బ్లాకు (మార్కిస్టు), బోల్షివిక్ పార్టీలకు చెరొక స్టేట్ మంత్రి పదవి యిస్తారు.

డిప్యూటీ స్పీకర్ స్థానానికి ఫార్వర్డు బ్లాకు అభ్యర్థిని నిలబెడతారు.

అపూర్వమైన తిమింగలపు అస్థిపంజరం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

కరాచీకి సమీపంలోని తీరప్రాంతంలో అపూర్వమైన నీలితిమింగలపు అస్థిపంజరం లభించింది.

1870 నుండి ఇంతవరకు యిటువంటి అస్థిపంజరం ఈఉపఖండంలో లభించలేదు.

నీలి తిమింగలం సరాసరి బరువు దాదాపు 50 టన్నులు వుంటుంది ఈ అస్థి పంజరం బరువే దాదాపు మూడు టన్నులు ఉన్నదట.

దీని పొడవు 65 అడుగు లుంది. క్రింది దవడ 18 అడుగులు. పుర్రె 17 అడుగుల పొడవు వుంది. దీనికి 15 ప్రక్క ఎముకలు, 57 వెన్ను ఎముకలు వున్నాయి.

జనసంఘంలో విభేదాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 22

హైదరాబాద్ నగర జనసంఘ కార్యదర్శి జగన్మోహనరెడ్డి, ప్రత్యేక తెలంగాణా కావాలని ప్రకటన చేశారు.

నగర జనసంఘ అధ్యక్షులు, తదితర కార్యనిర్వాహక సభ్యులు ఆయన ప్రకటనను ఖండించారు. అది ఆయన వ్యక్తిగత అభిప్రాయమని అన్నారు.

జనసంఘ్ రాష్ట్ర నాయకత్వం ప్రత్యేక తెలంగాణా వాదం ఖండిస్తూ, విశాలాంధ్ర ఐక్యతను కోరుతున్న విషయం విదితమే.

భువనగిరి పట్టణ జనసంఘం, నేడు ప్రత్యేక తెలంగాణాకావాలని తీర్మానించింది.

భువనగిరి శాఖ బాధ్యులందరు బాలకృష్ణారెడ్డి, మల్లేశం తదితరులు ఈ సభకు హాజరయ్యారు.

మార్చి 3 న

సోవియట్ రక్షణ మంత్రి భారత్ రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

భారత్‌లో అధికార రీత్యా పర్యటించే నిమిత్తం సోవియట్ రక్షణమంత్రి ఆంద్రిగ్రెచ్‌కో మార్చి 3 వ తేదీన యిక్కడికి వస్తారు.

ఆయన వెంట సోవియట్ రక్షణ శాఖాధికారులు వుంటారు.

ఢిల్లీలో ఆయన రాష్ట్రపతి, ప్రధాని, రక్షణ శాఖా మంత్రిని కలుసుకుంటారని భావించబడుతోంది.

కొన్ని రక్షణ సంస్థలను కూడా ఆయన సందర్శిస్తారు.

పని నిర్వహణలో అక్కౌంట్, ఆడిట్ సిబ్బందికి సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 21

ప్రజలకు సంబంధించిన పింఛనులు, ప్రావిడెంటు ఫండ్ల విషయంలో ఎక్కౌంట్ ఆడిట్ సిబ్బంది ప్రత్యేకశ్రద్ధ వహించాలని కంట్రోలర్, ఆడిటర్, జనరల్ శ్రీ ఎస్. రంగనాధన్ తెలియజేశారు.

అఖిలభారత ఆడిట్, అక్కౌంటులశాఖ రెండవ తరగతి ఉద్యోగుల సంఘం 9 వ వార్షిక మహాసభను శ్రీ రంగనాధన్ ప్రారంభోత్సవం చేశారు. ఈ శాఖల పని తీరును ప్రజలు జాగ్రత్తగా గమనిస్తూ వుంటారు. కనుక ఉద్యోగులు శ్రద్ధ వహించాలని ఆయన పేర్కొన్నారు.

వేతనాలను పునఃపరిశీలించాలన్న డిమాండు నుదహరిస్తూ, వేతనసంఘం ఇతర ప్రభుత్వ సంస్థల డిమాండ్లను పరిశీలించి నప్పుడే ఈ విషయం నిర్ణయించ బడుతుందని ఆయన పేర్కొన్నారు.

సిబ్బంది సంఘం అధ్యక్షులు ప్రసంగిస్తూ పెద్ద పెట్టున ఉద్యోగులను రివర్ట్ చేయడం విచారకరమన్నారు. రెండవ తరగతి ఉద్యోగులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.

గుంటూరులో శ్రీ నిరంజనలాల్ గుప్తా ఇంటిలో కొందరు దొంగలు పడి 30 వేల క్యాష్ ఎత్తుకుపోయారు.

బెంగాల్ ఐక్యసంఘటనలో పి. యస్. పి. సభ్యుల ప్రవేశం

జాతీయ కార్యవర్గం నిర్ణయాన్ని ధిక్కరించి

కలకత్తా, ఫిబ్రవరి 22

ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం నిర్ణయాలను ధిక్కరిస్తూ, ఒక కార్యవర్గ సభ్యునితోసహా పి. ఎస్. పి శాసన సభ్యులు ఏగురు పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటనలో చేరడానికి నిర్ణయించు కున్నారు.

ఎన్నికైన ఐదుగురు పార్టీ సభ్యులలో నలుగురు ఐక్య సంఘటనలో చేరడానికి సంసిద్ధంగా వున్నట్టుగా ఒక లేఖను ఐక్య సంఘటనకు సమర్పించినట్టు వారి ప్రతినిధి ఒకరు తెలియజేశారు. 5 వ సభ్యుడు కూడా త్వరలోనే లేఖను పంపించగలరని కూడా ఆయన పేర్కొన్నారు.

బెంగాల్లో వున్న రాష్ట్ర కమిటీని రద్దుపరచి దాని స్థానే ఒక అడ్‌హాక్ కమిటీని నియమించడానికి కేంద్ర పార్టీతో సంప్రదింపులు జరపడానికి ఏడుగురు సభ్యులతో కూడిన ఒక సంప్రదింపుల కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తిరుగుబాటు వర్గ ప్రతినిధి పేర్కొన్నారు.

పార్టీప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమ్ భాసిన్‌తో నాలుగు గంటలపాటు జరిపిన సమావేశంలో అసమ్మతివర్గం తమఅభిప్రాయాన్ని ఒకమెమోరాండంలో తెలియజేయడం జరిగిందని, ఇదేవిషయం పార్టీ కేంద్రపార్లమెంటరీబోర్డు ఛైర్మన్ శ్రీ హెచ్.వి. కామత్‌కు కూడా తెలియజేశామని ఆయన పేర్కొన్నారు.

కేంద్ర కార్యవర్గం వీరి నిర్ణయాన్ని పునః పరిశీలించే వరకూ వేచియుండవలసిందిగా శ్రీయుతులు భాసిన్, కామత్‌లు కోరినట్టు ప్రతినిధి పేర్కొన్నారు.

ఈ నెల 19 వ తేదీన హౌరాలో జరిపిన ఒక సమావేశానికి ఒక జాతీయ కార్యవర్గ సభ్యుడు శ్రీ బి. బోస్‌తో సహా 200 మంది పార్టీ కార్యకర్తలుహాజరయ్యారని అసమ్మతి వర్గం పేర్కొంది.

ఐక్య సంఘటనతో కలిసి నడుపుపోయే విధానం అవలంబించటంవల్ల పి. ఎస్. పి సభ్యులు విజయం పొందగలిగారని. ఐక్య సంఘటన ప్రభుత్వంలో చేరడానికి పార్టీ సమ్మతిస్తే పార్టీ ప్రయోజనాలు ఎన్నో సమకూరగలవని అసమ్మతివర్గం తన మెమోరాండంలో పేర్కొంది.

రాజకీయ సైద్ధాంతిక పారిశుద్ధ్యం పేరుతో పి. ఎస్. పి. తన ప్రతిష్టను కోల్పోతూ, ప్రజలకు దూరమవుతున్నదని, ఈ విధానంవల్ల పార్టీ, ప్రజలమధ్య అఖాతాలు ఏర్పడుతున్నాయనీ, ఈ పరిస్థితుల దృష్ట్యా ఐక్యసంఘటనలోజేరి బాధ్యతలను పంచుకోవడంతప్ప వేరే గత్యంతరంలేదని మెమోరాండంలో అసమ్మతివర్గం పేర్కొంది.

చక్కెర మిల్లుల లాభాల్లో కార్మికులకు భాగం

హైదరాబాద్, ఫిబ్రవరి 22

1967-68 సంవత్సరంలో చక్కెర మిల్లులకు వచ్చిన లాభాల్లో మూడింట ఒకవంతు భాగాన్నికార్మికులకుఇవ్వాలన్న రాష్ట్ర చక్కెర కార్మికుల సమాఖ్య డిమాండును హింద్ మజ్దూర్ సభ, రాష్ట్ర చక్కెర వర్కర్ల సమాఖ్య అధ్యక్షులు శ్రీ సి. వి. గిరి కార్మిక మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది.

ఇటీవల చక్కెర కార్మికుల ఫెడరేషన్ పాలకొల్లులో జరిపిన సమావేశంలో కార్మికులకు మూడింట ఒక వంతు భాగం లాభాలను పంచదార మిల్లులు ఇవ్వాలని డిమాండు చేశారు.

ఈ నెలాఖరులోగా మిల్లులతో సంప్రదింపులు జరపాలని సమాఖ్య నిర్ణయించిందని. ఒకవేళ అవి విఫలమైతే రాష్ట్రంలో సమాఖ్యకు అనుబంధంగావున్న అన్ని యూనియన్లు సమ్మెచేస్తాయని సమాఖ్య పేర్కొంది.

చెరగని జవాబు ఏమిటి?

– యం. యస్. సూర్యప్రకాశరావు,

గుండె సముద్రం లోతుల్ని
కలం జలాంతర్గామితో శోధించి
ఎన్నో ఎన్నో సత్యాలు ప్రవచించిన
కవితను, ఒకే "నాలుక" పలికినకవితను
మనలో మనం వేరుచేసుకొందామా !

తీయని గొంతుకలో
రకరకాల బాణీల సొగసులు
కురిపిస్తున్న మాధుర్య కంఠం –
ఎవరి బాణీలను వారు
పాడుకోవలసిందేనా !

అందంగా మన మధ్య విరిసిన
రంగుల ఆత్మీయత హరి విల్లును
చెరిసగం నరుక్కుందామా !
వెర్రిగాని !
అందులో ఏం అందముంటుందని !
తీయని కాంతులు ఏం వుంటవని !

సరేగాని తమ్ముడూ –
మనకు తెలుసు మనిద్దరిదీ ఒకేనాలుక !
అర్థం పర్థం లేకుండా ఎందుకీ అలుక !
నీ(నా)భూమి నా (నీ) భూమి !
నీ (నా) ప్రగతే నా (నీ) ప్రగతి !
కలసి కూలదోద్దాం చీకటి గోడల్ని !
కలసి నిర్మిద్దాం వెలుగు వంతెనల్ని !
నిజం గ్రహించు –
చైతన్య కాగడా వెలిగించు !!

నెరజాణల నడుం కులుకుల రాజకీయా
లలో మనం పడకూడదు తమ్ముడూ !
డబ్బుకో, దర్పంకో మరిస్వార్థంకో అవి!
అల్లిబిల్లిగ దోబూచులాడే నాయకులకు
దారి చూపిద్దాం !
విషాతో స్వార్థం కన్య కుచాల మీద
నిద్రించే అధికార వ్యామోహితుల్ని
అర్పేద్దాం !
అవకాశం అంచున కుక్కల్లా
కాచుకొనుండి
కోడెత్రాచుల్లా పైబడే రౌడీమూకల
కోరల్ని పీకేద్దాం !
ఇంకా ఇంకా ఇంకా....
ఎన్నో ఎన్నో చేద్దాం !
ప్రజలం తమ్ముడూ
మనం ఒకే ప్రజలం !
మనలో చీకటేమీ లేవు –
అన్నీ వెలుగులే !

ఎవరో కొందరు –
మనలో కొందర్ని భ్రమింపజేస్తున్నారు:
మోసపోతున్నారు –
మాయలో పడుతున్నారు –
ఉద్రేకంలో తన్నుకలాడుతున్నారు
వ్యర్థంగా !
"ప్రపంచ రాజ్యం" స్థాపించాల్సిన
ఈ క్రిష శతాబ్దంలో
ఎందుకు తమ్ముడూ ఇటువంటి
అడ్డంకులు !
వికారంనుండి సౌందర్యాన్ని
సృష్టించాలని
ఆశించే నాగరికత కన్యను వికారం
చేయడం నేరం !
ఈ బాధ్యత "ఎవరూ" గుర్తించరు –
గుర్తించాల్సింది మనమే ప్రజలం !!
అదిగో తమ్ముడూ అటు చూడు.
ధారలుధారలుగా కురిసే అశ్రువులతో –
జాలిరేఖలు మెరిసే పెదవులతో –
ఉప్పొంగిన ఆవేదన హృదయంతో –
దీనంగా నిల్చొని ఆంధ్రమాత !
రా !
మనిద్దరి చేతులతో
ఆమె కన్నీటిని తుడుద్దాం !
భుజం మీద చేయివేసి
స్నేహంగా నడుద్దాం ! –
ఆమె పెదవులపై అప్యాయత
కాంతులు మెరుస్తయ్ !
హృదయంలో ఒకే రక్తం సవ్వడి
చేస్తుంది !
ఆమె మనతో అంటుంది దీనంగా –
నే నొస్తాను మీ వూరికి
మరి –,
నా కోసం స్టేషన్ దగ్గరకు –
వయొలెన్స్ కన్నులతో –
పెట్రోల్ మనసులతో –
నిప్పు చేతులతో వస్తారో !
మరి–,

చల్లని కన్నులతో –
వెన్నెల మనసులతో –
మల్లెల చేతులతో వస్తారో !!
తమ్ముడూ !
మరి మనిద్దరి
చెరగని జవాబు ఏమిటి ???

"గాయపడ్డ రాయి"

– కైసిన్ కులియేవ్

నల్లని తడి మట్టి పెళ్ళను వేళ్ళతో వల్చాను,
సుపరిచితమైన దాని సువాసన పీల్చాను.
గోధుమమొక్క వేళ్ళమొనలకేతునకలయ్యే ఈమట్టిబెడ్డలకోసం,
ఎన్ని మార్లు మానవులం వెళ్ళి చావడం చూశాం!
ఇలాతలంపై ఎందరో పుట్టారు, పోయారు,
ఇది మాత్రం ఇలానే వుంది.
సదా నాగలి వెంట నడిచిన నాయనలకు
శాశ్వత విశ్రాంతి నిస్తోంది.
ఈ స్వేద జల వర్షాంబు గంధి.
శతఘ్నులతో చీల్చి, అగ్నిజ్వాలలతో కాల్చి,
తన్ను హింసించే దుర్మార్గులను సైతం
పుడమి తన ఒడిలోకి తీసుకొంటోంది.
బూడిదపై గప్పినా, భూ మాత ఏ మాత్రం మారలేదు.
నా నేలపై ఎవరెత్తి వచ్చినా,
నరు లెన్నెన్ని కనిపెట్టినా,
ఏ దెబ్బకైనా విలువగల బలోపేత ఈ భూమాత!

• • • •

ఓ నా పాటలూ ! పద్యాలూ !
మీ బాగోగు లెలా వున్నా,
నిర్భీకంగా నిల్చినా,
జంకుతో తల వాల్చినా,
పంథామీ సొంతానిదై వుండాలి.
లేదుపో, ఏదో ఒకదానిలా వుంటామంటూరా,
ఈ గండ శిలల్లా,
ఈ కొండ కనుమల్లా,
ఉండండి !
లోకం మిమ్మల్ని స్మరించినా, మరచినా
కుంటుతూ, వేరొకరి మాటల వెంట పడేరు సుమండి!
కారడవి వృక్షాల్లా వుండండి.
కాని, ఏకా కారంలో మీ వ్యక్తిత్వాన్ని కోల్పోకండి!
ఓ నా కవితా, ఒగుల సొమ్ము
అరువు తెచ్చుకోకు,
సామాన్యమైనదైనా నీదే
సగర్వంగా ధరించు, అదే షోకు!
ఎంగిలాకుల్లోని మెతుకులకు
ఎగబడటం కన్న
ఏహ్యమైన దేదీ లేదు
ఈ పార్వతేయులకు!
పంచకళ్యాణి పరపంచల
పడ్డ గడ్డికి మూతి చాపదు.
ఓ కవితా, నీవు నీవుగానే వుండు,
నీ దారిన్నే నడిచి వెళ్లు.
కావద్దు పరుల నడకలకు నకళ్లు!

(అనువాదం – బి. రా.)

అన్ని రంగాలలోను వెనుకబడి ఉన్న తెలంగాణా జిల్లాల పరిస్థితి

ప్రత్యేక రక్షణలను అమలు జరిపించడం ద్వారానే మొత్తం తెలుగుజాతి సమగ్రాభివృద్ధి, భావ సమైక్యత సాధ్యం

తెలంగాణాకు ప్రత్యేక రక్షణలు ఎందుకు ? ఆంధ్ర జిల్లాల్లో మాత్రం వెనుకబడిన ప్రాంతాలు లేవా ? రాయలసీమ జిల్లాలు వెనుకబడినవి కావా ? అన్న ప్రశ్నలు ఆంధ్రజిల్లాల్లో సన్నసన్నగా నేడు వినబడుతున్నాయి. 1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటి పరిస్థితులు తెలియని ఈ తరంలోని విద్యార్థులకు, యువకులకు, ఈ సందేహాలు రావడం సహజం కావచ్చు. కాని ఆరితేరిన కొందరురాజకీయవేత్తలు ఇటువంటివాదనలు రేకెత్తించడం ఆశ్చర్యకరం.

ఎందుకంటే, శతాబ్దాలుగా నైజాంఫ్యూడల్ పరిపాలనతో తెలంగాణాలోని తెలుగుప్రజలు ఆంధ్ర జిల్లాల్లోనివారికంటే అన్ని విధాలుగా వెనుకబడిపోయిన విషయం వీరికి తెలియనిదికాదు. విద్యా,సాంస్కృతిక రంగాలలో తెలంగాణా ప్రజలు అంధకారంలో ఉండిపోయారన్న సంగతి ఫ్యూడల్, ఆర్థిక విధానంలో బానిసల స్థితిలో బ్రదికిన సంగతి తెలియనిది కాదు. అందుచేతనే ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు 1956 లో పెద్దమనుష్యుల ఒప్పందం ద్వారా తెలంగాణాకు ప్రత్యేక రక్షణలు కల్పించాలని సర్వత్రా అంగీకరించబడింది.

ఈ రక్షణలను అమలు జరుపకుండా కాంగ్రెస్ చేసిన ద్రోహం – తన పదవీ రాజకీయాలకు, ముఠా తత్వాలకు రాష్ట్రం మొత్తం శ్రేయస్సును, ప్రత్యేకించి తెలంగాణా శ్రేయస్సును బలి చేసిన విషయం ప్రత్యక్షంగా అందరకూ కనబడుతున్నదే.

కాంగ్రెసు పాలకులు 12 సంవత్సరాలుగా తెలంగాణా ప్రత్యేక రక్షణలను అమలు జరుపలేదు గనుక, ఈనాడైనా వాటినిఅమలు జరపాలని కోరడం, అందుకు తగ్గ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం సమంజసం. అందరి రక్షణ కర్తవ్యం. అంతేకాని ప్రత్యేక రక్షణలపట్లఅపనమ్మకం కల్గించడం, జనవరి 19 అఖిలపక్ష ఒప్పందాన్ని చిత్తుకాగితంతో పోల్చడం మాత్రం తగదు. అందులో సర్దుబాట్లు కేవలం మాత్రం సముచితం.

ఆంధ్ర జిల్లాల్లో వెనుకబడిన ప్రాంతాలున్నమాట రాయలసీమ ఈనాటికీ నిత్యం కరవు కాటకాలకు గురి అవుతున్నమాట నిజమేకాని తెలంగాణాజిల్లాల పరిస్థితి వ్యవసాయ రీత్యానేకాక ఇతర అన్ని రంగాలలోను వెనుకబడివుంది.

వివిధ జిల్లాలలో విద్యుత్ సరఫరా (పట్టణాలు, పల్లెటూళ్ళు

సంఖ్యలు – వాటి శాతాలు)

జిల్లా పేరు	31-3-1957 నాటికి	శాతం	31 3-1966 నాటికి	శాతం
శ్రీకాకుళం	58	1.8	296	9.1
విశాఖపట్నం	83	2.5	300	9 2
తూ॥ గోదావరి	172	12 6	531	33.0
ప॥ గోదావరి	105	12.6	373	44 6
కృష్ణా	118	12 8	431	44 9
గుంటూరు	57	6.0	324	34.0
నెల్లూరు	40	3.6	335	20.5
మొత్తం కోస్తా ఆంధ్ర	642	5.1	2590	20.7
అనంతపూర్	79	8.4	300	40.6
కర్నూల్	51	4.6	253	22.8
కడప	33	3.6	253	27.9
చిత్తూర్	112	7.8	723	50.1
మొత్తం రాయలసీమ	275	6 3	1609	36.6
హైద్రాబాద్	4	0.4	239	24.6
వరంగల్	2	0.2	148	15.0
ఖమ్మం	3	0 3	78	7.1
నల్లగొండ	2	0.2	147	13.0
నిజామాబాద్	2	0.2	115	13.2
అదిలాబాద్	3	0.2	122	7.9
కరీంనగర్	2	0.2	179	16.9
మెదక్	1	0.1	133	10.8
మహబూబ్‌నగర్	—	—	140	9 5
మొత్తం తెలంగాణా	19	0 2	1301	12.5
మొత్తం ఆంధ్రప్రదేశ్	936	3 4	5500	20.1

అసమానాభివృద్ధి

రాష్ట్రప్రభుత్వ ప్రణాళికా విభాగం తయారుచేసిన పరిశీలనలో నిర్ధారణ అయిన విషయాలు చూదాం.

తెలంగాణాజిల్లాల్లో ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లోను హైద్రాబాద్‌నగరంలోనుకొన్ని భారీ పరిశ్రమలున్నాయి. గనుక వాటిని వదలిపెడితే, మిగిలిన జిల్లాల అభివృద్ధి సూచీసంఖ్య రాష్ట్రసగటు సూచీసంఖ్య కంటే తక్కువగా ఉంది.

కోస్తాజిల్లాలైన కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల అభివృద్ధి సూచి రాష్ట్ర సగటు అభివృద్ధి సూచి కంటే యించుమించు 50 శాతం ఎక్కువ. తెలంగాణాజిల్లాల అభివృద్ధి సగటుసూచీసంఖ్య 27 శాతం తక్కువ.

కృష్ణాజిల్లా అభివృద్ధి సూచీసంఖ్య రాష్ట్రానికంతకూ అగ్రస్థానంలో ఉంది. (165)

మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధి సూచీ సంఖ్య తెలంగాణాలోని అన్ని జిల్లాలకంటె అతి తక్కువగా ఉంది. (39.5)

రాయలసీమ జిల్లాలతో పోల్చి చూచినప్పటికీ తెలంగాణా జిల్లాల అభివృద్ధి వెనుకబడే ఉండినది.

రాయలసీమ జిల్లాల అభివృద్ధి సూచి 90.5 కాగా, తెలంగాణా అభివృద్ధి సూచి 72.7. కాగా అభివృద్ధి పొందిన హైద్రాబాద్ నగరంలో కలిపి చూసినప్పటికీ తెలంగాణా ప్రాంతం మొత్తం అభివృద్ధి సూచీ సంఖ్య 78.4.

కోస్తా, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో ఎకరాకు సగటు ఉత్పత్తి

(పౌనులలో)

	కోస్తా జిల్లాలు		రాయలసీమ		తెలంగాణా		మొత్తం రాష్ట్రం	
	1961-62	'65-66	'61-62	'65-66	'61-62	'65-66	'61-62	'65-66
బియ్యం	1413	1156	1213	1069	976	1084	1187	1126
జొన్నలు	315	362	431	329	524	386	488	369
సజ్జలు	712	551	379	326	383	319	490	406
చెరకు(బెల్లపు)	7313	7259	6892	6583	7730	7410	7260	7193
వేరుసెనగ	917	776	737	331	436	554	601	453
ప్రత్తి	75	37	62	29	43	81	57	47
పొగాకు	726	744	611	742	509	785	700	749

వ్యవసాయోత్పత్తి

కోస్తా జిల్లాల్లో తల ఒక్కంటికి సగటు వ్యవసాయోత్పత్తి 129.5 కాగా తెలంగాణా జిల్లాల మొత్తంగా తలఒకటికి సగటు ఉత్పత్తిసూచి 84, రాయలసీమసూచి 95.0 అంటే రాయలసీమకంటే 11 శాతం తక్కువన్నమాట.

రాయలసీమలో తుంగభద్ర ఎగువ కాలువ కె. సి. కాలువ, రాజోలిబండ పథకాల వలన ఏర్పడిన నీటిపారుదలతో పోల్చితే తెలంగాణాలో నీటి పారుదల పథకాల ఇంకా వెనుకబడే వున్నాయి:

విద్య

విద్య విషయంలో తెలంగాణా ప్రాంతం కోస్తా, రాయలసీమ ప్రాంతాల కంటే వెనుకబడి వుంది. నైజాం పరిపాలనలో హైద్రాబాద్, సికింద్రాబాద్‌లు కొంతవరకు వరంగల్ ప్రాంతాలుతప్పితేమిగిలినచోట్లజిల్లా కొక హైస్కూలు ఉండటం గగనం. గత పది పన్నెండు సంవత్సరాలలోను విద్యాలయాల సంఖ్య, విద్యార్థుల సంఖ్య, పెరిగినప్పటికీ కోస్తా ఆంధ్ర రాయలసీమలను అందుకోవాలంటే యింకా చాల వేగంగా పురోగమించాలి.

అక్షరాస్యత

[1961 జనాభా లెక్కల ప్రకారం]

		జనాభాలో శాతం
1.	శ్రీకాకుళం	15.29
2.	విశాఖపట్నం	16.85
3.	తూర్పుగోదావరి	25.80
4.	పశ్చిమగోదావరి	30.29
5.	కృష్ణా	30.96
6.	గుంటూరు	27.38
7.	నెల్లూరు	20.63
8	చిత్తూరు	20.58
9.	కడప	21.60
10.	అనంతపూర్	20.08
11.	కర్నూలు	21.12
12.	మహబూబ్‌నగర్	13.32
13.	హైద్రాబాద్	39 10
14.	మెదక్	13.74
15.	నిజామాబాద్	14.13
16.	అదిలాబాద్	11.47
17.	కరీంనగర్	12.58
18.	వరంగల్	15.17
19.	ఖమ్మం	15.05
20.	నల్లగొండ	12.80

కోస్తాజిల్లాలో మొత్తం జనాభాలో అక్షరాస్యుల శాతం – అక్షరాస్యత సూచీ సంఖ్య 129.5 కాగా తెలంగాణా ప్రాంతంలో 65 6 – రాయలసీమ సూచి 99.5.

సగటు ఆదాయం

తల ఒక్కంటికి ఆదాయం తెలంగాణాలో 188: కోస్తా ఆంధ్రలో 292. జిల్లాలవారీగా చూస్తే గుంటూరుజిల్లా సగటు ఆదాయం రు. 336/-, కృష్ణాజిల్లా 302/-, వరంగల్ రు. 147/-, ఖమ్మంజిల్లా రు. 175/-.

వైద్య సౌకర్యాలు

ఆస్పత్రి సౌకర్యాల విషయం చూస్తే కోస్తా ఆంధ్ర జిల్లాల్లో ప్రతీ లక్ష మందికి 55.6 పడకలు ఉంటే తెలంగాణా ప్రాంతంలో 18.6 పడకలు మాత్రమే ఉన్నాయి.

రోడ్డు రవాణా

కోస్తా ఆంధ్ర జిల్లాల్లో ప్రతీ 100 చదరపు మైళ్ళ ప్రాంతానికి 37 మైళ్ళ రోడ్లు ఉంటే తెలంగాణాలో జిల్లాల్లో 9 మైళ్ళ రోడ్లు మాత్రమే ఉన్నాయి.

అంటే ఈఅభివృద్ధి సూచీసంఖ్యలనుబట్టి చూస్తే, గత పది పన్నెండు సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్‌మంత్రివర్గాలు శ్రీ॥ శ్రీ॥ బూర్గుల రామకృష్ణారావు, బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్య, ఇప్పుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి

(మిగతా 4 వ పేజీలో)

మిస్టర్ "బ్రెయిన్ డ్రైన్"!

"ట్రెరిర్స్ ఇన్ కార్పొరేటెడ్" అనే అమెరికను సంస్థ, దాని యజమాని విలియమ్ ఎ డగ్లసూ "ప్రతిభావంతుల్ని పట్టుకుపోతున్నా" రంటూ డైవెల్ట్ అనే పశ్చిమ జర్మనీ పత్రికలో ఆర్నో మోరెన్జ్ అనే ఆయన ఇటీవల వరసగా కొన్ని వ్యాసాలు వ్రాశారు.

నిపుణులైన యూరోపియన్ యువకులు వేల సంఖ్యలో ఏటా సముద్రాంతరాలకు పోతున్నారు. 1949 తర్వాత 6,800 మంది శాస్త్రవేత్తలు (1800 మంది ప్రకృతి శాస్త్రవేత్తలు, 5,000 మంది సాంకేతిక విద్యా నిపుణులు)పశ్చిమజర్మనీనుంచి వెళ్ళిపోయారు. ఇది మన సమాజానికి పెద్దదెబ్బ.

విలియమ్ ఎ. డగ్లస్ బ్రిటనుకు కూడా సింహస్వప్నంగానే తయారయాడు. బ్రిటన్ ఆర్థిక వ్యవస్థకు నిజమైన ప్రమాదకారి అయ్యాడు. లండన్ పత్రికలు ఆయనను "ప్రతిభాచోరుడ"ని అంటున్నాయి. ఈ లాభసాటి వ్యాపారానికి ప్రధాన కేంద్రం అయిన న్యూయార్కు పత్రికలు ఆయన్ను మిస్టర్ బెయిన్ డ్రైన్ అని ముద్దుగా పిలుస్తున్నాయి.

అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఆ దేశంలో లభ్యం కాగల వారికన్న చాల అధికంగా నిపుణులు కావాలి. ఉదాహరణకి ఈ వేళ అమెరికాకు 2 లక్షలమంది ఇంజనీర్ల లోటు. ఆ "లోటు ప్రతిభ"ను విదేశాల నుంచి తెచ్చుకొనే ఆలోచన అమెరికనులకు బాధ అనిపించడం లేదు. అందుచేత లాస్-ఏన్‌జెలెస్, డల్లాస్, మినియా పోలిస్, వంటి అమెరికాలోని "మేధానిధానాల"కే గాక యూరపునకు కూడా డగ్లసు ప్రయాణాలు ప్రారంభించాడు.

అలనాటి బానిస వర్తకం...

రెండు వందల సంవత్సరాల క్రితం అమెరికన్ బానిస వర్తకులు ఆఫ్రికా పశ్చిమ కోస్తా రేవుల్లోను, కరిబియన్ దీవుల రేవుల్లోనూ తమ "సరుకుల" కండరాలు పట్టి చూసేవారు. ఈవేళ అమెరికాలో జరుగుతున్నదికూడా అటువంటిదే. బలహీనులకన్న బలిష్ఠమైన కండరాలు గలవారికి ధర బాగా పలికేది. ఈనాడు ఎ. డగ్లసు లండన్‌లోని కార్లెటన్ హోటలుకొ మకాంపెట్టి తన పాలబడ్డవాళ్ళని పరీక్ష చేస్తున్నాడు. ఈవేళటి పరీక్షలు చాల సంక్లిష్టం మెదడును చేతితో పట్టుకొని కండరాలను చేసినట్టు పరీక్ష చెయ్యలేము. దీనికోసం అనేక విధాలుగా "తెలివితేటలు" పరీక్షింపబడుతున్నాయి. కాగితాలు రెపరెప మనిపిస్తున్నారు. కలాలు చెరచిర మంటున్నాయి

యూరపులో మేలురకం యువ విజ్ఞానవేత్తల్ని మాత్రమే డగ్లస్ ఎన్నిక చేస్తాడు. అమెరికన్ పరిశ్రమలకు అధికలాభాలు సమకూర్చి పెట్టడానికే ఆయన చేసే ఈ ఎన్నిక అంతా 1965-66 లో అమెరికన్ పరిశ్రమలలోపనిచేయడానికై 500 మంది ఇంజనీర్లనూ శాస్త్రవేత్తలనూ ఆయన సేకరించాడు. వీరంతా యువకులు. 27 ఏళ్ళు 35 ఏళ్ళ మధ్యవయస్సువాళ్ళు. వారంతా తమ తమ దేశాలలో గొప్ప మేధావంతులయిన వారే. వారికి విద్యనివ్వడం కోసమూ, వృత్తిశిక్షణనివ్వడంకోసమూ ఎంతెంతో ధనం వ్యయపరిచారు. ఈవాళ వారిని అమెరికాకు పంపిస్తున్నారు.

నేటి అగ్రశ్రేణి నిపుణుల వేట

అగ్రశ్రేణి నిపుణుల సంఖ్య తమ దేశంలో నికరంగా తగ్గిపోతూండడం చూసి అనేక దేశాలు ఆందోళన పడుతున్నాయి. 1966 లో కెనడా నుండి అమెరికాకు 3 703 మంది ప్రత్యేక నిపుణులు తరలిపోయారు. మరే యూరపు దేశంకన్న ఇంగ్లాండునుంచి ఎక్కువమంది ఈ విధంగా వెళ్ళిపోతున్నారు. 1965 లో 28,800 మంది నిపుణులు ఇంగ్లండు వదిలిపోయారు. 1966 లో నష్టాలు ఇంకా ఎక్కువగావున్నాయి రవాణా విమానాల రూపకల్పనలో నిపుణులు ముఖ్యంగా వెళ్ళిపోయారు. ఈ పనిలోవున్న శాస్త్రవేత్తలూ, ఇంజనీర్లూ 1300 మంది ఇంగ్లండు వదలడమో విదేశ కంపెనీలలో చేరడమో చేశారు. ఆ విధంగా బ్రిటిష్ దీవులలో నెలకొల్పబడిన అమెరికనుల 'బెల్ ఎయిరో సిస్టమ్సు కంపెనీ' ఆయుగురు పరిశోధకులను బ్రిటిష్ హూవర్ క్రాఫ్ట్ డెవలప్మెంట్ కంపెనీనుంచి లాగివేసింది. ఈ రెండు కంపెనీలూ ముఖాముఖి పోటీ సాగిస్తున్నాయి.

ఈవేళ అమెరికాలో 20 వేలమంది విదేశీ డాక్టర్లు పనిచేస్తున్నారు. పతియేటా అమెరికన్ హాస్పిటళ్ళకు 14 వేలమంది కొత్త డాక్టర్లు కావాలి. అయితే దేశంలోని వైద్య కళాశాలలు ఏటా ఏడువేలమందినే తయారు చేయగలవు.

యునెస్కో ఇచ్చిన సమాచారం ప్రకారం 1949-61 మధ్య అమెరికాకు వివిధ దేశాల నుంచి 44,000 మంది ప్రత్యేక శిక్షణ పొందినవారు వచ్చారు. వారిలో 33 600 మంది ఇంజనీర్లు, 6,120 మంది రసాయనిక శాస్త్ర నిపుణులు, 1,659 మంది వ్యవసాయ నిపుణులు, 1,096 మంది భౌతిక శాస్త్రవేత్తలు, ఉజ్జాయింపు లెక్కల ప్రకారం ఏటా అమెరికాకు కావలసిన ప్రకృతి శాస్త్రవేత్తలూ, ఇంజనీర్లలో 9-10 శాతంవరకూ విదేశాలనుంచే వస్తున్నారు.

1961 కి పూర్వం నోబుల్ బహుమతులు పొందిన 40 మంది అమెరికను పదార్థ విజ్ఞాన, రసాయన శాస్త్రవేత్తలలో 15 మంది అమెరికాలో పుట్టినవారుకాదు. అంటే 37.5 శాతం మంది అన్నమాట. అమెరికాలోని నేషనల్ విజ్ఞానశాస్త్ర పరిషత్తులోని సభ్యుల సంఖ్య 631 వారిలో 17.3 శాతం లేక 109 మంది విదేశాలలో పుట్టి పెరిగినవారే. వీరుగాక మరో 42 మంది అకాడమీ సభ్యులు అమెరికాలో పుట్టలేదు అమెరికను కళాశాలల్లో చదువుకున్నారు అంతే. అంటే ఇవో 7 శాతం. మొత్తం అకాడమీ సభ్యుల్లో 24.3 శాతం మంది అమెరికా వారు కానే కాదు.

(. పి. ఎన్.)

విశాలాంధ్ర

అమెరికాలో హింసాకాండ!

ప్రభుత్వకమిషన్ నివేదించిన కఠోర సత్యాలు!!

శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావు

అమెరికా సంయుక్త రాష్ట్రాలు ప్రపంచమంతటిలోకి భాగ్యవంతమైన దేశంగా సర్వులచే గుర్తించబడుతున్నది ఒక వైపున కోటీశ్వరుల ఆకాశహర్మ్యాలు, రెండో వైపున మురికిపేటలు నైజం. అమెరికన్ నగరాలకు విశేష ప్రాముఖ్యతనే చేకూర్చుతున్నాయి. జాతి వివక్షత, రంగు విభేదం కోట్లాది నీగ్రో జనాభాకు ఎలాంటి పౌర హక్కులు లేకపోవడం కూడ అమెరికన్ సమాజానికి అపఖ్యాతినే సమకూర్చుతున్నాయి.

అధ్యక్షుడు కెనడీ నీగ్రో నాయకుడు లూథర్ కింగ్, డెమాక్రటిక్ పార్టీ అభ్యర్థి రాబర్ట్ కెనడీ హత్యలు, నీగ్రో ప్రజలపై నిత్యం సాగుతుండే హింసాకాండలు ప్రజాస్వామ్యవాదులందరిలో కల్లోలం కలిగించాయి. పెట్టుబడిదారీ శిబిరానికి మొనగాడుగానూ, బూర్జువా ప్రజాస్వామ్యానికి పరాకాష్ఠగానూ అమెరికాను ఒకపుడు పెట్టుబడిదారీ రాజకీయవేత్తలు తాత్వికులు ఆర్థికవేత్తలు కీర్తించేవారు. హిరోషిమా, నాగాసాకి జపాన్ నగరాలపై అణు మారణాయుధాలను ప్రయోగించినప్పటినుండి మూడో ప్రపంచ యుద్ధానికి సన్నాహాల ఫలితంగా అమెరికాపై వున్న భ్రమలు క్రమక్రమంగా పటాపంచలవుతూ వచ్చాయి. పైన ఉదహరించిన హత్యల అనంతరం అధ్యక్షుడు జాన్సన్ తమ దేశంలోని హింసాకాండకు కారణాలను నివారణోపాయాలను సూచించేందుకు జాతీయ కమిషన్‌ను నియమించక తప్పలేదు.

మిల్టన్ ఐసెన్‌హోవర్ అధ్వర్యాన ఈ కమిషన్ దీర్ఘ పరిశీలనానంతరం అమెరికన్ ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించింది. సామూహిక దౌర్జన్యకాండకు ప్రపంచంలోని 114 దేశాలలో అమెరికా 24 వ స్థానాన్ని ఆక్రమించుతోందనీ, వ్యక్తిగత హింసాకాండకు ఆరవ స్థానంలో వుందనీ అంచనా వేసింది.

ఖూనీలు : మానభంగాలు :

1967సంవత్సరంలో అమెరికాలో12 వేలకు పైగా ఖూనీలు జరిగాయి. 2 లక్షల 53 వేల మందిపై దౌర్జన్యాలుజరిగాయి, 27వేలమందికి పైగా బలవంతపు మానభంగాలు, 2 లక్షలకు పైగా దోపిడీలు జరిగాయి.

ఇతర పారిశ్రామిక దేశాలతో పోల్చితే అమెరికాలో తలసరిగా సగటు నేరాలసంఖ్య చాల హెచ్చుగా వుంది. ఉదాహరణకు న్యూయార్కు నగరంలోని పారిశ్రామిక ప్రాంతమైన మాన్‌హట్టన్‌దీవి జనాభా 17 లక్షలు మాత్రమే, కాని దాదాపు 5 కోట్ల జనాభావున్న ఇంగ్లాండు వేల్సులలోకన్నా హెచ్చు ఖూనీలు మాన్‌హట్టన్ దీవిలోనే జరుగుతున్నాయి. ఐనప్పటికీ అమెరికాలో హెచ్చు నేరాలు జరిగే ప్రాంతాల్లో ఒకటిగా న్యూయార్కునగరం పరిగణించబడటంలేదు.

ఐతే మిల్టన్ కమిషన్ అమెరికా జనాభాలో నూటికి 99 మంది హింసాకాండలో పాల్గొనడం లేదని సంతృప్తి వెల్లడించింది. కాని హింసాకాండవల్ల అనేకమంది భయభీతులౌతున్నారు. అనేక వేలమంది పౌరులు భయకారణంగా నివాసాలను మార్చుకుంటున్నారు. ఆత్మరక్షణకు ఆయుధాలను అనేకమంది కొంటున్నారని కమిషన్ లెక్క లిచ్చింది.

ఆయుధాల అమ్మకం

1963 లో తుపాకులు పిస్తల్సు 27 లక్షలు అమ్మకమయ్యాయి. 1968 మొదటి ఆరునెలలలోనే ఆయుధాల అమ్మకం 60 లక్షలను మించింది.

ఈమధ్య జరిగిన సర్వే అంచనాల ప్రకారం చికాగో నగరం నీగ్రోపేటల్లో నివశించే వారిలో ప్రతి 77 మందిలో ఒకరిని ప్రాణాపాయ ప్రమాదం ఎదుర్కొంటున్నది. మధ్యతరగతి తెల్లవాళ్ళలో 2 వేల మందిలో ఒకరికి ఈ ప్రమాదముంది. ధనిక మధ్య వర్గాలలో 10 వేల మందిలో ఒకరిని మాత్రమే ఈ ప్రమాద మెదుర్కొంటున్నది. ఐతే ఆర్థిక అవకాశముందిగాన వీరిలో చాలమంది నగరాలనుంచి తమ నివాసాలను శివారు ప్రాంతాలకు మార్చుకుంటున్నారు.

యువనేరస్థుల పెరుగుదల

1960 నుంచి యువకుల్లో దౌర్జన్యకాండ పెరిగిందట. జనాభాలో [illegible] 22 శాతమే వున్నప్పటికీ, దోపిడీల్లో పాల్గొన్నందుకు అరెస్టయిన వారిలో 25 యేళ్ళలోపు యువకులు 73 శాతమున్నారు. 21 ఏళ్ళలోపు యువకులు 54 శాతమున్నారు. మానభంగాల కేసుల్లో 64 శాతం యువకులే పాత్రదారులుగా వున్నారు. ఖూనీ కేసుల్లో 37 శాతం యువకులే ముద్దాయిలుగా వున్నారు.

అమెరికా రాజధాని వాషింగ్టన్‌కు "నేరాలకు రాజధాని" అన్న అపఖ్యాతి వుంది. 1967 లో 29 దోపిడీలు జరిగాయి. 1968 ఒక వారంలోనే 11 దోపిడీలు, ఒకేరోజున 4 దోపిడీలు జరియగాయట !

సామాజిక అన్యాయాలు దారిద్రికకారణాలు కూడా ఈదౌర్జన్యకాండ పెరుగులతో సంబంధముంది సక్రమాందోళన ద్వారా తమకు న్యాయం జరుగుతుందనే నమ్మకం నశించినందునే నేరాలసంఖ్య పెరుగుతున్నదని కమిషన్ అభిప్రాయ పడింది. ఆశించిన సామాజిక మార్పు రానందున నేరాల సంఖ్య పెరుగుతున్నది. మార్పు కొరకు కృషిచేసే వారిపై కేంద్రీకరించి ప్రతీఘాతకులహింసాకాండ జరుగుతున్నదని కూడకమిషన్‌నివేదిక వెల్లడించింది.

బాలట్ ద్వారా సమాజాన్ని మార్చుకో వచ్చనీ, తమకు జరిగే అన్యాయాన్ని తొలగించుకోవచ్చనే విశ్వాసం పెరగాలనీ, సక్రమాందోళనలకే పరిమితమైనపుడే నేరాల సంఖ్య తగ్గుతుందని కమిషన్ నివేదించింది. అంతేకాదు. దౌర్జన్యకాండ ద్వారా లక్ష్యం సాధించాలనే ప్రయత్నం నేరమైనట్లు గావే శాంతియుత శాసనోల్లంఘనం కూడ నేరంగానే పరిగణించాలని కూడ కమిషన్ నివేదించింది.

నిక్సన్ దుష్టపథకంలో భాగమా ?

ఒకవైపున మురికిగూడాలలో నివసించే నీగ్రోలకు ప్రాణాపాయ ప్రమాదం హెచ్చుగా వుందని కమిషన్‌లెక్కలే నిరూపించుతున్నవి. పౌరహక్కుల కొరకు శాంతియుత పద్ధతులతో శాసనోల్లంఘనం జరుపుతున్న నీగ్రో ఉద్యమాన్ని సైతం కింగ్‌క్లక్స్‌క్లాన్ వంటిదుండగుల హింసాకాండ, దోపిడీలతో నీగ్రోలశాసనోల్లంఘనోద్యమాన్ని సరిపోల్చటమే ఉద్ద పొరపాటు. అమెరికన్ పాలకవర్గ ధోరణినే మిల్టన్ కమిషన్ నివేదిక సమర్థించుకున్న దనడానికి ఇదొకప్రత్యక్ష నిదర్శనమనవచ్చు.

ఎన్నికల వాగ్దానాలలోనేరాలను అణచివేస్తాననీ, లా అండ్ ఆర్డర్ కాపాడుతాననీ కొత్త అధ్యక్షుడు ప్రగల్భాలు చెప్పుతున్నాడు. అతడనుసరించే సమాజిక-రాజకీయ దృక్పథాన్ని అనుసరించి, నీగ్రో పౌరహక్కుల ఉద్యమంపై అదొక సవాలుగా అభ్యుదయ పరులంతా భావించారు.

బహుశఃమిల్టన్, ఐసెన్‌హోవర్‌కమిషన్ సమర్పించిన నివేదిక స్వరూపంకూడ అందుకనుగుణంగానే వుందనియే ఎంచాల్సి వుంటుంది.

రాకెట్ల రక్షణ తతంగం ?

ఖండాంతర రాకెట్లద్వారా వదిలే అణు హైడ్రోజన్ మారణాయుధాల నుండి తమ దేశాన్ని రక్షించుకొనేందుకు వేలకోట్ల డాలర్లను ఖర్చుచేయాలని అమెరికన్ సేనాధిపతులు పథకాన్ని తయారు చేశారు. జాన్సన్ ప్రభుత్వంలో రక్షణ మంత్రిగా మెక్‌నమారా వున్నప్పుడు అణురాకెట్ల నుండి రక్షణకు యిది వినియోగపడదనీ, వృథా ఖర్చు చేసేకంటే ఇలాంటి ఆయుధపోటీని నివారించేందుకూ సోవియట్‌తో ఒప్పందానికి రావడం సముచితమనీ మరోవాదన వచ్చింది. తాత్కాలికంగా రాకెట్ల రక్షణ పథకాన్ని వాయిదా వేయడం జరిగింది.

నిక్సన్ ప్రభుత్వంలో రక్షణ మంత్రి మెల్విన్‌లైర్డ్ సరికొత్తవాదన ప్రారంభించారు. చైనా ప్రభుత్వం అణుహైడ్రోజన్ బాంబులను పేల్చడమేగాక, రాకెట్లను కూడ తయారుచేస్తున్నందున 1970 నాటికి చైనా వల్ల రాకెట్ల యుద్ధప్రమాదం రాబోతున్నదట ! అందుచేత వాటినుండి రక్షణకు "సెంటినల్ పథకం" అని పిలువబడే రాకెట్ రక్షణలను 600 కోట్ల డాలర్ల ఖర్చుతో నిర్మించాలంటున్నారు.

సోవియట్ వద్ద అత్యంత సమర్థవంతమూ, నైపుణ్యమూ కలిగిన ఖండాంతర రాకెట్లు సంచయమున్నదట: అమెరికన్ సేనానులు తయారు చేసిన "సెంటినల్ పథకం" సోవియట్ రాకెట్ల దాడినుండి రక్షణకు ఎలాగూ పనికిరావట. అందుచేత చైనా రాకెట్లనుండి రక్షణకొరకు పరిమితలక్ష్యంతో "సెంటినల్ పథకాన్ని" అమలు జరపాలని నిక్సన్ యుద్ధమంత్రి వాదించుతున్నాడు. దీని విషయమై అమెరికా సెనెట్‌లో జార్జి మెక్‌గవరన్ ఆందోళన ప్రారంభించారు.

'సెంటినల్' రక్షణకేంద్రాలను నిర్మించాలన్న బెయిన్ బ్రిడ్జి దీవులోని పౌరులు యిందుకు తీవ్రఅసమ్మతి తెల్పుతూ అధ్యక్షునివద్దకు [illegible] రాయబారం పంపారు. చికాగో నగరం మున్సిపల్ కౌన్సిల్ కూడా యిందుకుఅసమ్మతి తెలిపింది అణుయుద్ధ [illegible] ప్రయత్నిం

(మిగతా 8 వ పేజీలో)

వచ్చే వారం

గుత్త పెట్టుబడి దారులైన
బిర్లాగ్రూపు టాటా గ్రూపును
ఏ విధంగా దిగ ద్రొక్కింది ?
– ప్రత్యేక వ్యాసం

ట్రాన్సిస్టర్లకు పోటీగా తయారవుతూన్న ఫోటానులు

భవిష్యత్తును గురించి, అందులో ప్రత్యేకించి, త్వరితగతిని పురోగమిస్తున్న స్వయం చాలకయంత్ర శాస్త్రరంగంలాంటి వాటిభవిష్యత్తును గురించి జోస్యం చెప్పడం చాలాకష్టం. ఇటీవలనే అభివృద్ధిచెంద నారంభించిన యీ శాస్త్రం చాలా ఆశ్చర్యకరమైన విషయాలను బైటపెట్టవచ్చు. కాని ఒకటి మాత్రం గట్టిగా చెప్పవచ్చు. 20 వ శతాబ్దాంతానికినేటి స్వయంచాలక యంత్రాలు మ్యూజియంలలో మాత్రమే ప్రదర్శించబడుతూ వుంటాయి. ఇవాన్ పొల్జునోవ్, జేమ్స్‌వాట్ ప్రభృతులు రూపొందించిన మొట్టమొదటి ఆవిరియంత్రాల వరసను అవి వుంటాయి.

మానవుని అజ్ఞలను మేధస్సును శిరసా వహించి పనిచేసే యంత్రాలు మొత్తం పరిశ్రమలనే కంట్రోలుచేస్తూ వుంటాయి అవి నమ్మకమైన కమ్యూనికేషను మార్గాల ద్వారా సార్వజనిక "యంత్ర భాషలో" ఒక దానితో ఒకటి మాట్లాడుకుంటూ వుంటాయి.

యెవ్‌గెని స్తెఫని

(డి. ఎస్సి. టెక్స్)

భవిష్యత్తులో స్వయంచాలక యంత్రాలు, ఉత్పత్తి క్రమాలతో మరింత సన్నిహిత సంబంధాలను ఏర్పర్చుకుంటాయి. పరిశ్రమలలో నిపుణ ఉష్ణోగ్రతలు, ఒత్తిడి శక్తులూ వేగాలు. ఉత్పత్తులు క్రమంగా అధికమవుతున్నాయి ఇలాంటి ఉత్పాదక సౌకర్యాలను కంట్రోలు చేయడానికి యింకా ఎక్కువ శక్తివంతమైన జటిలమైన లెక్కలుకట్టే సాధనాలు అవసరమవుతాయి. అనేక మూలపదార్థాలు,పరికరాలుగల ఎలక్ట్రానిక్ గణక యంత్రాలు నేటికంటే ఎక్కువ అవసరమవుతాయి.

మానవుని. యితర జంతువుల నాడీమండలాలను గురించీ,మెదడులను గురించీ సంపూర్ణంగా పరిశీలించే సమస్య నేడు చాలామంది శాస్త్రజ్ఞుల దృష్టిని ఆకర్షిస్తోంది, ఇది ఒక్క వైద్యశాస్త్ర విషయంలోనే కాదు.ఈ సమస్యా పరిష్కారం వైద్య శాస్త్రంలోనూ, స్వయం చాలక యంత్ర శాస్త్రంలోనూ అపారమైన గుణాత్మక పురోగమనానికి అవకాశాన్ని కలిగిస్తుంది.

ఒక జంతువు సెంటీ మీటరు మెదడులో దాదాపు 10 మిలియన్ల నాడీ కణాలుంటాయని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు కాని ట్రాన్సిస్టర్లలో పని చేసే ఆధునిక ఎలక్ట్రానిక్ గణక యంత్రంలో ఒక్కొక్క మూల పదార్థం అంతే స్థలాన్ని ఆక్రమిస్తుంది. మనిషి మెదడులో వున్నన్ని మూల పదార్థాలు గల ఒక సెమి కండక్టర్ గణక యంత్రాన్ని నిర్మించాలంటే అది నేడు ఆకాశాన్నంటే ఎత్తయిన భవనం అంత అవుతుంది. దానికి కావలసిన విద్యుచ్ఛక్తిని సప్లయి చేయడానికి ఒక బ్రహ్మాండమైన జలవిద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అయ్యేటంత విద్యుచ్ఛక్తి అవసరమవుతుంది.

ఈ యంత్రాలు నమ్మకంగానూ. లోప రహితంగానూ పనిచేసేటట్లు చూడడం ఎలాగ? సూక్ష్మరూపంలో వుండి ఎంతో నమ్మకంగా పనిచేసే మూల పదార్థాలను సృష్టించడమంటే, వాటిని రకరకాల రిజర్వు సాధనాలలోనూ యితర అవరోధాలనుండి జోక్యాలనుండి సంకేతాలను కాపాడటంలోనూ, నమ్మకంగా పనిచేయవలసిన ఇతర పరికరాలలోనూ వాటిని ఎక్కువగా ఉపయోగించడానికి అవకాశం కలిగి వుండట మన్నమాట.

కొత్త పద్ధతులు

మనిషియొక్క నాడీ మండలంలో ప్రతి గంటకూ దాదాపు 1 వెయ్యి నాడీ కణాలు చనిపోతూ వుంటాయని శాస్త్రజ్ఞులు నిర్ధారణ చేశారు. అంటే సంవత్సరానికి 8 మిలియన్ల నాడీ కణాలు చనిపోతూ వుంటాయన్నమాట. నూరేళ్ళు బ్రతికే మనిషి సుమారు 1000 మిలియన్ల నాడీ కణాలను నష్టపోతాడు. అయినప్పటికీ ఆరోగ్యవంతుడైన మనిషి మెదడూ నాడీ మండలమూ అతని జీవితాంతమూ మామూలుగా పనిచేస్తూనే వుంటాయి. ఆధునిక ట్రాన్సిస్టరులోని మూలపదార్థాలు అంతకంటె ఎక్కువకాలమే పనిచేస్తాయి. అయితే వాటికిస్థిరత్వమూ, తమ "నాడీ కణాలను" స్వయంగా మరమ్మత్తు చేసుకునే సామర్థ్యమూ వుండదు. అందుచేత గణక యంత్రాల రూపకల్పన వేత్తలు యీ సమస్యను పరిష్కరించాలని కలలు గంటున్నారు.

గణక యంత్రాలు మూడవతరం అవతరించే ప్రారంభ దశలో మనమిప్పుడు వున్నాము. 1950 దశకంలో సెమీ-కండక్టర్లు, ఎలెక్ట్రానిక్ ట్యూబులను ఓడించి నట్లే సెమికండెక్టర్ల స్థానే ఘనరూప పరిపూర్ణ సర్క్యూట్లువస్తాయి. నేటి ఆధునిక ఎలక్ట్రానిక్ గణక యంత్రాలు విడి విడి మూల పదార్థాలతో కూర్చబడుతున్నాయి, దీనిలో సోల్డరింగు అక్కడికక్కడే వెల్డింగు చేయడం విరివిగా ఉపయోగింప బడుతోంది. ఇలాంటి పద్ధతిలో కొన్ని క్రమవిధానాలను స్వయంచాలకం చేయడం అసాధ్యం. అంతేగాక, ఆ పద్ధతి అలాంటి యంత్రాలను మరింత నమ్మకంగా పనిచేసేవిగా తయారు చేయడానికీ, వాటి సైజులను తగ్గించడానికీ ఒక ఆటంకంగా వుంటుంది. నేడు మూల పదార్థాలను తయారు చేయడం, పెద్ద సంఖ్యలలో వాటిని కూర్చడంలో కొత్త పద్ధతులు కనిపెట్టబడి ప్రవేశ పెట్టబడుతున్నాయి.

క్రియోట్రాన్స్ అనబడే మూల పదార్థాలు —పరమ పూర్ణాంశపు (— 273 సెంటిగ్రేడు డిగ్రీల) ఉష్ణోగ్రతకు దగ్గరలో వుండే ఉష్ణోగ్రతలకు సంబంధించిన భౌతిక సూత్రాలనుపయోగించే ప్రాతిపదికపై అవి పని చేస్తాయి. — ఎంతో ఆశాజనకంగా వున్నాయి. భూమి మీద కంటే, రోదశిలో అలాంటి తక్కువ ఉష్ణోగ్రతలను సృష్టించడం చాలా తేలిక. అందుచేత సుదూర అంతర్ గ్రహ యాత్రలలో రోదసీ యాత్రికులకు క్రియోట్రాన్స్ గణక యంత్రాలు అత్యంత నమ్మకమైనవిగా వుంటాయి

అంకెల సంబంధమైన గణక యంత్రాల సాధనాలను నిర్మించడానికి శాస్త్రజ్ఞులు యిప్పుడు కొత్త సూత్రాలను కనిపెట్టారు. స్వతంత్ర మార్గాలలో పయనించే ఎలెక్ట్రిక్ సంకేతాలు పరస్పర అడ్డంకులను కలుగజేయవచ్చు. ఆ విధంగా ఆ ఎలెక్ట్రానిక్ గణక యంత్రం నమ్మకంగా పనిచేయక పోవచ్చు. అంతుచేత యీ యంత్రాలలో తేలికరేణువు అయిన ఫోటాన్‌చే పనిచేయిస్తే ఎలావుంటుంది?

ఎలెక్ట్రాన్ తేజో శాస్త్రం

సాంకేతిక శాస్త్రంలో ఇటీవలనే అభివృద్ధి చేయబడిన శాఖ అయిన ఎలెక్ట్రాన్ తేజో శాస్త్రం చాలా మంది నిపుణుల దృష్టిని ఆకర్షించింది. విద్యుత్ సంకేతాలను కాంతిసంకేతాలుగానూ, కాంతి సాంకేతాలను విద్యుత్ సంకేతాలుగానూ మార్చగల కాంతి రేడియేటర్లు ఫోటోరిసీవర్లు అనే సూక్ష్మ సాధనాలు యిప్పుడు అవతరించాయి. ఇవి గణక యంత్రాలకు అంత ఉపయోగకరమైనవిగా కనిపించలేదు. విషయమేమిటంటే కాంతి తిన్నగా సరళ రేఖా మార్గంలోనే వ్యాపిస్తుంది. అందువల్ల ఫోటోన్ సాధనాలు చాలా పెద్దవిగా వుంటాయి. ఈ సందర్భంలో సన్నని గాజు ధారాలు లేక పోలీమిర్‌తో చేసిన తేజోవాహక నూలుపోగులు మనకు వాటంగా వుంటాయి. వాటిని తక్కువ స్థలములో ఒత్తయిన సర్కిల్సుగా వంచవచ్చు. ఫోటానులు వాటిగుండా స్వేచ్ఛగా పరుగెడతాయి. తేజో ఎలెక్ట్రానిక్ మూలపదార్థాలు అత్యంత చౌక అవుతాయని రుజువైంది. ముఖ్యంగా అవి, చాలా తక్కువ శక్తిని హరిస్తాయి. ఫోటాన్ గణక యంత్రాలలో క్వాంటమ్ ఎలెక్ట్రానిక్ సాధనాలైన లాసర్లు ఉపయోగకరంగా వుంటాయి. సెమికండక్టర్ మూలపదార్థాలతో చేసిన గణక యంత్రాల కంటే లాసర్లతో చేసిన అంకెల గణక యంత్రాలు తమ పనిని అతిత్వరగా చేస్తాయి.

"సోవియట్ - భారత మైత్రి డయిరీ 1968"

—ఒక పరిశీలన

పై పేరుతో దాదాపు 130 పుటల పుస్తకాన్ని యిటీవలనే, ఢిల్లీలోని సోవియట రాయబార కార్యాలయంవారి సమాచార శాఖ తెలుగులో ప్రకటించారు. చదువడానికి ప్రచురణ ఎంతో బాగున్నది. అధికార, అనధికార పరిధులలో మన రెండు దేశాల మధ్య నానాటికీ అభివృద్ధి చెందుతున్న మైత్రి, సహకారాలు గడచిన సంవత్సరంలో ఏయే ప్రత్యేక రూపాలలో, ఏ యే ప్రత్యేక లక్షణాలతో రూపొందినదీ చిత్రించడానికి యీ పుస్తకం మెచ్చదగిన కృషి జరిపిందని చెప్పాలి. ప్రచురణ కర్తలను యిందుకు అభినందించాలి.

"1968 వ సంవత్సరంలో, సోవియట్ భారతమైత్రి, సహకారాల్లో అనేకరంగాల్లో గుణాత్మకమైన" నూతనపరిణామాలు జరిగాయి, అనిసూత్రీకరించడానికి యీ ప్రచురణలో ఎన్నోవివరాలు యిచ్చారు.

మచ్చుకు:

సోవియట్ నుండి 60 ప్రతినిధివర్గాలు మనదేశంవచ్చాయి. ఇచటి నుండి అచటికి 25 ప్రతినిధివర్గాలు వెళ్ళాయి

సోవియట్ ప్రధాని కొసిగిన్ రెండుమార్లు మనదేశంవచ్చారు. రాష్ట్రపతి జాకిర్‌హుసేన్ అచటికొకసారి వెళ్ళారు. అదేవిధంగా దేశ రక్షణ, వాణిజ్యం, ప్లానింగ్ వంటి ముఖ్య రంగాలలో అత్యంత ఉన్నతస్థాయిలో రాకపోకలు, చర్చలుజరిగాయి.

మొట్టమొదటిసారిగా, సమిష్టిగా పరిశోధనలు సాగించేందుకు రెండుదేశాల శాస్త్రవేత్తలతో సంయుక్త కమిటీని ఏర్పాటు చేశారు.

భారత వ్యవసాయానికి యితోధికంగా లాభించేందుకు 15 విత్తనాల క్షేత్రాలు సోవియట్ నుంచి లభించాయి. (వీటిలో 5 ఉచితంగా) పైపెచ్చు 4 కోట్ల రూపాయలకు పైగా విలువగల 6500 ట్రాక్టర్ల సరఫరాకు ఒప్పందం జరిగింది. (అంతటి పెద్ద ఒప్పందం ట్రాక్టర్ల విషయంలో చాలా అరుదు, "పరిమాణం దృష్ట్యానే కాకుండా, గుణం రీత్యాకూడా అతి ముఖ్యమైన పరిణామం వాణిజ్య రంగంలో జరిగింది." దీర్ఘకాల ప్రాముఖ్యతగల ఒప్పందాలెన్నో ఈ రంగంలో జరిగాయి.

...1969 లో వాణిజ్యం 1968 లో కన్న 20 శాతం ఎక్కువౌతుంది.

— భారత్‌లో నానాటికీ అభివృద్ధి చెందుతున్న లోహకారక, యంత్రనిర్మాణ పరిశ్రమలలో ఉత్పత్తి అయ్యే సరుకులకు పెద్ద ఎత్తున సోవియట్‌లో మార్కెట్ ఏర్పడింది. (6 లక్షల టన్నుల ఉక్కు సామగ్రి, వేల కొలది రైల్వేవాగన్లు 1972-73 వరకూ సరఫరా).

ఇంతేకాదు. సోవియట్ సహకారంతో నెలకొల్పబడే భారత పరిశ్రమలు, ప్రాజెక్టులు సమర్థతతో పని చేయడం, వాటిని సక్రమంగా, సంపూర్ణంగావినియోగించుకోవడం, అనే ఎంతో ముఖ్యసమస్యల పరిష్కారానికై అత్యంత ఉన్నతస్థాయిలో, ముఖ్యంగా స్కాచ్‌కోవ్ పర్యటన సందర్భంలో గుర్తింపుకు తేవడం జరిగింది.

ప్రభుత్వ స్థాయిలో రెండుదేశాల మధ్య సాంస్కృతిక ఒప్పందం ప్రాతిపదికగా జరిగే ఆదాన-ప్రదాన కార్యక్రమాలను గురించి యీ ప్రచురణలో ఆసక్తిదాయకమైన వివరాలున్నాయి.

ఇంచుమించు 500 మంది యిందు పాల్గొన్నారు,

వీరిలో దాదాపు230. మంది విద్యావేత్తలు
110. మందిసాంస్కృతికవేత్తలు
70. మందివైజ్ఞానికవేత్తలు
50. మందిక్రీడాకారులు
20 మ. దినపత్రిక, రేడియో టెలివిజన్ రంగాలకు సంబంధించినవారు
15, మంది ఆరోగ్య రంగానికి చెందినవారు.

అనధికార స్థాయిలో, ముఖ్యంగా యిక్కడ ఇస్కస్ సోవియట్‌లోని సోదర సంస్థ సిర్స్ యీ రెంటి అధ్వర్యాన జరిగే సాంస్కృతిక కార్యక్రమాలను గూర్చికూడా కొన్ని ఆసక్తికర విషయాలను వివరించారు. (ఉదా: తుర్క్‌మెన్ సోవియట్ రిపబ్లిక్కులో తమిళ సాంస్కృతికోత్సవాలు : కజక్‌స్థాన్ లో (భారతీయ సాంస్కృతి కోత్సవాలు)

అయితే. యీ సందర్భంగా కొట్టొచ్చినట్లు కన్పడే లోపాలుకూడా తక్కువేమీకాదు: మచ్చుకు - కొన్నిమాత్రం.

... గోర్కీ శత జయంత్యుత్సవ సందర్భంగా దేశ వ్యాప్తంగా యిస్కస్ జరిపిన వివిధ కార్యక్రమాలను గురించి చాల పేలవంగా చిత్రించారు. ఇస్కస్ అభ్యర్థనపై, భారత ప్రభుత్వం గోర్కీ తపాలా బిళ్ళను (2 కోట్ల తపాలా బిళ్ళలను) ప్రత్యేకంగా జారీచేసిందన్నివిషయం ఉదహరించనే లేదు. (అసలు) సోషలిస్టేతర దేశాలలో ఎన్నింటిలో అలాంటిప్రత్యేక గోర్కీ తపాలా బిళ్ళలు వచ్చాయో ఎవరైనా అందనావేస్తే ఎంతన్నా చక్కగా ఉంటుంది!

ఇస్కస్ కార్యక్రమాలు కేవలం పెద్దపట్టణాలు అందులోనూఢిల్లీ, కలకత్తా,బొంబాయి మద్రాసు నగరాలకే పరిమితమైనవా అన్నట్లు వార్తలున్నాయి. దాదాపు 50 ప్రాథమికశాఖలలో, తరచు కార్యక్రమాలు ఏర్పరుస్తూ మన దేశంలోని రాష్ట్రశాఖ అగ్రశేణిలో నున్నదని ఎందరో ప్రశంసిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఇస్కస్ కార్యకలాపాలు మచ్చుకు ఒక్కటైనాయీ ప్రచురణలో పేర్కొనబడలేదంటే, అత్యంత విచారకరంకూడా. కనీసం హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, తెనాలి, నెల్లూరు, రాజమండ్రి, ఏలూరు, తిరుపతి, వరంగల్, భువనగిరి - వీటిలో ఏ ఒక్క కార్యక్రమమైనా ఉదహరించబడలేదు). రాష్ట్ర యిస్కస్ కార్యదర్శి సోవియట్ పర్యటనగాని, రాష్ట్ర మహాసభగాని, ఆర్మీనియా ప్రతినిధివర్గానికి మన రాష్ట్రప్రజలు యిచ్చిన ఘనస్వాగతాన్నిగురించి గాని, అలాగే ఆర్మేనియాలో మన ప్రతినిధి వర్గానికి లభించిన ఘన స్వాగతాన్ని గురించి గాని, మన యిస్కస్‌కూ, ఆర్మేనియాలో సోదర సంఘానికి మధ్య ఏర్పడిన మొట్టమొదటి సాంస్కృతిక ఒప్పందం గురించిగాని మచ్చుకు మాటకైనా యీ డయిరీలో స్థానం దొరకలేదు!!

అఖిలభారత యిస్కస్ 8 వ మహాసభను గురించి మాత్రం "కట్టె,కొట్టె,తెచ్చె" అన్నట్లు ముక్తసరిగా, దాదాపు 30 లైన్లలో ముగించారు (పేజి 19 20). బొంబాయిలో జరిగిన "సోవియట్ మహిళ" పాఠకుల సమావేశం గురించి దాదాపు 20 లైన్లు వేశారన్న మాట ఈ సందర్భంలో గుర్తుంచుకోవాలి! (పేజి 103-104). మూడురోజులపాటు, లక్షలాది ప్రజలు, విసుగు విరామం లేకుండా కార్యక్రమాలన్నిటిలో పాల్గొని, దేశమంతా పతాకశీర్షికలతో ప్రకటించబడి. శ్రీ కె. పి. ఎస్. మీనన్‌వంటి ప్రముఖుల అంచనాలో "భారత్-సోవియట్ సంబంధాలలోనే యిదొక క్రొత్త మైలురాయి" అన్న ప్రశంసలందుకొన్న ఈ మహాసభలగూర్చి ఈ ప్రచురణలో కనీసం ఒక్క ఫొటోయైనా నోచుకోలేదు! (పుస్తకంలో మొత్తంమీద 20 ఫోటోలున్నాయి!) కనీసం సోవియట్ ప్రధాని కొసిగిన్ ప్రత్యేకంగా యీ మహాసభలకు సందేశాన్ని, బహుమతులను పంపారన్న మాట కూడా లేనేలేదు !!

"గుణాత్మకమైన నూతన పరిణామాల"ను గురించి సూత్రీకరించిన ఉపోద్ఘాతంలో సైతం యిస్కస్ మహాసభను గురించిగాని ఇస్కస్ పాత్రను గురించిగాని మచ్చుకైనా ఒక ముక్కైనాలేదు.

ఇలాంటి తీవ్రమైన లోపాలు ముమ్ముందు రాకుండా. యిస్కస్ వంటి ప్రజా సంస్థలు దేశ వ్యాప్తంగా చేసే కృషిని తమ ప్రచురణలలో సక్రమంగా ప్రతిఫలించే జాగ్రత్తలను సోవియట్ సమాచార శాఖవారు తీసుకోగలరని ఆశిద్దాం. ఏదిఏమైనా, మొత్తంమీద చూస్తే, "సోవియట్-భారత మైత్రి డయిరీ 1968" మనరెండుదేశాల మైత్రిని కాంక్షించే వారందరూ. ముఖ్యంగా ప్రతి యిస్కస్ కార్యకర్త చదువదగిన, అధ్యయనం చేయవలసిన పుస్తకం అని చెప్పాలి-సందేహం లేదు.

- కొట్టగడ్డ గంగయ్య,

(కార్యదర్శి, ఇస్కస్ జాతీయ సమితి.)

తారాబలం - చంద్రబలం!!

ఆంధ్ర-తెలంగాణా తగవులు తారాస్థాయిలో నడుస్తున్నాయి, విజయవాడకు రైళ్ళలో శరణార్థులు వచ్చి పడుతున్నారు, కట్టు గుడ్డలతో లేచి వస్తున్నారు. అంత విషాదంలోనూ నవ్వు పుట్టించే ఘట్టం. స్టేషన్‌లో దిగిన శరణార్థి చేతిలో పేపరు ఉంది. తారా బలం - చంద్ర బలం చూసుకుంటున్నాడు. అందులో ఇలా ఉంది: (2-2-69 మొదలు 8-2-69 వరకు)

"అశ్వని, భరణి, కృత్తిక 1 వ పాదం-ఈ పాదంలో రవి. శుక్రుడు. బుధుడు. కేతువు అనుకూలురు. "మీరు చేయు ప్రయత్నాలలో యిబ్బందులేవీ ఉండవు. ఆశతో చేయవద్దు. నిరాశపడవద్దు. మామూలు వృత్తి ఉద్యోగాలు సాగిపోతాయి"..

శరణార్థి పెద్దపెట్టున తనలో తాను నవ్వుకుంటున్నాడు విషాదంగా! మీరు చేయు ప్రయత్నాలలో యిబ్బందు లేవీ ఉండవుట!... ఉండకేం ఖర్మ... కనీసం ఎరుగని యిబ్బందులే వచ్చిపడ్డాయ్! ఇంట్లోంచి పిల్లాజల్లాతో బైటికి రావడం ... లారీ ఎక్కడం ... స్టేషన్‌కు రావడం దుర్ఘటం అయిపోయింది... మామూలు వృత్తి ఉద్యోగాలు ... ఇంకెక్కడివి? 4 వేల మందిలోను తాను ఒక్కడు ... తన ఉద్యోగంభవితవ్యం ఇప్పుడు హైకోర్టు (రవి,శుక్రుడు,బుధుడుకాదు) తేల్చాలి? లేదా సుప్రీంకోర్టు...అంతకీ లేకపోతే తమ్ము తన్ని తరిమివేసిన గూండా నాయకుడో తేల్చాలి!

"...బంధు మిత్రులను ఆదరించరావలసి వచ్చు..." కాదు...వారే యిప్పుడు ఏ విజయవాడలోనో...మరో పూళ్ళోనో ఉన్నవారు తననే ఆదరించరావలసి వచ్చు, వాళ్ళ పంచకు చేరాలి! వాళ్ళు మాత్రం ఎన్నాళ్ళు పెడతారు? తారా బలం ఇంకా ఇలా ఉంది...

...రాజకీయవ్యక్తులతో ప్రసంగాలు,అధికారులను మెప్పించవచ్చు... బాగానేమెప్పించాయి! దావుతప్పి కన్ను లొట్టపోయిన చందంగా అయింది, ఇంటియజమాని యిరుగుపొరుగు వారు కొందరు అడ్డు పడబట్టిగాని లేకపోతే ఆ రౌడీలగుంపు చుట్టుముట్టి నన్ను... నాపెళ్లాన్ని ఏమి చేసి వుందురో...

చాలు! చాలు, తారా బలం- చంద్ర బలం కాదిది... అని బిగ్గరగా అన్నాడు శరణార్థి! ఎవరో పదవులకోసం తగూలాట పడటం ఏమిటి? ప్రాంతీయ నిధుల స్వాహా లేమిటి? ప్రాజెక్టుల నిర్మాణం... అభివృద్ధి పథకాలు... కేటాయింపులు వీటన్నిటితోను ముడిపడిన రాజకీయ గ్రహచారం ఇది... మంత్రివర్గ అధికార-తారాబలం- ప్రత్యర్థుల చంద్రబలం మమ్మల్ని పాలిస్తున్నవి ... పరివేష్టించినవి వారు చేసిన పొరపాట్లకు వారి రాజకీయ గ్రహపాట్లకు మేము అనుభవిస్తున్నాం.నాయనా..మాఆవిడది...అనురాధ నక్షత్రం...నూతనావకాశాలుగోచరించి ఆర్థిక ప్రయోజనాలు చేకూరతాయి అని ఉంది!

నూతనావకాశం...చుట్టాల పంచన బడి ఉండటం... ఆర్థిక ప్రయోజనాలు... కట్టుచీర తప్ప మరేమీ మిగలక పోవడం...

సాంఘిక కార్యకలాపాల్లో పాల్గొంటారని కూడా ఉంది... బహుశా ఈ హైస్కూలు శరణార్థి క్యాంపులో రెండురోజులుండి సాంఘిక కార్యకలాపాల్లో మా ఆవిడ నేను ఇద్దరు పిల్లలు పాల్గొన్నాం... అని శరణార్థి మరోసారి నవ్వాడు...

ఇంతకీ చెప్పవచ్చేదేమంటే తారా... చంద్రులు అంత బలంగా ఉన్నారు... మన జ్యోతిష్కులు... ప్రజల మూఢ నమ్మకాలమీద వ్యాపారంచేస్తూ రెండు చేతులా పత్రికలకు వ్రాసి పుష్కలంగా డబ్బులు పుచ్చుకోడానికి వారి గ్రహబలం బాగానే వుంది...

దేశమా? ఎక్కడికి?

ఆర్థికరంగం

విదేశీ నూనె కంపెనీల కుట్రలు

సోవియట్ తదితర సోషలిస్టు దేశాల సహాయంతో మన దేశంలో నూనె గనుల పరిశోధన నూనె ఉత్పత్తి ప్రారంభం కావడంతో మన నూనె పరిశ్రమపై శతాబ్దాల విదేశీ గుత్తాధిపత్యం అంతమైంది. కాని ఈ నాటికీ ఈ విదేశీ కంపెనీల చేతుల్లో ఇంకా నూనెశుద్ధి కర్మాగారాలు, నూనె పంపకంగణనీయంగా ఉండటంతో తమలాభాలను పెంచుకోడానికిరకరకాల ఎత్తుగడలు చేస్తూనే ఉన్నాయి.

కొద్ది సంవత్సరాల క్రితం ఈ కంపెనీలు అకస్మాత్తుగా నూనె సరఫరా తగ్గించివేసి దేశంలో కృత్రిమ కొరతను సృష్టించాయి. తమ అధీనంలోఉన్న నూనెశుద్ధి కర్మాగారాల ప్రమాణాలను పెంచాలన్న తమ డిమాండ్‌ను ప్రభుత్వంచే అంగీకరింపజేయడానికి ఈ దుష్ట ప్రయత్నానికివి తలపడ్డాయి. ప్రభుత్వ నూనె సంస్థ అప్పటికింకా తగినంత విస్తరించక పోవడంవలన చాలా కాలం పెట్రోలు, కిరసనాయిలు మున్నగు అత్యవసర సరుకులకు ఎంతో యిబ్బంది ఏర్పడింది.

ఇప్పుడు తిరిగి మనదేశంలోని విదేశీ నూనె కంపెనీలు కొన్ని మండలాల్లో యిదే ఎత్తుగడను తిరిగిఅవలంబిస్తున్నాయి. ఒకవిదేశీ కంపెనీ తూర్పు మండలంలో కిర్సనాయిలు పంపకం నిలిపివేస్తున్నట్లు తన ఏజంట్లకు నోటీసులు జారీ చేసింది. మరో రెండు కంపెనీలు హైస్పీడు డీసెల్ ఆయిల్ పంపకం ఆపుజేస్తున్నట్లు ప్రకటించాయి. ఈ విదేశీ కంపెనీలు తమ చర్యకుగల కారణాలు వివరించరేదు. ధరలు తమకు గిట్టుబాటుకావన్న కారణాన్ని ఈ కంపెనీలు చెప్పలేవు. ఈధరలు నిపుణుల పరిశీలనా నంతరం నిర్ణయించబడినవి. పోనీ, తమ కంపెనీల ఉత్పత్తి ఉన్నట్టుండి అమాంతంగా పడిపోయిందన్న సాకును గూడా ఈ కంపెనీలు చూపలేవు.

అందుచే. ఈ కంపెనీలు కేవలం ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి తమ కోర్కెను సాధించుకోవడం కోసమే ఈ ఎత్తుగడలకు దిగాయి. ఈ కంపెనీలు కోరుతున్నట్లు తమ నూనె శుద్ధి కర్మాగారాల ఉత్పత్తి ప్రమాణాలను పెంచడం అంటే ప్రభుత్వ రంగంలో నూనె శుద్ధి కర్మాగారాలకు దెబ్బతగలడమే

(మిగతా 6 వపేజీలో)

తెలంగాణా స్థితి

(3 వ పేజీ తరువాయి)

గారలు తెలంగాణా వెనుకబడిన తనాన్ని నిర్మూలించడానికి ప్రత్యేకశ్రద్ధ వహించలేక పోయారు, అదనంగా ఖర్చుపెట్టడం అటుంచి,తెలంగాణా ప్రాంతీయనిధులనుకూడా ఖర్చుపెట్టకుండా ద్రోహం చేశారు.

అందుచే, నేడు తెలంగాణా ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక కృషిఅవసరం. అందుకు 1956 లో జరిగిన పెద్ద మనుష్యుల ఒప్పందాన్ని అమలు జరపాలి.

1969 జనవరి 19 వ తేదీన అఖిలపక్ష ఒప్పందాన్ని తగుసర్దుబాట్లతో అమలు జరపాలి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నోటిఫికేషన్

పి. డబ్ల్యు, డి. కి సంబంధించిన తీసివేసిన వెహికల్స్ కొనుగోలు చేయుటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి. టి. బి. పి. డివిజన్ ఆధోనివారిచే ఆధోనిలోని వారి ఆఫీసులో 24-3-1969 సాయంత్రం 1 గంట వరకు సీలువేసిన విడి టెండర్లు కోర బడు చున్నవి.

1. ఫోర్డులారీ	A. P. Q 1493
2. జి. యం. సి. లారీ	M D. B. 794
3. ఫోర్డు టాంకరు	M. S. Z. 802

అఫర్లు తెల్లకాగితంమీద ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. టి. బి. పి. డివిజన్, ఆధోని, కర్నూలు జిల్లావారిపేర సీలువేసిన కవర్లలో పంపుతూ కవరుపైన "Tender For The Purchase of" (వెహికల్ పేరు వ్రాయాలి) అని వ్రాసి పంపాలి. మరియు వెహికల్ "ఇపుడు ఉన్న కండిషన్‌లో" ఎంత మొత్తానికి కొంటారో అతడు/ఆమె తెలియ జేయాలి. ఒక్కొక్క వెహికల్‌కు వేరు వేరు టెండర్లు పెట్టుకోవాలి.

ఆసక్తిగల టెండరుదార్లు వారి టెండర్లు పెట్టుకునేముందు వెహికల్సును ఆధోనిలోని టి. బి. పి. కాలనీ ఆవరణలోను, మరియు ఆధోనిలోని లోకల్ వర్క్‌షాపులలోను సెక్షన్ ఆఫీసరు. టౌను వర్క్సు సెక్షన్ ఆధోని వారిద్వారా పరిశీలించుకొన వచ్చును.

టెండరుదార్లు ఈ క్రింద ఒక్కొక్క వెహికల్‌కు ఎదురుగా చూపబడిన ఎర్నెస్టు మనీ డిపాజిట్‌ను ట్రెజరీ చలానుగా కట్టి, చలాను పంపాలి. ఆ మొత్తము ప్రభుత్వ ట్రెజరీ / సబ్-ట్రెజరీ / ఆంధ్రప్రదేశ్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. టి. బి. పి. డివిజన్, ఆధోనివారిపేర "Revenue Deposits" హెడ్‌కు జమకట్టాలి. అటువంటి చలానులు జతపరచని టెండర్లు అంగీకరించ బడవు

ఎర్నెస్టుమనీ డిపాజిట్ వివరాలు

1. ఫోర్డులారీ A P Q 1493 రు. 250/- (రెండు వందలఏబది మాత్రం)
2. జి. యం. సి లారీ M D B 794 రు. 250/-(రెండువందలఏబది మాత్రం)
3. ఫోర్డు టాంకర్ M S Z 802 రు. 250/- (రెండువందలఏబది మాత్రం)

గెలుపొందిన టెండరుదార్ల ఎర్నెస్టుమనీ డిపాజిట్టుమొత్తంవారిచే ఉంచబడి వెహికల్ ఖరీదునకు సరిపెట్టబడుతుంది. అతని/ఆమె ఆఫరు అంగీకరించిన 10 రోజుల లోపల మిగిలినవి గెలుపొందని టెండరుదారులకు త్రిప్పిపంపబడును. గెలుపొందిన టెండరుదార్లు వ్రాతమూలకముగా వారికి తెలియజేసిన తరువాత మిగిలిన అమౌంటు, మరియు మొత్తం అమౌంటుమీద 10% సేల్సుటాక్సు కట్టవలసి ఉంటుంది, ఆ విధంగా తెలియజేసిన తరువాత వెహికల్స్ డెలివరీ తీసుకోవడంలో విఫలమైతే అతను చెల్లించిన మొత్తం తిరిగి ఇవ్వబడదు. అతని స్వంతఖర్చుపైనే రీసేల్ నిర్వహించబడుతుంది.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. డబ్లు. డి. టి. బి పి డివిజన్, ఆధోనివారు ఎట్టి కారణము చూపకనే ఏ ఒక్క ఆఫరునైనా లేక పెద్ద ఆఫరునైనా తిరస్కరించు అధికారము కలిగి ఉన్నారు,

(సం) పి. నారాయణప్ప
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
టి. బి. పి. డివిజన్ ఆధోని

దేశాలు-వాటిపరిచయం -25

వెనుజులా

వెనుజులా దక్షిణ అమెరికా ఖండపు ఉత్తర భాగంలో నున్న బూర్జువా రిపబ్లిక్ ఈ దేశం పెట్రోలియం ఉత్పత్తిలో ప్రపంచ ప్రసిద్ధి కెక్కింది. వెనుజులాలో వంద సంవత్సరాల్లో నున్న అపార సహజసంపదలను అమెరికా సామ్రాజ్యవాదులు హద్దూ పద్దూలేకుండాదోచుకుంటున్నా.గతఈదేశంలో లెక్కలేదన్న తిరుగుబాట్లు జరిగాయి. రెండవ ప్రపంచ యుద్ధానంతరం వెనుజులా కమ్యూనిస్టుపార్టీ, అభ్యుదయకరశక్తుల నాయకత్వాన ఆ దేశ శ్రామికవర్గం దోపిడీమూకలకు వ్యతిరేకంగా సంకుల సమరం జరుపుతోంది.

వెనుజులా వైశాల్యం 3,52,150చదరపు మైళ్ళు. జనాభా 95లక్షలు ముఖ్యపట్టణం కారకాస్.ఈ నగర జనభా 20 లక్షలు. కారకాస్ దక్షిణ అమెరికా ఖండంలో పెక్కు దేశాలను స్పానిష్ సామ్రాజ్యవాదుల నుండి విముక్తి కలిగించిన సైమన్‌బొలివార్ (1783-1830) జన్మస్థలం.

వెనుజులాలో విస్తారంగా కొండలు వ్యాపించివున్నాయి. దేశదక్షిణ భాగంలో మనుష్యులుకూడా చొరశక్యం కాని అరణ్యాలు వ్యాపించివున్నాయి.

ఈ దేశ జనాభాలో 20 శాతం తెల్లవారు (వారిలో అధికులు స్పానిష్ జాతీయులు) 7 శాతం నీగ్రోలు. 8 శాతం రెడ్ ఇండియనులు. 65 శాతం తెల్ల, నీగ్రో,రెడ్ఇండియన్ల సంపర్కంవల్ల ఏర్పడిన మిశ్రమ జాతివారు.

వెనుజులా ప్రజల ముఖ్యమతం రోమన్ క్యాథలిక్.అధికారభాష స్పానిష్ఈదేశ. జనాభాలో 98 శాతం స్పానిష్ భాషను మాట్లాడ గలరు.

చరిత్ర

వెనుజులాను 1498 లోకొలంబస్ కనుగొన్నాడు. 16 వ శతాబ్దంనుండి 1819 లో స్వాతంత్ర్యం పొందే వరకూ ఈ దేశం స్పెయిన్ వలస ప్రాంతంగావుంది. ఈ దేశ పాలనలో అమెరికా సామ్రాజ్యవాదుల నిరంతర జోక్యంవల్లను, నియంతల అధికార దాహంవల్లను సుస్థిరత మృగ్యమౌతూంది. 1830 నుండి 1948 వరకూ వెనుజులాలో 50 పెద్ద తిరుగుబాట్లు జరిగాయి; వంద ప్రభుత్వాలు, 26 రాజ్యాంగాలు, మారాయి.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం కమ్యూనిస్టుపార్టీ, అభ్యుదయకర శక్తుల నాయకత్వాన వెనుజులా శ్రామికవర్గం రైతాంగం, విద్యార్థులు,మేధావులు బూర్జువా భూస్వామ్య సామ్రాజ్యవాద శక్తుల దోపిడీకి రాపిడికి వ్యతిరేకంగా నిరంతరం వీరోచిత పోరాటాలను జరుపుతున్నారు. పెక్కుసార్లు ఈ పోరాటాలు సాయుధ రూపం దాల్చాయి.

కమ్యూనిస్టు వ్యతిరేకిగా ప్రసిద్ధి కెక్కిన డెమొక్రాటిక్ యాక్షన్ పార్టీ నాయకుడు బెటన్‌కోర్ట్ 1958 లో వెనిజులా ప్రెసిడెంటుగా ఎన్నుకోబడాడు. (ఈయన మాజీ కమ్యూనిస్టు. జైళ్ళలోను, ప్రవాసంలోను 21 సంవత్సరాలు కఠిన జీవితం గడిపాడు). బెటన్‌కోర్ట్ అధికారంలోకి వచ్చిన వెంటనే తనకుపూర్వం అధికారంలోనున్న నియంతల వలెనేవెనిజులాను అమెరికా అర్ధవలసదేశంగా మార్చివేశాడు. వందలాది కమ్యూనిస్టులను అభ్యుదయ కాముకులను హత్య చేయించాడు; వేలసంఖ్యలో జైళ్ళలో పెట్టించాడు. శ్రామిక వర్గంపై నిర్బంధ విధానాలను ప్రవేశపెట్టి ప్రజలయొక్క ప్రజాస్వామ్య హక్కులన్నిటినీ తుడిచిపెట్టాడు. ఈదశలో ప్రజాస్వామ్య హక్కుల సాధనకు సాయుధ పోరాటం మినహా మరి వేరు మార్గం లేక కమ్యూనిస్టుపార్టీ 1962 లో బెటన్‌కోర్టు నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా, సాయుధ పోరాటం మొదలుపెట్టి పోరాటానికి మరింత బలాన్ని చేకూర్చే నిమిత్తం 1965 లో ఆపుచేసింది.

రాజ్యాంగ వ్యవస్థ

వెనుజులాలో 1961 లో నూతనంగా అమలులోకి వచ్చిన రాజ్యాంగ చట్టాన్ని అనుసరించి అధ్యక్షుడు నేరుగా వయోజన ఓటింగ్ పద్ధతిచే ఎన్నుకోబడతాడు. ఆ సందర్భములోనే నేషనల్ కాంగ్రెస్ (పార్లమెంట్‌లో నున్న సెనెట్, చాంబర్ ఆఫ్ డిప్యూటీస్ సభలు కూడా వేరుగా ప్రతినిధుల ఎన్నుకోబడతారు. వెనుజులా అధ్యక్షునికి పార్లమెంట్ ఆమోదించిన తీర్మానాన్ని వీటో చేసేహక్కు వుంది.

పరిపాలనాసౌలభ్యం కోసం వెనుజులా 23 రాష్ట్రాలుగా విభజింపబడివుంది. తనకు తూర్పుదిక్కున వున్న గుయానాకు (మాజీ బ్రిటిష్ వలసప్రాంతం) చెందిన 58 వేల చదరపు మైళ్ళ భూభాగం తనకు చెందాలని వెనుజులా 1895 నుండికూడా డిమాండ్ చేస్తోంది. ఈ సమస్యపై రెండుదేశాలూ పెక్కుసార్లు వివాదంలోకి దిగాయి.

వెనుజులా ఈ క్రింద తెలియపర్చిన రాజకీయ పార్టీలు ముఖ్యమైనవి:

డెమొక్రాటిక్ యాక్షన్ పార్టీ,(ఎడి) ఈ పార్టీని మాజీ వెనుజులా ప్రెసిడెంట్ బెటన్‌కోర్ట్ 1941 లో నిర్మించాడు. ఈ పార్టీ అమెరికా అనుకూల మితవాద సోషల్ డెమొక్రటిక్ పార్టీ. గత 10 సంవత్సరాల నుండి అధికారంలో వుంటూంది. క్రిష్టియన్ డెమొక్రాటిక్ పార్టీ (కోపి) కమ్యూనిస్టుపార్టీ, ది లెఫ్టు రివల్యూషనరీ మూమెంట్ (మిర్) (ఈపార్టీ ప్రస్తుతం సాయుధ పోరాటం జరుపుతోంది.)

కమ్యూనిస్టు పార్టీ

వెనుజులా కమ్యూనిస్టు పార్టీ 1931 మే 1 న స్థాపించ బడింది. నాటినుండి వెనుజులా శ్రామికవర్గాన్ని అతివాద శక్తులను, మేధావులనూ సంఘటిత పర్చడానికి తీవ్రంగా కృషి చేస్తోంది, బూర్జువా, భూస్వామ్య శక్తులకు, అమెరికా సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా శక్తివంతమైన పోరాటాలను నడుపుతోంది. ఈ పోరాటాల్లో ఇప్పటివరకూ వేలాది కమ్యూనిస్టులు తమ ప్రాణాలను అర్పించారు.

వెనుజులా కమ్యూనిస్టుపార్టీ ఆ దేశ మాజీ ప్రెసిడెంట్ బేటన్‌కోర్ట్ క్రూర పాలనకు వ్యతిరేకంగా కొన్ని అతివాదశక్తులను కలుపుకొని 1962 లో సాయుధ పోరాటాన్ని మొదలుపెట్టి 1965 లో పోరాటాన్ని అపుచేసింది. కాని, పార్టీ నాయకత్వాన వున్న సాయుధ విప్లవ దళాలను మాత్రం యిప్పటివరకూ రద్దుచేయలేదు. అధికారం నుండి బూర్జువా శక్తులను పారదోలడానికి సాయుధ పోరాటమే ప్రధాన పోరాట పంథాగా యిప్పటికీ వెనుజులా కమ్యూనిస్టుపార్టీ భావిస్తోంది. పార్టీలో చీలికలు రావడంవల్లను దేశ ఆర్థిక పరిస్థితుల్లో నూతన మార్పులు తలెత్తడంవల్లనుమరియూ యూవత్ పార్టీని, ప్రజాసామ్య శక్తులనూ సంఘటిత పర్చే తలంపుతోను 1965 లో సాయుధపోరాటం నిలిపి వేయ బడింది.

వెనుజులా కమ్యూనిస్టు పార్టీపై నున్న నిషేధాన్ని తొలగించాలని, పార్టీ సభ్యులను జైళ్ళనుండి విడుదల చేయాలని నేడు పార్లమెంటులోను బయట కూడా ఆందోళనలు జరుగుతున్నాయి.

పార్లమెంటులో బలమైన ప్రభుత్వ వ్యతిరేక పక్షాన్ని స్థాపించాలనే తలంపుతో గత సంవత్సరంలో జరిగిన జనరల్ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ కూడా పోటీ చేసింది.

కొత్త ఎన్నికలు

వెనుజులా పార్లమెంటుకు. అధ్యక్షుని ఎన్నికకు గత ఏడాది డిశంబరులో జనరల్ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో అధికారంలోనున్న డెమొక్రాటిక్ యాక్షన్‌పార్టీ ఓడిపోయింది. నూతన అధ్యక్షుడుగా క్రిష్టియన్ డెమొక్రాటిక్ పార్టీ నాయకుడురాఫెల్ హాల్డెరా ఎన్నికయ్యారు.

దేశంలోని ప్రజాస్వామ్య శక్తులను సంఘటిత పర్చాలనే తలంపుతో నిషేధంలో నున్న కమ్యూనిస్టుపార్టీ కూడా కొన్ని అతివాద శక్తులను కూడగట్టుకొన్ని యూనిటీటు అడ్వాన్సు (యుపియు) అనే పేరుతో యీ ఎన్నికలలో పోటీచేసి ఆరు పార్లమెంట్ స్థానాలను గెలుచుకొంది.

వెనుజులా, కమ్యూనిస్టుపార్టీనాయకుల్లో పెక్కుమందిజైళ్లలోమగ్గుతున్నారు.మరిపెక్కుమంది ప్రవాస జీవితం లేక ప్రచ్ఛన్న జీవితం గడుపుతున్నారు. ఈ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను ఓడించడానికి బూర్జువా ప్రభుత్వం పెక్కు నిర్బంధాలను ప్రయోగించింది. ఆఖరుకు కమ్యూనిస్టుపార్టీకి సాంప్రదాయంగా కేటాయించే ఎర్రకార్డుకు (వెనుజులాలో వివిధ పార్టీల తరఫున వివిధ రంగుల కార్డులను ఓటర్లకు అందజేస్తారు), మారుగా నీలిరంగు కార్డును కేటాయించింది.

నరేంద్రదేవ్

ఈ ఎన్నికల్లో అధ్యక్ష స్థానానికి పోటీ చేసిన మితవాద శక్తులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ కృషి చేసింది. పార్లమెంటులో అతివాద శక్తులను కూడగట్టటానికి కమ్యూనిస్టుపార్టీ నేడు కృషిచేస్తోంది. పార్లమెంటుకు ఎన్నికైన కమ్యూనిస్టు అభ్యర్థులలో కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి జెసస్‌ఫారియా కూడా వున్నారు. రాజధాని కారకాస్ సిటీ కౌన్సిల్ సభ్యుడుగా ప్రవాస జీవితం గడుపుతున్న యువ కమ్యూనిస్టు నాయకుడు ఆంటోనియోగార్సికాపోనే ఎన్నికైనారు,



ఆర్థిక వ్యవస్థ

వెనుజులాలో గోధుమ, కాఫీ, కోకో, ప్రత్తి, పొగాకు, చెరకు పండుతున్నాయి. ఈ దేశంలో పశుపోషణ, మత్స్యపరిశ్రమలు కూడా అభివృద్ధిచెందాయి. ఇనుము, బంగారం, రత్నాలు, బొగ్గు, విస్తారంగా పెట్రోలియం లభ్యమౌతున్నాయి. ప్రపంచ పెట్రోలియం ఉత్పత్తిలో వెనుజులా 3 వ స్థానంలో వుంది.

వెనుజులా పరిశ్రమల్లో నూనెశుద్ధి కర్మాగారాలు, జౌళి, రబ్బరు, స్టీల్, లెదర్, రసాయనిక పరిశ్రమలు ముఖ్యమైనవి.

వెనుజులా నాణెంపేరు బోలివార్, ఒక్క బోలివార్ విలువ రూపాయిన్నర ఉంటుంది.

బోలీవియా జాతీయ సంపదను అమెరికా, బ్రిటిష్, డచ్చి సామ్రాజ్యవాదులు హద్దూపద్దూ లేకుండా దోచుకుంటున్నారు. పెట్రోలియం పరిశ్రమలన్నీ విదేశీ పెట్టుబడిదారుల చేతుల్లోనే వున్నాయి. ఈ రంగంలో అమెరికా పెట్టుబడి40శాతం వుందిఅమెరికన్ పెట్టుబడిదారులు వెనుజులాలో 3 బిలియన్ (బిలియన్ వందకోట్లు) డాలర్లు పెట్టుబడిపెట్టి ఆదేశ జాతీయ సంపదలో ఏటా 25 శాతం కాజేస్తున్నారు.

వెనుజులా వ్యవసాయ రంగంలో అర్థ భూస్వామ్య వ్యవస్థ నేటికి చెక్కుచెదరకుండా వుంది, ఈ రంగంలో 3 శాతంపున్న భూస్వాములు చేతుల్లో 90 శాతం సాగుభూమి వుంది. యీ భూమిలో అత్యధిక భాగం విదేశీయుల ఆక్రమణలోనే వుంది. అందుచేతనే వెనుజులా రైతాంగం భూస్వాముల నిలువుదోపిడీకి వ్యతిరేకంగా దశాబ్దాల తరబడి వీరోచితమైన పోరాటాలు జరుపుతోంది.

వెనుజులా కమ్యూనిస్టుపార్టీ, అతివాద రాజకీయశక్తులు. శ్రామికవర్గం తమ దేశం నుండి విదేశీ దోపిడీ మూకలను గెంటివేసే నిమిత్తం, మరియు పరిశ్రమల జాతీయకరణ కోసం, భూసంస్కరణల కోసం దీర్ఘ కాలంగా పోరాడు తున్నారు.

విద్య, సంస్కృతి

వెనుజులా దేశంవిద్య. వైజ్ఞానిక రంగాల్లో ఇటీవల కొంత అభివృద్ధిని సాధించింది. నేడా దేశంలో 80శాతం ప్రజలు విద్యావంతులని ప్రభుత్వం ప్రకటించింది. విద్యాలయాలు ప్రైవేట్ ప్రభుత్వ రంగాల్లో వున్నాయి. ఉన్నత విద్యాలయాల్లో వివిధ వృత్తివిద్యలతో పాటు (ఫ్రెంచి, జర్మన్, ఇంగ్లీషు (ప్రధాన భాషస్పానిష్) భాషలు కూడా బోధింప బడుతున్నాయి.

1961 నాటికి ఆ దేశంలో 660 సినిమా హాళ్ళు, 34 దినపత్రికలు 81 వారపత్రికలు వ్యాప్తిలో వున్నాయి. నేడా దేశంలో 6లక్షల 50 వేల టెలివిజన్ సెట్లు కూడా వ్యాప్తిలో వున్నాయి.

విశాలాంధ్ర సాహితీ స్రవంతి

ఉర్దూ అభ్యుదయ సాహిత్యం-గాలిబ్

శ్రీ సజ్జాద్ జహీర్

ఉర్దూ భాష ఏర్పడి దాదాపు వెయ్యి సంవత్సరాలు అవుతుంది ఉర్దూలో అమూల్యమైన సాహిత్యము రూపొంది అయిదువందల సంవత్సరాలవుతుంది. ఆధునిక ఉర్దూ హిందీ లకు అమీర్ ఖుస్రో దహ్లవి (క్రీస్తు శకం 1252 - 1325) "పిత" అని సాంప్రదాయకంగా ఎంచబడుతోంది. కాని గాలిబ్ కవిత ఉర్దూ సాహిత్యంలో అత్యున్నత శిఖరంగా భావించబడుతోంది. గాలిబ్ శతవర్ధంతి 1969 ఫిబ్రవరి 15 వ తేదీన మన దేశంలోనే గాక దేశదేశాలలో జరిగింది గాలిబ్ వ అత్యద్భుత ప్రతిభా వ్యుత్పత్తులతో మన మహోన్నత ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలనే గాక వర్తమాన భారతీయ మానసిక ఆవేదనలను, (గాలిబ్ కాలం నాటి) 18 19 శతాబ్దాల భారత రాజకీయ, సామాజిక రంగాలలో ఏర్పడిన క్షీణస్థితిని, దుర్భరను అత్యంత ప్రతిభావంతంగా, భావస్ఫోరకంగా చిత్రించిన మహాకవులలో ఒకరు. గాలిబ్ ఆయనతనకవితలో స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకోసం ఉజ్జ్వల భవిష్యత్తుతో గూడిన నవజీవన సందర్భనకు కోసం అజేయంగా సాగే మానవుని మహోన్నత కృషిని ఆశాభావాలను మహోత్కృష్టంగా చిత్రించారు.

అయితే ప్రపంచాతి ప్రతివార్షికత యుగం వాటివాటి ప్రత్యేక లక్షణాలను, విలక్షణమైన సమస్యలను కలిగివుంటాయి 1935-36 ఆ ప్రాంతాలలో బయలుదేరిన భారతీయ అభ్యుదయ రచయితల సంఘటిత ఉద్యమానికి, గాలిబ్ కాలానికి మధ్య కనీసం మూడు తరాల ఎడముంది. గాలిబ్ జీవనంనాటి సాంఘిక రాజకీయ వాతావరణానికి 1935-36 కాలంలో ఉర్దూ యువ విప్లవ కవులు, రచయితలు తమ ఉద్యమాన్ని ప్రారంభించిన నాటి వాతావరణానికి చాలా తేడావుంది. గాలిబ్ తండ్రి, పినతండ్రి ఢిల్లీ సమీప ప్రాంతాలలో అనాడు రాజ్యాలేలిన భారత ఫ్యూడల్ ప్రభువుల కొలువులలో మంచి సంపాదనగల సైనికులుగా వుండే వారు. గాలిబ్ చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయాడు. కాని అప్పటికే ప్రాభవం పతిపోయిన, సంపదలుతరిగిపోయిన భారతీయ ప్రభువుల కుటుంబాలతో సాన్నిహిత్యం మాత్రం వుండేది. ఆ కారణం వలన ఆగ్రా, ఢిల్లీలలో ఉన్నత కుటుంబాల వాతావరణంలో గాలిబ్ విద్య నభ్యసించాడు. అప్పటికి మొగలు చక్రవర్తులలో ఆఖరివాడైన బహదూర్‌షాజఫార్ రాజకీయాధికారాలు అన్నీ కోల్పోయినా, దర్బారులు తీర్చడం, కవితలు వ్రాయడం, కవులను [illegible] పోషించడం (గాలిబ్‌తో సహా) మాత్రం సాగుతుండేవి.

గాలిబ్‌లో వుండే గొప్పతనం ఏమంటే, ఆనాడు ఆయన నివసించిన సమాజం, ఆయన ఆశ్రయించిన వర్గము. అతి త్వరితగతిని క్షీణించి శిథిలమైపోతూ వున్నప్పటికీ, తాను అనేక ఆర్థిక ఇబ్బందులు, వ్యక్తిగతమైన వ్యథలు పడుతున్నప్పటికి మానవుని మహిమాన్విత వ్యక్తిత్వాన్ని శక్తిని, వైభవాన్ని చూడగలిగిన మేరో పంచ శక్తిని నైతికబలాన్ని ఆయన కలిగి వున్నాడు. తనకాలంనాటి మూఢనమ్మకాల పట్ల అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ అతిధైర్యవంతంగా వాటిని త్రోసివేయగలిగాడు. మానవునిపట్ల, మానవతపట్ల అనన్యసామాన్యమైన, అప్రతిహతమైన రీతిలో మహోత్తేజకరమైన కళావైదగ్ధ్యంతోను తనవిశ్వాసాన్ని ప్రకటించాడు. అనేకదుర్భర పరిస్థితులను, అక్రమాలను, అన్యాయాలను ఎదుర్కొంటున్నప్పటికి వీటన్నిటిని ప్రతిఘటిస్తూ వీటితో సంఘర్షిస్తూ, ఇతోధికమైన ఆత్మిక, భౌతిక, నైతిక శిఖరాలను అందుకొనడానికి మానవుడు సాగించే మహత్తర పోరాటాలను ఆయన గొప్పగా చిత్రించాడు.

మార్పుకై తహతహ

పోతే, సమకాలీన భారతీయులందరివలెనే ఆ కాలంనాటి సాంఘిక పరిణామాల వాస్తవిక స్థితిని, వాటి స్వరూప స్వభావాలను లేక భవిష్యత్తు పరిణామాలను గ్రహించడంలో లేదా అవగాహన చేసుకోవడంలో గాలిబ్‌కూడా కృతకృత్యుడు కాలేదు. కాని తనకాలంనాటి జీవితంలోని లోటుపాట్లను మాత్రం ఆయన ఎంతో నిశితంగా గ్రహించారు. దురదృష్టకరమైన అట్టి పరిస్థితులను మార్చాలని, ఒక నూతనమానవుణ్ణి, ఒక నూతన సమాజాన్ని తన హృదయాంతరాళంలోని కోర్కెల కనుగుణంగా తీర్చిదిద్దాలని గాలిబ్ భావనాత్మకంగా రచనలు సాగించారు.

అనేకమంది మహాకవులవలెనే గాలిబ్ రచనలలో కూడా మహోత్కృష్టస్థానం వహించిన వస్తువు ప్రేమ. గాలిబ్ ప్రేమైక జీవనంలోని అగాధాలను అత్యున్నత శిఖరాలను ఆయన స్పృశించారు. భౌతిక వాంఛలలోగల సౌఖ్యానుభూతిని, అందులోగల విషాదాలను కూడ చిత్తశుద్ధితో నిజాయితీతో కూడిన దృష్టితో ఆయన చిత్రించారు. తన ప్రేమ పెన్నిధి అపురూప అంద చందాలను, ఆకర్షణలను ఆయన మనోజ్ఞంగా రూపకల్పన చేశారు. అదేసమయంలో మానవ వ్యక్తిత్వంలోని అతిక్లిష్టమైన సున్నితమైన లక్షణాలను అనుభవాలను ఆయన అచ్చెరువుగొల్పే విశిష్టమైన సంకేతాలతో, పదచిత్రాలతో ఉపమానాలతో ఆయన వ్యక్తీకరించారు.

రంగురంగుల ప్రకృతి గమనాన్ని యావత్తు ఆయన హృద్యంగా తన కవితలో ఇమిడ్చారు.

తన పూర్వీకుడు గొప్ప కవి అయిన హాఫిజ్ వలెనే గాలిబ్ "గజల్"ను తన ఉత్తమ కావ్యరచనకు ఆలంబనగా చేసుకున్నారు. అయితే గాలిబ్ 'గజల్స్' అంత తేలికగా భాషాంతరీకరణకు కొరుకుపడేవి గావు ఆయన శైలి చాలా చిక్కనైనది. లలితమైనధ్వని, నిగూఢమైన భావన కలిగిన పదప్రయోగం, ఉత్ప్రేక్షాలంకారాలతో ఆయన ద్విపదలు గంభీరంగా ఉంటాయి.

ఆయన సుమధుర పద్యాలలోని గానాన్ని అనువదించడం ఎలా సాధ్యం? సాధ్యం కాదు. అయినప్పటికీ ఎంతో పరిమితంగా నైనప్పటికి, కనీసం అందులోని కొంత మాధుర్యాన్నైనా ఆస్వాదించడానికి ప్రయత్నించుదాం.

ప్రపంచంలో మానవుని కీలకమైన పాత్ర గురించి గాలిబ్ ఇలా అన్నారు:

ఈ ప్రపంచంలోని అనంతకోటి
ధ్వనులను ఆరాటాలను విను
అందులోని ఉద్వేగాలను,
ఆగ్రహావేశాలను కను
కాంతులు విరజిమ్ముతూ
భగ భగ మండుతూ
ధన్యమని బ్రద్దలయ్యే ఈ దృశ్యంలో
హా తెలా ఆకాశానికెగసే
ాడే, వాడే మానవుడు
కుటపాత్రధారి మానవుడు...

రో గేయంలో మానవుడే సృష్టికంతకూ
మని గాలిబ్ అంటున్నారు వినండి.

పపంచ సృష్టి అంతా
మానవునికోసమే తప్ప మరి దేనికి?
ఏడేడు లోకాలకు కీలకం
మానవుడు. వాడే కేంద్రం
క్కాలోని అతి పవిత్ర దేవాలయాల్లో
మైనది కాదా. అక్కడ అల్లా ప్రమో
టూ మోకరిల్లుతారు. కాని గాలిబ్,
లోని దేవుడుకూడా మానవుడికి సముచిత
గౌరవం చేకూర్చాలంటాడు. మానవుని
న్నతినట్ల గాలిబ్ వెలిబుచ్చిన భావాలు

నం దేవదేవునిచే సృజింప
ాం. అది నిజం.
మనం స్వేచ్ఛ, ఆత్మగౌరవం
మానవులం
దేవాలయ ప్రాంగణం
నవునికి సముచిత
గతం చెప్పకపోతే
న వెనుదిరిగి
నుండి వైదొలగుతాం.

ూ సాహిత్యంలో ప్రముఖ అభ్యుదయ లు అయిన ఆచార్య ఎహితెషాం . గాలిబ్ రచనలపై ఒక వ్యాసం - దాని పేరు" విగ్రహ విచ్ఛేదన", సిద్ధ వ్యాసంలో ఆచార్య హుసేన్ "నవ పురోగతికి పెద్ద అడ్డంకుగా ీ విగ్రహం. ఏమంటే, ఛాందస కాలనాటిసంప్రదాయాలూ, అల ాచరలైనవి అనీ. ఎవరైతే ఈ విచ్ఛేదన" కు పూనుకుంటారో వారి తిశీలమూ, కాంతివంతమూ అవు క్తిగా తన సృజనాత్మక శక్తులను సుకొని, ఒక నవజీవనాన్ని చుకోగలడనీ గాలిబ్ స్పష్టం అన్నారు. ఈ విగ్రహం మానసిక జగత్తులో ప్రతిష్ఠించబడినదే గావచ్చు. కాని ఈమానసిక దాస్యం భౌతికమైన బానిసత్వం కంటె నికృష్టమైనది. గాలిబ్ ఈ విషయాన్ని ఎంతో చక్కగా అర్థం చేసుకున్నారు." ఆయన తన రచనల్లో పదేపదే "ఈ మూఢ నమ్మకాల విగ్రహాన్ని తుత్తునియలు చేయడానికి నిరంతర కృషి చేశారు. హేతువాదానికి బద్ధులమని చెప్పుకొనేవారు సైతం సంప్రదాయాల సంకెళ్ళలో తరచు తగుల్కొని ఉండటం గాలిబ్ గమనించి ఒక ప్రఖ్యాత గేయంలో తన నవీన వ్యతిరేక దృష్టిని సంప్రదాయ విరోధాన్ని ఆక్షేపించే వారికి ఒక హెచ్చరిక చేశారు. అబ్రహాం ప్రవక్త-ప్రవక్తగా ఎప్పుడు అయ్యాడు? విగ్రహప్రతిష్ఠలు చేసే తన తండ్రి అజార్ పై తిరుగుబాటు జరిపిన మీదటే కాలిగాదు అని అంటూ గాలిబ్ ఇలా అన్నారు:

"యువకుడా నాపై తగవులాడకు.
అజార్ పుత్రుడు (అబ్రహాం)
ఏమిచేశాడో చూడు.
విజ్ఞతను, భావికాల జ్ఞతను.
ఎవరైతే సంపాదించగలరో
వారు పితామహుల ప్రపితామహుల
మతాన్ని, నమ్మకాలను
త్రోసి రాజంటారు!

సంప్రదాయాల సంకెళ్ళు

తమ విజ్ఞతనూ, పాండిత్యాన్ని గర్వకారణంగా ఎంచుకొనేవారు, హేతువాదానికి కట్టుబడి ఉండేవారు, సమర్థులైనవారు ఈ సంప్రదాయ సంకెళ్ళనుండి విముక్తిపొందనందుకు విచారం వెలిబుచ్చుతూ గాలిబ్ ఇలా అన్నారు.

తాము అధికులమనే భావం
ఈ విజ్ఞులకు కల్గించినదేది?
వారు నడిచే ఏకైక పథం ఏది?
అదే, అదే వారిని కట్టిపడవైచిన
సంప్రదాయాల, సనాతనాధారాలబాట!

ప్రతిభావంతుడు, శిష్యుడు యువమిత్రుడు అయిన మీర్జా తుఫ్తాకువ్రాసిన ఒక లేఖలో గాలిబ్ యిలా తెలిపారు:

"గత కాలంలోని వారు వ్రాసినదంతా నిజమని అనుకోకు. ప్రాచీన కాలంలో మూర్ఖులు జన్మించలేదూ?"

దురభిమానాన్ని ఛాందసత్వాన్ని గాలిబ్ అసహ్యించుకునేవాడు. ముస్లిం ప్రభువులు ఆధిపత్యం వహించే సమాజంలో ముస్లిమేతరులందరిని "కాఫిర్లు"ని ముస్లిం మతగురువులైన ఉలేమాలు నిందలు, శాపనార్థాలు కురిపించే రోజులలో సంప్రదాయ నిరోధ దృక్పథంకల ముస్లిములను "రెట్టమతస్థులనీ" "ఆకలాయి" లనీ యీసడించేసమయంలో, అనాటి సమాజంలో అత్యధికులు హిందూమతావలంబులైన స్థితిలో గాలిబ్ ఎంతో ధైర్యంతో ఇలా చెప్పారు:

"నేను మానవులందరినీ ప్రేమిస్తాను.
అతడు ముస్లిం కావచ్చు.
హిందువు కావచ్చు.
లేదా క్రైస్తవుడు కావచ్చు ఎవరేమి
విశ్వసించనీ
అందరూ నాసహోదరులుగా భావిస్తాను."

వ్యంగ్యాన్ని, అపహాస్య ధోరణిని ఆయుధాలుగా గాలిబ్ అత్యంత కళాకౌశలంతో వాడుతూ, అనాటి మత విశ్వాసాలను అవహేళన చేసేవారు. ఉదాహరణకు మరణానంతరం పుణ్యంచేసినవారు స్వర్గానికి పోతారనీ. పాపులను దేవుడు దండించుతాడనీ చెప్పే పిచ్చి నమ్మకాలను ఆయన ఇలా అవహేళన చేశారు.

"స్వర్గం అంటే ఏమిటో
అందులో నిజం ఏమిటో నాకు తెలుసు
ఆ భావన మంచిదే —
కాని ఓ గాలిబ్ —
అది ఎందుకు?
మన మనస్సంతృప్తికి మాత్రమే!

తన చివరి దినాలలో గాలిబ్ వ్రాసిన "ముత్యాలను వర్షించే మేఘం" అన్న మకుటం గల ఒక పారశీక మద్నవీన్...లో హాస్యాన్ని చొప్పింపజేస్తూ సౌందర్యాన్ని నింపుతూ, "స్వర్గంలో ప్రేమ - జీడిపాకం లాంటిది" అని అయనవమత్కరించాడు. ఏది ఏమైనా తనకు మర్త్యలోక ప్రేమే నచ్చుతుం దన్నారు.

స్వర్గలోకంలో ఎదురొచ్చే,
అపరిచిత అప్సరోభామిని
ఎన్నికులుకులు 'పోతేం?
నన్ను ఎలా రంజింపజేస్తుంది?
విరహోత్కంఠిత కాని ఆ కలకంఠి
పొందులో అందం ఎలా వస్తుంది?
పొలయలుకలులేని ఆ కలయికలో
సరాగాలూ, సరసాలూలేని
ఆ పొంతి తెచ్చికోలు హావభావాలలో
ఆనందం పాలు ఎంత?
అమె తొనంటుంది-కాదని ఎప్పుడూఅనదు
కాని ఆమె హృదయం వాంఛాజ్వాలలతో
మాత్రం పరితప్తంకాదు...

స్వర్గం గురించి గాలిబ్ యిలా అంటాడు:

ఉద్వేగాలులేని ఒక పవిత్ర పానశాల అది
మదిరాసక్తుల హేలలు అక్కడలేవు.
మధుపాత్రల గల గల ధ్వనులులేవు
మత్తెక్కిన కారుమేఘాలు క్రమ్ముకొనిరావు
శరత్కాలములేదు... అందుకే వసంత
కాలమూలేదు...

జీవితంలోని విషాదాలు అనేకం. గాలిబ్ వ్యక్తిగత జీవితంలోను, ఆయన సన్నిహితులైన అనేకమంది జీవితంలోను అనేక విషాదాలు సంభవించాయి. అందులో అతి హృదయ విదారకమైంది, ఎంతో భారీయెత్తున జరిగింది 1857 తిరుగుబాటు వైఫల్యం: తదనంతరం జరిగిన భయంకర రక్తపాతం, హత్యాకాండ మొ॥ ఈ తిరుగుబాటును అణచివేసిన బ్రిటిష్ సైన్యాలుఢిల్లీలోచేసినలూటీలు, గృహదహనాలు మొదలైనవి గాలిబ్‌ను కృంగదీశాయి. ఆయన నిరాశా, నిర్వేదాలలో పడిపోయాడు. కాని ఇట్టి విషాద పరిస్థితులలో కూడా జీవితంపట్ల ఆయన తన విశ్వాసాన్ని కోల్పోలేదు.

మానవుడు ఉన్నతాశయాల కోసం జరిపే పోరాటాన్ని గాలిబ్ తన రచనలలో ఉత్తేజకరంగా చిత్రించారు. ఆత్మసంతృప్తిని, అకర్మణ్యత్వాన్ని. సంకుచిత మనస్తత్వాన్ని ఆయన యీసడించాడు. హృదయంలేని ధనికులను, ఆర్ద్రతలేని రచయితలను, కవులను, పండితులను ఆయన విమర్శించారు.

మానవుని తిరుగుబాటు తత్వాన్ని ఆయన ఇలా ప్రస్తుతించారు:

నెత్తురులతో తడిసిన
తిరుగుబాటు గురించి
నేను రచనసాగిస్తాను
ఈ సాహసోపేత చర్యకు
నేను శిక్షింప బడవచ్చుగాక
నా చేతివేళ్ళను
తెగకరికితే నరుక వచ్చుగాక!

గాలిబ్ రచించిన ఒకప్రఖ్యాత గేయంలో ఇలా ఉంది:

"రక్తం మామూలుగా
నాళాల్లో ప్రవహించితే
అందులో కొత్త ఏముంది?
గొప్ప ఏముంది?
అది ఎప్పుడు అమూల్యమైనది అవుతుంది?
రక్తాశ్రుకణంగా రాలినప్పుడే!

ఒక పారశీక "గజల్" లో గాలిబ్

"స్వర్గ పథాన్ని
మార్చివేదాం రండి!"

అని అంటాడు. మానవుడు విధి పరిపాకానికిలోనై బానిసగా ఉండరాదనీ విధిని ఎదిరించి దానిని ఓడించాలని అంటాడు. మానవుడు తనలక్ష్యసాధనకు విరామమెరుగని పోరాటం చేయాలని అంటాడు. భయంపీడి నిరంకుశపట్టాలను, రాజరికాలను ఎదిరించి పోరాడాలంటాడు.

నీవు నేను కలిస్తే
అటు సూర్యుణ్ణి
ఇటు తిప్పగలం

అని ఆయన బలమైన విశ్వాసాన్ని వెలిబుచ్చుతాడు.

తన స్నేహితునికి ఒక లేఖ వ్రాస్తూ: "ఈ ప్రపంచం అంతలో సార్థ్యం కాక పోతే కాని, కనీసం ఈ నగరంలో నైనా అకలితో, ఆక్రందనాలతో కట్టుకోడానికైనా గుడ్డ లేనివా డొక్కడూ ఉండరాదని నా ఆశ......

గాలిబ్ ఆశ, ఆశయం ఇంత ఉదాత్తమైనవి, ఉన్నతమైనవి, కావడం వలననే అర్ధశతాబ్దం తరువాత రంగంలోకి వచ్చిన అభ్యుదయ రచయితలకు ఉత్తేజం కలిగించిన ప్రాచీన కవులలో గాలిబ్ అగ్రగణ్యుడయ్యాడు.



ఢిల్లీలో నిర్మించ తలపెట్టిన గాలిబ్ స్మారకభవనం నమూనా

అభ్యుదయ రచయితల ఉద్యమం

ఉర్దూ అభ్యుదయ రచయితల ఉద్యమం 1936లో ఆ ప్రాంతంలో ఏర్పడింది. భారతీయ మేధావివర్గంలోని అభివృద్ధికర, ప్రజాస్వామ్య సోషలిస్టు భావాలుకలవారు అనాడు సాహిత్య రంగంలో సంఘటితమయ్యారు. అభివృద్ధి పొందిన భారతీయ భాషలలో ఒకటైన ఉర్దూ భాషపై అభ్యుదయ రచయితల ఉద్యమ ప్రభావం పడింది.

గాలిబ్ అడుగుజాడలలో నడిచిన అల్తాఫ్ హుస్సేన్ హాలి (గాలిబ్ శిష్యుడు - గాలిబ్ జీవితకథ రచయిత) మున్నగువారు పాత కాలపు ఫ్యూడల్ క్షీణసాహిత్యరీతులను విడనాడాలనీ, ఆధునికమైన, నిరాడంబరమైన విధంగా, సూటిగా కవితను చెప్పాలని పిలుపు యిచ్చారు. మహాప్రతిభాశాలి అయిన మహమ్మదు ఇక్బాల్ తూర్పు ఖండంలోని భారత దేశంలోని ముస్లిమ్ ప్రజల స్వాతంత్ర్యకాంక్షను మహోన్నతంగా చిత్రించారు. తమవ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోవాలని ఆయన తన గేయాలలో ప్రబోధించారు. జోష్ మలీహాబాది దేశభక్తి యుతమైన, విప్లవాత్మకమైన భావగేయాలను ఉత్తమమైన విధంగా రచించారు. ఆయన తన గేయాలలో రష్యన్ విప్లవాన్ని, ప్రపంచ సోషలిస్టు పరివర్తనను గానం చేశారు.

ఈ కాలంలో వెలువడిన ఆధునికమైన, ప్రజాతంత్ర భావాలు కల ఉత్తమ సాహిత్య సృష్టికంతకూ గాలిబ్ రచనలే ఉత్తేజం కల్గించాయని ఉర్దూ సాహిత్య విమర్శకులందరూ ఏకగ్రీవంగా ఆమోదిస్తారు.

భారత, పాకిస్తాన్‌లలోని ఈతరం ఉర్దూ కవులు ఫెయిజ్ అహమ్మద్ ఫెయిజ్, మగ్దుం మొహియుద్దీన్, అలీ సర్దార్‌జాఫ్రి, నాదిమ్‌ఖ్వామి, కఫీ అజామి, సాహిర్ లూధియానివి, పర్వేజ్ షాహిదినియాజ్ హైదర్, అక్తర్ ఉల్ ఇమాన్, ఫిరాక్ తదితరులు ఈ మహోజ్వల సంప్రదాయాలను మరింత ముందుకు తీసుకుపోయారు. గాలిబ్ రచనలోగల ప్రగాఢమైన ప్రజాస్వామిక, విప్లవ స్వరూప స్వభావాలను మరింతగా పెంపొందించారు. అయన రచనలలోని, తిరుగుబాటు తత్వాన్ని మానవ ఔన్నత్యాన్ని. నిరాశావాదంపట్ల ప్రాతికూల్యాన్ని, జీవితానందాన్ని, అతోధిక సుందర పంచాన్ని సృష్టించాలన్న అయన తపనను, మానవ సంబంధాలలో ఉదాత్తమైన మహో స్థితిని సాధించాలనే ఆరాటాన్ని కవులందరూ మరింత శక్తివంతంగా రచనలలో చిత్రించారు.

అయితే, ఆ నాడు గాలిబ్ నివసించిన సామాజిక పరిస్థితులకు, నేటి సామాజిక పరిస్థితులకు ఎంతో తేడా ఉంది. స్వతంత్ర భారతదేశ సాంఘిక సమస్యలు కూడా విభిన్నమైనవి. అందుచే ఈ నాటి కవులు వినూత్న సామాజికదృష్టిని, మానవుని భవితవ్యంపట్ల, మానవ స్వాతంత్ర్యంపట్ల ఒక నూతన అవగాహనను కల్గిఉన్న విషయం స్పష్టం. అందుచే ఆధునిక అభ్యుదయ ఉర్దూకవుల రచనల స్వరూప స్వభావాలు గాలిబ్ రచనలతో పోల్చి చూసి నపుడు విభిన్నంగా ఉండి తీరతాయి. అయితే గాలిబ్ రచనల పునాదులమీదనే. నాటి వారసత్వాన్ని అనుసరించే ఆధునిక ఉర్దూ అభ్యుదయ రచనలు నిలబడి ఉన్నాయి. గాలిబ్‌కు మనం అపారంగా ఋణపడిఉన్నాం.

అంధక సీమ

—శ్రీ కె. వి. రమణారెడ్డి

కుడి చేతిని ఎడమచేయి పడగొట్టగ జూచినపుడు
కంటిని పెరకన్ను ద్వేష కంటకాల గ్రుచ్చినపుడు

రాక్షసీయ రాజకీయ
తక్షక కర్కోటకులై

వీధులబడి బదులకు చెడి వీడుకాడుగా జేసిన
విధ్వంసోన్మాదంలో విలయ భయావరణంలో

పలుపు లూడ్చుకొని పశువులు
పిలుపునందుకొని అసురలు

నడిరే నిద్దురలు కలచి నట్టింటను దీపమార్పి
దడిపించే యమదూతల దర్పం దౌర్జన్యంతో

మనుమల దహియించినపుడు
మానినులను చెరిచినపుడు

జాతికి పట్టిన జాడ్యం జాంతవత్వమ్మయితే
జ్ఞాతి వైరదుష్టజ్వాల భ్రాతృత్వం మసి జేస్తే

రుద్రమ సభ చేసిన కడ
రౌద్ర ఛిద్ర రథసైతే

తీరని కోర్కెలు తేళ్ళయి మారిన మనసులు రాళ్ళయి
తీయని సహజీవనాన తిక్త ద్రవమే విషమై

క్రూరశివం మితులుమీర
కాకతి తోడేకవీర

యావదాంధ్ర రాజ్య స్మృతి అవంతయు మిగలని గతి
దావానల కీలల కొక ప్రవిమల గాథ సమిధైతే

మేధావులు మూగవోయి
మర్యాదస్తులు మ్రాన్పడి

ఏమయ్యా రెటుబోయారయ్యా ఓ కవులారా
ఏమైనా మీ ధర్మం ఏమరడం ఏం న్యాయం

గణపతి నఖ్య నిమిత్తం
కవి బ్రహ్మవర దౌత్యం

కాళోజీ దాశరథీ ఆళ్వార్‌స్వామి సినారె
కాహళులై దీపికలై కవిగట్టీ కథలల్లీ

ఎవడో సైతాన్ పాచిక
కెందరి బాధా వీచిక

వేలేళ్ళుగ చీలి చేతి వ్రేళ్ళలాగ ఒద్దికపడి
జిల్లేళ్ళకు పల్లేర్లకు జిల్లాయిలు కొట్టి మరల

ఆటవికం ఈ ప్రవృత్తి
అధునికం నాగరికం

పుద్రేపణ పెట్టినట్టి పుండాకోర్లెవరు వారి
పాతక దుర్మంత్రాంగం మాతృలోచనాత్రు వారి

వీర తెలంగాణానికి
వైరులు ఏకోదరులా

తగునా క్రౌర్యము పగతుర నగవులార్పగా జాలిన
తీవ్ర శౌర్యమీ సోదర తీరాంధ్రులపై జూపగ

నైజాం బూజన్న మోజు
నేటికి గూడా పోదా

ఈ అత్యాచారాలకు ఈ హత్యాకృత్యాలకు
ఈడిగిల బడింది జాతి ఈకలూడి పిట్ట భీతి

ఆంధ్రం సార్థక నామం
అంధక సీమా దేశం ?

స గీత

త్రై నీదేరా!
తె దేరా!
వే థ ఇదిరా –
వె పం నీదిరా!!

గోద లో
కృష్ణ లో
తుంగ లో
నీ ప్ర నయమే –
నీ జ యునురా!! ..

కాళే
శ్రీశై మే!
దక్షవా
ఈ త్రిలి ంగు
త్రిశిపుడ ..

పోరు న
పొందే వి
తప్పుకు
ఒప్పనా
జాతి నీతి ..

తేనెలోన
తల్లి గు
అన్నదమ్ము
నవ్వుబొట్టు
లెందుకు రా

ఆంధ్రత్వం
అధిక తప
అనవా అప్ప
భరవ వాడె
అదియేమను

-నెల్లంకొండ

హోళిక

— ఎం'ల్ రెడ్డి కృష్ణారెడ్డి

గ్రంథ సమీక్ష

ఉమర్ ఖయ్యాం

--ముద్దుకృష్ణ

వెల: 2.50
విశాలాంధ్ర ప్రచురణాలయం.
విజయవాడ-2

ఉమర్ రుబాయతులు తెలుగువారికి క్రొత్తకావు. ఎందరో కవులు ఇదివరకే తెలుగు చేశారు. బహుశా ముమ్ముందుకూడా చేస్తూనే ఉంటారు. రుబాయిత్‌ల ఆకర్షణ అట్టిది.

రామాయణ, భారత గాథలను ఎందరెన్ని విధాల రచించలేదు.

ఆత్మ, దేవుడు, స్వర్గ, నరకాలను గురించి మత కర్తలెన్నో సిద్ధాంతాలుచేసినా జిజ్ఞాసువు అయినమానవుని సంశయాలు తీరలేదు. తీరబోవు కూడా. ఏమంటే అ సిద్ధాంతాలన్నీ ఇసుక పేడలు కనుక.

ఈ మాటను ఈ యుగంలో అనడం తేలికే. వెయ్యి సంవత్సరాలక్రితం మూఢ విశ్వాసాలు రాజ్యం చేస్తున్నపాడు ఆ మాట అనటం కష్టం. ఖయ్యాం ఆ కష్టమైన పనే చేశాడు. అందునా అద్రసాయమైన సిద్ధాంత రూప - [illegible]మైన కవితా స్రవంతివిధాయ [illegible] ద్వారా

జిజ్ఞాసకు, సంశయానికి విలువ ఇచ్చే మానవ కోటి ఉన్నంతవరకూ రుబాయత్‌లకు విలువ ఉం[illegible].

పరమభక్తులకు సైతం. కష్టకాలంలో "కలడు కలండనెడువాడు కలడో లేడో" అని కించిత్ సంశయం రావటం కద్దు. అట్టి సంశయాన్ని ప్రతి ఒక్కని మనస్సులోనూ, పరమ ఛాందసునితో సహా, రేకెత్తించగల గేయాలు ఇవి.

తేటగీతాలలో తర్జుమా చేయటం ముద్దుకృష్ణ ప్రత్యేకత. ఇతఃపూర్వము తెలుగు చేసిన కవులు వృత్తాలను మాత్రమే ఎన్నుకున్నారు

'కాళ్ళక్రిందను జారును కాలమిట్టె
పుట్టబోవు రేపును, గిట్టినట్టి నిన్న
వీని తలపులబడి వృధా వేసటేల'

'చిత్రమగు లోకమిది పెద్ద సత్రమనుమి
గడియ కాలము ఇచటను గద్దెనెక్కి
దాయుసరి ఏలినట్టి సమ్రాజులెల్ల
రాలిపోయిరి నామ రూపాలు లేక'

ఉమర్ బోధలు ఇంతటితోనే పరిమితైతే "కారేరాజులు రాజ్యముల్ గలుగవే, గర్వోన్నతిన్ బొందరే, వారేరీ సిరిమూట గట్టుకొని పోవంజాలిరే" — అన్న భాగవత వాక్యంతో సమానమే.

మరొక విశేషముంది "వచ్చిపోయిన తర్వాత జరుగుకథను తెలిసికొనవలెనని ఆత్మకు తెలిపినేను. అకసందెల్లగావింపనంపినాను. అవల తావుల వెదకినా ఆత్మవచ్చి, లేదు నరకము స్వర్గమే లేదుసుమ్ము అన్నియును కూడా నాలోనే ఉన్న"వనెను.

కనుక

"చేత చిక్కిన చిల్లర స్వీకరించు
దూరతీరాల మ్రోగు దుందుభిని వినిన
తీయనా ఆశ ఉవ్విళ్ళ లూరినంత"
"నేగమి, లేవరేమి జీవితపు మధువు
పూర్తిగా పాత్రల ఇగిరిపోకముందె
ఏల సేవింప రాలస్యమేల యింక
అసగ ఒకగొంతు మధుశాల వినగనయ్యో"

ఇదీ ఖయ్యాము తత్వం.

పానశాల, సాఖీ, రుబాయతులలో ప్రధాన

[మిగతా 6 వ పేజీలో]

ఉత్తమ చికిత్స
ఏ కారణముల చేతనయినా దాంపత్య సౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే 15 పైసల స్టాంపుతో మమ్ములను సంప్రదించండి.

డాక్టరు ఎ. పూర్ణచంద్రరావు
D.F.N.F.U [illegible] R.A.M.P
సెక్సు స్పెషలిస్టు,
మ్యాజియండోర్డు,
గవర్నరుపేట, విజయవాడ-2

ప్రసాద్ సెల్యులాయిడ్ దువ్వెనలు
ప్రసాద్ ప్రభ గోల్డ్ (ఇరిడియం) కలములు
సోల్ స్టాకిస్ట్ ఏజంట్లు -
ప్రసాద్ డిస్ట్రిబ్యూటింగ్ ఏజన్సీస్
తెనాలి. (ఆంధ్ర)
జర్మన్, గోల్డు & కాపీ యింగ్ పాళీల కలములు దొరకును



అమృతాంజనము
బెణుకు నొప్పులను చప్పున తగ్గించే చల్లని మందు
☐ అమృతాంజనము పరిశుభ్రంగానూ త్వరగా చేయును నొప్పి వున్నచోట కొత్తగా రాస్తే చాలు
☐ అమృతాంజనము నొప్పిని త్వరగా తగ్గిస్తుంది ఇందులో అత్యంత శక్తివంతమైన పది ఔషధాలున్నాయి
☐ అమృతాంజనము రాసుకుంటే చల్లగా హాయిగా వుంటుంది ఇందులో కర్పూరం, మెంథాల్ మొదలైనవి చేరివున్నాయి
☐ అమృతాంజనము త్వరగా పనిచేస్తుంది ఒక్క సీసా ఎంతోకాలం పనిచేస్తుంది
75 ఏళ్ళగా ఇంటింటివైద్యమై మెరుగొందిన
అమృతాంజన్ లిమిటెడ్
AMRUTANJAN
AMR-15 Tel

'బొమ్మలు చెప్పినకథ' చిత్రంలో కాంతారావు, విజయనిర్మల.

చిత్ర సమీక్ష

సప్త స్వరాలు

భూలోకంలో అజ్ఞానంతో, అంధకారమైన జీవితాన్ని, గడుపుతూన్న మానవులను ఉద్ధరించేందుకు నారదుడు సరస్వతీ దేవినుండి శారదా పీఠాన్ని పొందివస్తున్న సమయంలో తనవెంటనున్న గంధర్వుడు-తన ప్రేయసి వైజయంతి వ్యామోహంలోపడి శారదా పీఠాన్ని జారవిడుస్తాడు.

కోపించిన నారదుడు వారి నిద్దర్నీ భూలోకంలో జన్మించవలసినదిగా శపిస్తాడు.

భూలోకంలో విద్యానంద సరస్వతుల వారికి మృత్యువు చివ్వలో - శాపం పొందిన గంధర్వుడు పసిబిడ్డగా దొరుకుతాడు.

వైజయంతి కూడా మృత్యువు చివరలో ఆ దేశపు రాజుకు పసిబిడ్డగా లభ్యమౌతుంది.

విద్యానంద సరస్వతులవద్ద సారంగుడనే పేరుతో గంధర్వుడు, రాజువద్ద దేవమనోహరిగా వైజయంతి పెరిగి పెద్దవారౌతారు.

ఈ పాటికే సారంగుడు - తన బాల్య స్నేహితురాలైన జయంతికి మనసిచ్చివేస్తాడు. కాని ఒకనాడు లతామండపంలో సారంగుణ్ణి చూసిన దేవమనోహరి అతన్ని ప్రేమిస్తుంది కాని సారంగుడు నిరాకరిస్తాడు.

విద్యానందసరస్వతులవారు అయోగ్యుడైన సారంగునిద్వారా శారదా పీఠాన్ని సంపాదించి లోక కళ్యాణంగావించాలని కృషిచేస్తుంటారు. అభేరి అనే మాంత్రికుడు కూడా శారదా పీఠాన్ని పొందాలని సారంగుణ్ణి సంగీత కచ్చేరి పోటీలో ఓడించి దాసునిగా చేసుకొని తన యత్నం పూర్తిచేసుకోవాలని యత్నించి విఫలుడై తిరిగి దాడీ మార్గంద్వారా యత్నిస్తుంటాడు. అయోగ్యుడైన మగవాడే శారదాపీఠాని పాతాళలోకంనుండి తీసుకురాగలడు.

సారంగుడు వివాహమాడితే శారదాపీఠం పొందేందుకు వీలు కాదని ఎరిగిన విద్యానంద సరస్వతులు జయంతి చనిపోయినట్లు సృష్టిస్తారు.

ఫలితం సారంగుడు పిచ్చివాడై పోతాడు. ఇది ఎరిగిన అభేరి - దేవమనోహరిని జయంతిగా చూపించి, సారంగుని మతి భ్రమణం పోగొట్టి శారదాపీఠం తెచ్చేందుకు పురికొల్పుతాడు.

శారదాపీఠం తెచ్చితే జయంతి బ్రతుకుతుందని తెలుసుకున్న సారంగుడు శారదా పీఠం తెచ్చేందుకు పయనమౌతాడు. జయంతికూడా మగవేషంతో సారంగుణ్ణి వెంబడిస్తుంది

మనసారా వలచిన ప్రేయసిని శిలగా దారపోస్తే శారదా పీఠం వుండేమార్గం సుగమం అవుతుందని కామసుందరీదేవి చెబుతుంది.

ఈ స్థితిలో జయంతి తన నిజ స్వరూపం బయటపెట్టి తన్ను శిలగా దారపోయ మంటుంది. సారంగుడు అలాగేచేస్తాడు

సారంగుణ్ణి వెంబడించి ఇదంతా చూస్తున్న అభేరి - రాకుమారిని సారంగుడివెంట పంపుతాడు.

అభేరి మాటలు నమ్మి రాకుమారి దేవమనోహరి శారదాపీఠం - సారంగుని నుండి తస్కరించి అభేరికి అందజేస్తుంది.

అంతే - అభేరి - దేవమనోహరిని - జయంతిని తీసుకొనిపరారై పోయేసమయంలో సారంగుడు అడ్డుపడి అందర్నీ రక్షిస్తాడు. తుదకు శారదాదేవి ప్రత్యక్షమై నారదుడి శాపకథచెప్పి, వైజయంతి చిహ్నమే జయంతిఅని కూడా తెలియజేస్తుంది. శారదా పీఠాన్ని భూలోకంలో ప్రతిష్ఠించి సుఖాంతముగా వెలయింప జేస్తారు

సారంగుడుగా కాంతారావు వైజయంతి, దేవమనోహరిగా విజయలలిత. జయంతిగా రాజశ్రీ. అభేరిగా సత్యనారాయణ, విద్యానంద సరస్వతులుగా నాగయ్య నటించారు. సారంగుని స్నేహితుడుగా రాజబాబు. అతని ప్రేయసిగా మీనాకుమారి నటించారు,

హేమా ఫిలిమ్సు బేనర్ క్రింద నటుడు కాంతారావు యీ చిత్రాన్ని నిర్మించారు. చిత్రానికి దర్శకుడు వేదాంతం రాఘవయ్య, సంగీతం టి వి. రాజు సమకూర్చారు. ఆంధ్రలో జ్యోతి పిక్చర్స్ వారు విడుదల చేశారు.

— విజయ

సంక్షిప్తవార్తలు

• తమిళనాడుముఖ్యమంత్రిగాఎన్నికైన శ్రీ కరుణానిధి, ఆయన మంత్రివర్గం గౌరవార్థం సౌత్ ఇండియన్ ఫిలింఛాంబర్ ఆఫ్ కామర్స్వారు ఫిబ్రవరి 17 వ తేదీన తమ భవన ప్రాంగణంలో తేనేటివిందు ఇచ్చారు.

• గౌరి ఫిలిమ్స్వారి తదుపరి చిత్రంపేరు "పానకాలు పర్వతాలు". ఇందులో కృష్ణ చంద్రమోహన్, రేలంగి, రాజ్ బాబు,రమణారెడ్డి, విజయనిర్మల, విజయలలిత, ఛాయాదేవి ముఖ్య పాత్రధారులు. దర్శకుడు పాలగుమ్మి పద్మరాజు. నిర్మాత యస్ భావనారాయణ.

• చక్రవర్తి చిత్ర వారి తదుపరి చిత్ర "మరో ప్రపంచం"లో అక్కినేని నాగేశ్వరరావు డిటెక్టివ్ పాత్రను ధరిస్తారు. ఇందులో దాదాపు వెయ్యి మంది పిల్లలు నటిస్తారు వీరిలో ఏడుగురు బాలురు. ఇద్దరు బాలికలు ముఖ్య పాత్రలను ధరిస్తారు. దర్శకుడు : ఆదుర్తి సుబ్బారావు.

• లోగడ "సంగీత లక్ష్మి" నిర్మించిన సీతా రామాంజనేయ ప్రొడక్షన్స్ నిర్మాత అమరా రామసుబ్బారావు ప్రారంభించిన "తోట రాముడు" సాంఘికచిత్రం షూటింగ్ ఈ నెల చివర్లో ఆరంభించబడ గలదు యన్. టి. రామారావు, కృష్ణకుమారి, నాగభూషణం ముఖ్యపాత్రధారులు. దర్శకుడు బి. ఎ. సుబ్బారావు.

• లోగడ అగ్గిమీద గుగ్గిలం" నిర్మించిన నవభారత్ ఫిలిమ్స్ నిర్మాత పి. యస్. ప్రకాశరావు ప్రస్తుతం నవభారత్ కంబైన్స్ బానర్క్రింద మరో జానపదాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో కాంతారావు, రాజశ్రీ, రాజనాల, ధూళిపాళ, ప్రభాకరరెడ్డి, రాజ్ బాబు, విజయలలిత, జ్యోతిలక్ష్మి ముఖ్య పాత్రధారులు. దర్శకుడు: జి. విశ్వనాథం. నిర్మాతలు: పి. యస్. ప్రకాశరావు, పి. రెడ్డిలు.

"వియ్యంకులు"

ప్రవీణా పిక్చర్స్ అనే నూతన నిర్మాణ సంస్థపై వేమతో పనోద్యమానమైన సాంఘిక చిత్రం ప్రారంభించబోతుంది. ఇందులో గుమ్మడి కృష్ణ, నాగభూషణం, అల్లు రామలింగయ్య, జమున, విజయనిర్మల, పండరీబాయి, ప్రభృతులు ముఖ్య పాత్రధారులు. కథ, మాటలు, వరప్రసాదరావు వ్రాశారు.

ఈయనే తొలిసారిగా ఈచిత్రం ద్వారా దర్శకుడిగా సైతం పరిచయం కానున్నారు. వి. యస్. ఆర్. స్వామి ఛాయాగ్రహణం నెరపుతారు. పెండ్యాల నాగేశ్వరరావు స్వరకల్పన చేస్తున్నారు. తోట కళా దర్శకత్వం వహిస్తారు.

"మేనుంచి షూటింగు ప్రారంభమౌతుంది. మార్చిలో పాటల రికార్డింగ్ ఆరంభం కానున్నది. ఒకవిధంగా చెప్పాలంటే చిత్రకథ ప్రమోజాత్మకమైనది. ప్రమోదాత్మకమైనది కూడా:"అని చెప్పారు నూతన దర్శకుడు.

"బందిపోటుదొంగలు" చిత్రంలో నాగేశ్వరరావు, జగ్గయ్య

'తక్ దీర్'

ఆంధ్రలో విడుదల

రాజశ్రీ ప్రొడక్షన్స [illegible] వారలకు బదులు గొప్పకథను [illegible] ఆడంబరానికి బదులు వాస్తవికతపై దృశ్యీకరించిన 'తక్దీర్' హిందీ చిత్రం ఫిబ్రవరి 21 న ఆంధ్రలో విడుదలయింది. విధివైచిత్రికి లోబడిన ఒక సంగీతోపాధ్యాయుని జీవితం గురించి ఈ చిత్రం తెలియజేస్తుంది.

ఈ చిత్రానికి నిర[illegible] తారాచంద్ బర్జాత్యా దర్శకుడు ఎ. సలాం సంగీతం : లక్ష్మీకాంత్, ప్యారేలాల్

ఆంధ్రలో రాజ[illegible]పిక్చర్స్వారు విడుదల చేశారు.



"రహస్యపోలీసు 333" చిత్రంలో జయశంకర్, విజయశ్రీ.

చిత్ర సమీక్ష

రహస్య పోలీసు 333

మద్రాసు నుండి బొంబాయి వచ్చిన బాబు అనే యువకుడు తన తాత వెంకటరత్నంను ఎవరో హత్య చేశారని, తన వద్దనున్న పెట్టెనుకూడా దొంగలు ఎత్తుకు పోయారని పోలీసులకు ఫోన్ చేశాడు. ఆ పెట్టెలో 10 కోట్ల రూపాయలు దాచిన రహస్య స్థలం ప్లాను యొక్క సగం ముక్క ఉంది. ఆ రెండవ సగం కోటీశ్వరుడు వెంకటరత్నం తన వద్దే ఉంచుకున్నాడు.

ఇన్స్పెక్టర్ ఆ యువకుడితోబాటు వెంకటరత్నం ఇంటికి వెళ్ళాడు. ఆశ్చర్యం! వెంకటరత్నం క్షేమంగా సజీవంగా ఇంట్లోనే ఉన్నాడు. బాబును మందలించి ఇన్స్పెక్టరు వెళ్ళిపోయాడు.

తన తాత హత్యచేయబడి ఉండటం కళ్ళారా చూశానని బాబు చెప్పినా ఎవరూ నమ్మలేదు. దారిమధ్యలో పరిచయమైన లీల అనే యువతి తప్ప.

బాబు, లీల ప్రేమించుకుంటారు. తన తాత ఇంట్లోనే బాబుపై హింసా ప్రయత్నాలు ఆరంభ మయ్యాయి. ఇనస్పెక్టర్కి ఈ విషయం చెబితే అతను బాబును పిచ్చివాడిగా జమకట్టాడు. ఇక ఒంటరిగా తన ప్రేయసి లీల, ఆమె అన్న రాజాల సహాయంతో ఈ రహస్య ఛేదనాన్ని ప్రారంభించాడు బాబు. అడుగడుగునా ఆపదలు ఎదుర్కొంటూ సాహసంతో సాగి ఆ నిక్కి సంబంధించిన ప్లానును సాధించాడు. ఇంతకీ ఈ బాబు ఎవరు అన్నది చివరి వరకూ రహస్యమే.

చక్కని సస్పెన్స్, అందాల వయ్యారుల సోయగాల వీచికలు, గోపాలం సంగీతంతో మనోహరంగా చిత్రితమైన చిన్మోయీ ఫిలింస్వారి ఈ చిత్రాన్ని పూర్ణావారు విడుదల చేశారు.

వసంతకుమార్ మాటలు, అనిసెట్టి పాటలు, వి. వి. రామన్ దర్శకత్వం నెరపిన ఈ చిత్రానికి నిర్మాత సి. ఎల్. నాయుడు.

భారతి రాధిక, విజయశ్రీ, కుమారి రాధ, జయశంకర్,చో, దేవర్లు ప్రధాన భూమికలు ధరించిన ఈచిత్రంలో ఆడవేషంలో "గుమ్మ చేయ రోజాపూవు నేనేలే" అంటూ ఎల్లారీశ్వరి గళంతో "చో" చేసిన నృత్యం బాగా నవ్విస్తుంది సుశీల, బాలసుబ్రహ్మణ్యంల యుగళం "వయసు మురిపించేనా", బాలసుబ్రహ్మణ్యం, కోరస్ "హే డిస్కాదియో" (క్లబ్ డాన్స్) పాటలు బాగున్నాయి.

— షాలిక్

ఆస్తులు - అంతస్తులు

యస్. వరలక్ష్మి ధనికురాలు. ఆమె భర్త రేలంగి ఎదురాడక పోవటంతో ఆమె మాటకి అడ్డేలేదు. ఆమెకు ఒక్కగానొక్క కుమార్తె వాణిశ్రీ, ఏకైక పుత్రరత్నం చలం ఉన్నారు. వాణిశ్రీ కళాకారుడైన కృష్ణను మనసిచ్చి తండ్రి అనుమతితో వివాహం చేసుకొంటుంది. కృష్ణ బీదవాడైనప్పటికి ఆత్మాభిమానం మెండుగాగల అభిమాన ధనుడు ఇల్లరిక మొచ్చి అత్త అనే ఈసడింపు మాటలకు ఓర్వలేక భార్యతో వేరుగా వెళ్ళిపోతాడు. ఈలోగా చలం రేగుపళ్ళు అమ్మే పడతి విజయలలితతో ప్రేమాయణం సాగిస్తూ ఆమెతో రాజకుమార్తెగా యింటికి తీసుక వచ్చి తల్లికి మెప్పు కొడతాడు. విజయలలిత ఆమిగులకు మడుగులొత్తుతూ ఎస్.వరలక్ష్మి సపర్యలు చేస్తుంది.

శ్రీ ప్రొడక్షన్స్వారు నిర్మించేపై సిరిదాయక సాంఘిక చిత్రానికి దర్శకుడు ఎ. రామచంద్రరావు నిర్మాతలు సుందర్లాల్ నహతా, డూండీలు.

సినియాత్ర

శ్రీ రాజ్ ఆర్ట్సు ఫిలిమ్స్

'విచిత్ర కుటుంబం"

మేటి నటీనటులు, కొడలు తీసంకేతిక వర్గము. వీళ్ళ కృషిని సమయపరిచే సిద్ధహస్తుడైన దర్శకుడు క[illegible] పాలిదిస్తున్న చిత్రము శ్రీ రాజ్ ఆర్ట్సు "విచిత్ర కుటుంబం."

అచిరకాలంలోనే ప్రజా హృదయాలను గెల్చిన యువనటుడు శ్రీ శోభన్బాబు ఈ చిత్రంలో ఒక ముఖ్యమయిన పాత్ర పోషిస్తున్నాడు. చిత్రంలో ఇతని రక్తం పంచుకు పుట్టిన అన్నగా శ్రీ నాగభూషణం ప్రేమ, వాత్సల్యాలను పంచిపెట్టి పెంచిన అన్నగా శ్రీ ఎన్. టి రామారావు నటిస్తున్నారు.

పేరుకు అన్నదమ్ములైనా, ప్రవృత్తులో ఎవరికి వారుగా నాగరాజు (నాగభూషణం) రాఘవ (శోభన్బాబు) వుంటారు.ధన కాంక్ష- అధికార కాంక్షలే పరమావధిగా చేసుకొని నెగ్గుకొస్తుంటాడు నాగరాజు. రాఘవ అలా కాక, విద్యా కాంక్షతో పై చదువుకు రష్యా వెళ్ళి అక్కడనే "జూలి" (షీలా) అనే తెలుగు భాషాధ్యయనం చేసిన కన్యను వివాహమాడి, అనురాగాలకు అవధులు లేవని నిరూపిస్తాడు. తోబుట్టువు అమోదించదని తెలిసినా, ఆదుకోడానికి రాజశేఖరం అన్నయ్య వున్నాడులే అనే ధైర్యంతో అలాచేసి మాతృభూమికి ఆసెతో తిరిగి వస్తాడు - హైదరాబాదులో దిగీదిగడం తోటే రాజశేఖరం అన్నయ్యకు తన వునికి తెల్పుతూ రమ్మని జాబు వ్రాస్తాడు.

అనుకున్నట్లు ఆయన తనుచేసిన పనిని సహృదయంతో ఆమోదించి దంపతులను వెంటపెట్టుకొని తన యింటికి తీసుకెళ్తాడు. ఈపెళ్ళి నూటికి నూరుపాళ్లు తనకు సమ్మతం కాకపోయినా, లోకం కళ్ళకు గంతలు కట్టడానికి ఎంతో సంతోషించినట్లు నటించి, నవదంపతులను తన యింటికి తీసుకెళ్ళాడు నాగరాజు.

వాళ్ళ వినోదానికి అన్నట్లు ఒక పెద్ద నాట్య ప్రదర్శన ఏర్పాటు చేస్తాడు. యీ నాట్యం యీ చిత్రాని కొక ఆభరణం. సంగీత దర్శకుడు శ్రీ టి. వి. రాజు అత్యంత ఆకర్షణీయంగా బాణీలుగా రూపొందించారు. దర్శకుడు కె యస్ ప్రకాశరావు.

"లవ్ ఇన్ ఆంధ్రా" చిత్రంలో విజయలలిత, కృష్ణ,విజయనిర్మల.

చిత్ర సమీక్ష

లవ్ ఇన్ ఆంధ్ర

మాతృదేశ రహస్యాలను శత్రుసేనలకు అమ్మజూపే దేశద్రోహులను ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఎదుర్కొంటూ గౌరవాన్ని నిలబెట్టడానికి దేశభక్తుల ప్రయత్నాలను ఇతివృత్తంగా తీసిన చిత్రం "లవ్ ఇన్ ఆంధ్ర".

దేశం కోసం అసువు లర్పించిన మేజర్ నాయుడు కొడుకులు శేఖర్ (కృష్ణ), శంకర్ (శేషగిరి). శేఖర్ భారతప్రభుత్వ గూఢచారి శంకర్ అంతర్జాతీయవిమానశాఖలో పైలెట్ వుంటూ విదేశీ గూఢచారి సంస్థకు రహస్యాలు అందిస్తూ వుంటాడు. జాక్సన్ అనే గూఢచారిని పట్టుకోవలసిందిగా శేఖర్కు ఇవ్వబడుతుంది.

స్వదేశంలోవున్న గూఢచారి సంస్థ "సిల్వర్ హెడ్" అనే నాయకుడు, రాజా (రాజనాల) సహాయంచేస్తూవుంటాడు. రాజాకు కాంతి(అనూరాధ) కళ(విజయల[illegible] మాల (విజయనిర్మల) అనే కూతుళ్ళు వుంటారు. శేఖర్, మాలా, శంకర్, కళలు ప్రేమించుకుంటారు. శేఖరు అసిస్టెంట్ ఉండేల్ (రాజబాబు) సిల్వర్ హెడ్ ఒక ఆశ్రమం స్థాపించి ఒక యోగిగా నటిస్తూవుంటాడు. దీనికి పోషణకర్త రాజా.

అలాగే ఇంకొక గూఢచారి (రామకోటి) మరొక సంస్థను స్థాపించి గూఢచారి కలాపాలను సాగిస్తూవుంటాడు.

అనేక లక్షలు విలువచేసే రహస్య పత్రాలు ఒకపక్షి బొమ్మద్వారా భారతదేశానికి రవాణా అవుతూ వుంటాయి. వాటిని శత్రువులనుంచి శేఖర్, అతని అసిస్టెంట్ ఉండేల్ పట్టుకుంటారు. కాని ఒక పోలీసు ఇన్స్పెక్టర్ హత్యచేయబడతాడు.

కథ మధ్యలో అనేక మలుపులు తిరుగుతుంది. చిత్రం చివరలో శేఖర్ గూఢచారుల ముఠాను బంధిస్తాడు. కాని రాజా, కళలు సిల్వర్ హెడ్ చేతిలో మరణిస్తారు.

ఇంకా ఈ చిత్రంలో మిక్కిలినేని, శ్రీకాంత్, టి. జి. కమలాదేవి, సాధన, జ్యోతిలక్ష్మి నటించారు.

గౌరి ఆర్ట్ ఫిలిమ్స్వారు సమర్పించగా మాటలు, పాటలు శ్రీశ్రీ, డా. నారాయణ రెడ్డి, దాశరథి సమకూర్చారు. ఎస్. భావ నారాయణ నిర్వహణలో రవి దర్శకత్వంలో సత్యం సంగీతంతో ఈ చిత్రం రాజశ్రీ పిక్చర్స్ద్వారా ఆంధ్రలో విడుదలైంది.

— మోహన్

ప్రసాద్ ఆర్ట్స్ వారి "సత్తెకాలపు సత్తెయ్య" లో చలం, విజయలలిత

అర్థికరంగం

(4 వ పేజీ తరువాయి)

గాక, విదేశాలనుండి క్రూడాయిల్ దిగుమతులను ఈ కంపెనీలు పెంచడం, తద్వారా మన నూనెపరిశ్రమకు దెబ్బతగలడం తథ్యం.

విదేశీ నూనె కంపెనీలు పదే పదే తమ అధిక్యతను పెంచుకోవడం కోసం, తమ లాభాలను పెంచుకోవడం కోసం వేస్తున్న ఈ ఎత్తుగడలను వమ్ము చేయాలంటే ఈ విదేశీకంపెనీలనుజాతీయంచేసివేయాలి, అంత వరకు ఈ కంపెనీల ఉత్పత్తుల పంపకాన్ని గూడా వాటి అధీనంలోనుండి తీసివేసి భారత ప్రభుత్వ నూనె కార్పొరేషన్కు అప్పగించడం మంచిది.

• • •

ప్రభుత్వ రంగంలో అత్యంత ప్రధానమైన యంత్ర పరికరాల ఫ్యాక్టరీలలో హిందూస్తాన్ మెషిన్టూల్స్ కంపెనీ ఒకటి బెంగుళూరులో ఉన్న ఈ భారీ యంత్రాగారంఉత్పత్తిశక్తి 1967-68 లో నూటికి 60 వంతులు వృధాగాపడిఉంది. గత సంవత్సరం ఉన్న ఆర్డర్ల మేరకు ఈ సంవత్సరం పని జరిగింది. ఆకారణం వలననే నూటికి 40 వంతులు ఉత్పత్తి ప్రమాణం మేరకైనా పనిబడిఉంది. 1956-57 లో ఉత్పత్తి ప్రారంభమైన దగ్గరనుండి ఇంత తక్కువ ఉత్పత్తి ఎప్పుడూ జరుగలేదు. 1966-67లో ఈ కంపెనీ 1 కోటి 26 లక్షలు లాభం సంపాదిస్తే 67-68 లో రు. 65లక్షల 95 వేలు నష్టంపొందింది.

దేశంలో ఏర్పడిన పారిశ్రామికమాంద్యం వలనా, ముఖ్యంగా ఇంజనీరింగ్ పరిశ్రమలలో ఏర్పడిన మాంద్యం వలన అత్యంత అమూల్యమైన ఈ భారీ యంత్ర పరిశ్రమ ఈవిధంగా దుస్థితిపాలైంది. తగినంత డిమాండు లేక ఈ యంత్రాగారంలో తయారైన యంత్రాలు, యంత్ర పరికరాలు 1965 మార్చినాటికి 2 కోట్ల 98 లక్షల విలువగలిగిన విడుదలకాకుండా నిలబడి ఉన్నాయి.

రష్యాలో హాలీవుడ్ చిత్రాలుచూపరా?

— ఫెలిక్స్ అన్ద్రెయేవ్

స్థూలంగా చెప్పాలంటే, "పారమౌంట్", "ట్వంటియత్ సెంచరీ ఫాక్స్" "యునైటెడ్ ఆర్టిస్టు" "వార్నర్ బ్రదర్స్" లాంటి పేరుపడ్డ కాలిఫోర్నియన్ ఫిలిమ్ కంపెనీలు విడుదల చేసిన చిత్రాలన్నింటినీ "హాలీవుడ్ సినీమా" అనవచ్చును. కాని ఈ పెద్ద సినిమా గుత్త సంస్థలు ప్రపంచ మార్కెటును ముంచెత్తుతున్న అధిక భాగం సినీమాల మూలంగా "హాలీవుడ్" అన్న పదానికే మచ్చ ఏర్పడింది. ఈ చిత్రాలు దురంతర చర్యలను మహాత్కార్యాలుగా, హంతకులను మంచి వీరులనుగా, మానవ జాతికే అలంకార ప్రాయులనుగా చిత్రిస్తున్నాయని "న్యూయార్క్ టైమ్స్" సినీమా సమీక్షకుడు బాస్లే క్రౌదర్ ఒప్పుకోవలసివచ్చేటట్లున్నాయి. వానిలో అవ్యక్తికభాగం ప్రేక్షకులు ఈ 'వీరుల్ని' ఆమోదించేటట్లు మానసికంగా తయారు కావడం విచారకరం. ఆ చిత్రాల లోని భయానక 'వీరకృత్యా'లకు దన్నట్లు కొడుతున్నారు. అందమైన రంగులలో, పెద్ద తెరలమీద కనబడుతున్న ఆ హత్యాచర్యలు చూసి, యువజనులు వానిలాగే తాము చేయాలనుకొంటారని ఆ సమీక్షకుని భయం.

అమెరికాలో నేరాల సంఖ్య బాగా పెరిగిపోతున్నదని చూపే లెక్కలు చూస్తే, ఆ భయం సకారణమేననుకోగలం. సాధారణ అమెరికనును సంకోచం ఎరగని మారణహంతకుడిగా, వియత్నాంలో ముసలివాళ్ళని, స్త్రీలను, పిల్లల్ని చంపడంలో వియత్నాము ప్రజలమీద భయానకములైన బాంబులు వెయ్యడంలో ఏ మాత్రమూ వైక్లబ్యం చెందని వాడినిగా చిత్రించడంలో సినిమాలూ, టెలివిజన్ వంటి సమూహ వినోద సాధనాల పాత్ర చాలా అధికం.

ఈ మాదిరి చిత్రాలను సోవియటు ప్రేక్షకులు హర్షించరు. జేమ్స్బాండ్ చిత్రాలను [illegible] భిన్నం అయిన సినిమాలకు వారు అలవాటుపడ్డారు. జేమ్స్బాండు చిత్రాలు [illegible] నేనుచూశా, వానినిమెచ్చుగా పెట్టుకొని [illegible] మాదిరి ఫిలిములంటే మా ప్రేక్షకులకు [illegible] అసహ్యమో చెప్పాను.

జేమ్స్బాండ్, సూపర్ ఏజంట్ 007 [illegible] నటుడుగాని, చురుకైన వాడుగాని, [illegible] అంటే భయం లేనివాడుగా కనిపిస్తాడు. ఈ పాత్రను నిర్వహించిన సీన్ కానరీ ఎంతో బాగా నటించినా ఆ పాత్ర మనకి నచ్చలేదు. ఎందుచేత?

ధనమే జేమ్స్బాండ్ దైవం

స్త్రీ విషయంలో అతని వ్యవహారం చూడండి. నాకు ముప్పయ్యయిదు ఏళ్ళున్నాయి. ఆడపిల్లలూ, ఆడవాళ్ళతో పెద్ద మనిషిలాగా వ్యవహరించమని మా అమ్మ చెప్పేది. అదింకా మరచిపోలేదు. గోల్డు ఫింగర్ ప్రారంభంలో జేమ్స్బాండ్ బహు చాకచక్యంతో తన తలకు ఒక స్త్రీ తలను మాటుపెట్టుకొని పొంచివున్నట్లు కనబడుతుంది. ఆమె అతనికి సర్వప్రథమంగా తన వృత్తి విజయానికి ఒక సాధనం. రెండోది తన కామ ప్రవృత్తి తీర్చుకొనే సాధనం. అంతేకాదు. కేవలం ధనమే జేమ్స్బాండ్ దైవమని. దానిని సంపాదించడానికి ఎంతెంతో సాహసిక కృత్యాలకు తలపడతాడని నాకనిపించింది. వానికి అంతకన్న వేరు కారణాలు లేవు. వున్నట్లు చూపలేదు. కాని, గూఢచారులెందరో వీరులుగా నిరూపించుకొన్న వారున్నారు.

నాజీలలో అమెరికన్లూ వున్నారు. వారు రెండో ప్రపంచ యుద్ధ కాలంలో ఫాసిస్టుసైన్యాల వెనుకభాగంలోపని చేశారు, ఉన్నత,మిత్రశక్తులయాంకోసంమృత్యువును ధిక్కరించి నిలబడ్డారు. జేమ్స్బాండ్కి ఏ ఆదర్శాలూ లేవు. అతడి వీర కృత్యాలకు ఆటంకంగా వున్నట్లు చూపబడిన దెవరు? వారు 'దుష్టులైనవిదేశీయులు', సాధారణంగా "ఆసియా" వాళ్ళయివుంటారు" వారినతడు డజన్ల లెక్కని మట్టుపెట్టేస్తాడు. ఆ విధంగా ఆ మనుష్యుల్ని హీనులనుగా మోటువాళ్ళనిగా, దుష్టుల్నిగా, వారి చేతుల్లో చావడానికి అర్హులైనవారినిగా ప్రేక్షకుల మనస్సులకు తోచేటట్లు చేయబడుతుంది.

కమ్యూనిస్టు దేశాలపై నిందా ప్రచారం

పైగా కమ్యూనిస్టు దేశాలనుంచి చొరబడ్డ గూఢచారుల కుట్రలూ. కుహకాలవలననే ప్రపంచంలోఇంత దుఃఖం వున్నట్లుతో పంచ చేస్తున్నారు. జేమ్స్బాండ్ చిత్రాలు చాలవానిలో ఇదే భావం. వీనిని చాలామంది యువకులు చూస్తారు. వారి అభిరుచులకు వీలుగా ఈ నిరంతరోత్సాహి, బలిష్టుడూ, మేధావంతుడూ అయిన పాత్ర సృష్టించబడింది. అయితే అతడు చేసే ప్రతి పనిలోనూ అభివృద్ధికరమైన ప్రతి విషయంమీదా అంత విషం ఎందుకక్కాలి? చివరకు పట్టి చౌకబారు, రొమ్ముగుంట. దుష్ట ప్రచార పత్రికల వాసన దానికి ఎందుకుండాలి? అల్లాంటి చిత్రాలలో లవలేశాలు వెతకకూడదు. చూసీచూడనట్లు పోనివ్వాలంటారు కొందరు?

మానవుణ్ణి చంపడం ఎంత తేలికో మిలియన్లకొద్ది మంది బాలబాలకులకు సులువుగా చెప్పే ఫిల్ములను చూసీచూడనట్లు వదిలెయ్యగలమా? మనుష్యుల్ని చంపడమేకాదు. ఔచిత్యజ్ఞానాన్నీ నమడిరి వావరం కన్న భిన్నంగా చూపించే ప్రాథమిక మానవనైతిక సూత్రాలనూ జేమ్స్బాండ్ చిత్రాలు చంపేస్తున్నాయి. నాయక వ్యతిరేక లక్షణాలుగల ఈ హాలీవుడ్ పాత్రను నిర్మాతలు ఎంత ఆకర్షకంగా చిత్రించినా అది అసమ రాతియుగాలపుదే. ఈ ప్రపంచం బలహీనుడిని. వాడే నేరమైనా చేయవచ్చు. ఆ సంపత్తిని సంపాదించేందుకు బలహీనులపై ఎన్ని దౌర్జన్యాలేనా చేయవచ్చును.

అయితే హాలీవుడ్ చిత్రాలన్నీ యిట్లాంటి హానితెచ్చే చెత్తకావని మనకు తెలుసు. కొద్ది కాలంక్రితం మా దేశంలో "ది గ్రీక్ జోర్బా" అనే చిత్రం చూశాం. ఈ అద్భుత చిత్రం 'ట్వంటియత్ సెంచరీ ఫాక్స్' కంపెనీది. మిహాలిస్ కొకొయనిస్ నిర్మాత. హాలీవుడ్లో స్టాన్లీ క్రామర్ తీసిన ఫాసిస్టు వ్యతిరేక, జాతివాద వ్యతిరేక చిత్రాలు 'నూరెంబర్గ్ జడ్జిమెంట్', 'ది డిఫయంట్ వన్స్' లాంటి ఫిలిములను చూసి మన ప్రేక్షకు లెంతో ఆదరించారు.

హాలీవుడ్ లోనూ మంచి చిత్రాలున్నవి

అట్లాంటి చిత్రాలు గత కొద్ది ఏళ్ళలో మన తెరమీద చాలా ప్రదర్శింపబడ్డాయి. అందుచేత హాలీవుడ్ చిత్రాలన్నింటినీ సోవియట్ యూనియన్లో అసహ్యించుకొంటారన్నది నిజంకాదు. సోవియటు యూనియన్లో ప్రదర్శించేందుకు విదేశాలనుంచి ఫిలిములను కొనే సంస్థ "సోవెక్స్పోర్ట్ ఫిలిమ్"కు హాలీవుడ్ చిత్రాలు కొనుక్కోకుండా ఆటంకాలు కలిగిస్తున్నారు. ఉదాహరణకి కొద్దికాలం క్రితం "సోవెక్స్పోర్టు"

ఫిలిమ్ కంపెనీ చిత్రాలు కొనుక్కో సిద్ధులైన ఫిలిమ్ నిర్మాతల ఈ దోష్ట ఏర్పడింది.) చిత్రాలు కొనమని నిషేధించింది. వానిలో "ది మోస్టు వర్రీటీ. అయితే ఈ ఫిలిము విదే శాంగ శాఖవారి 'బ్లాక్లిస్టు'వనీ, వానిని ప్రత్యేకమైన [illegible] దానికి వీలు లేదని తెలిసి

మన ఆదర్శాలకు బానిసీ, రంగుభేదం, దౌర్జన్యం చేవాదికి నేరాల్ని, నేరగాళ్ళని 'సద్గు వాళ్ళని మెచ్చుకొనే శ్వరం, తన కాయుష్యం. [illegible] అంతా బావనీ అవి సోవియట్ తెరమీద స్థానంలేద

గ్రంధసమీక్ష

(5 వ పేజీ తరువాయి)

భాగస్వాములైనా, ఉపుర్ బోధలు పరిమితం కాలేము. జీవితాన్ని సమ్మ అనుభవించాలి, లేనిపోని మూఢవి వృధ్ధాప్యయాన పడరాదన్న సాంఘి దృక్పథాలకివి ప్రతిబింబాలు.

"అదిగోచుక్కలు క్రుంకెను, యాత్రికులు శూన్యమునకు ప్రయ మతమౌఢ్యాన్ని సడలించట వాదం చరిత్రలో ఎంతో పాత్ర

ఖయ్యాం రుబాయతులు ఇకముందు కూడా ఈ సంద ఉంటాయి. అదే రుబాయతు ముద్దుకృష్ణగారి గీతా భావస్ఫోరకంగా ఉన్నాయి. మీద ముద్రణ

"గ్రకీనుస్టారు" చిత్రంలో రామారావు, కాంచన

'ఇంతకామ్' చిత్రంలో సాధన-హెలెన్.

' చిత్రంలో తరుణబోస్, నిరుపరాయ్

ప్రణాళికా బద్ధ దేశాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వ తిలోదకాలు

ఆర్థిక రంగం పుంజుకొంటున్న దెక్కడని లోక్ సభలో శ్రీ యోగీంద్రశర్మ ప్రశ్న

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

రాష్ట్రపతి తన ప్రసంగంలో ప్రస్తావించిన అనేక అంశాలు నిరాశా జనకంగా వున్నాయని కమ్యూనిస్టుపార్టీ సభ్యులు శ్రీ యోగీంద్ర శర్మ నేడు లోక్ సభలో అన్నారు

రాష్ట్రపతి ప్రసంగంపై జరుగుతున్న చర్చలో ఆయన ప్రసంగిస్తూ ఈ విమర్శ చేశారు.

ఆయన యింకా యిలా అన్నారు:

"ఆర్థికరంగం పుంజుకుంటున్నదని ఆయన చెప్పారు. అయితే దారిద్ర్య భారం క్రింద యింకా నలిగిపోయి మూలుగుతున్న శ్రామిక ప్రజలను చూస్తూనే వున్నాం. బిర్లాలు. టాటాలు అధికంగా పుంజుకొంటున్నారని రాష్ట్రపతి ప్రస్తావిస్తున్నారో నాకైతే తెలియడం లేదు.

పురోగతి, అభ్యుదయం అంటూ రాష్ట్రపతి ప్రసంగించారు. అయితే అవసరాల ప్రాతిపదికపై కనీస వేతనం యివ్వమని అభ్యర్థించిన ప్రభుత్వ ఉద్యోగులను తుపాకి గుండ్లకు ఎరచేసిన విషయం ఆయన చూడలేక పోయారు.

ఏప్రిల్ ఒకటినుండి అమలులోకి రానున్న ప్రణాళికను రాష్ట్రపతి ప్రస్తావించారు. అయితే అది ప్రణాళికా సంఘం రూపొందించిన ప్రణాళిక జాతీయ ప్రణాళికకాదు. ప్రభుత్వం ప్రణాళికాబద్ధ దేశాభివృద్ధికి తిలోదకాలు యిచ్చింది.

రాష్ట్రపతి స్వదేశీ ఉద్యమాన్ని ప్రస్తావించారు. భారత పారిశ్రామికాభివృద్ధికి పెట్టుబడి పెట్టేందుకు రండని అని విదేశీ పెట్టుబడిదారులను ఉప ప్రధాని ఆహ్వానించడం పట్ల ఆయన కలత చెందారు. గాంధీ శతజయంతి సంవత్సరం అయిన ఈ యేడాదిలో అయినా భారత ఆర్థిక వ్యవస్థపై విదేశీ పెట్టుబడుల కబంధ హస్తాలను సడలించడానికి ప్రయత్నించగలగలేమా, అని సూటిగా ప్రశ్నిస్తున్నాను."

కాంగ్రెసు సభ్యుడు శ్రీ మృత్యుంజయ ప్రసాద్ యీ రోజు చర్చను ప్రారంభిస్తూ ఈ మధ్యంతర ఎన్నికల తరువాత కేంద్ర రాష్ట్ర సంబంధాలకు అధికతర ప్రాముఖ్యం వుందనీ ఉభయుల మధ్య ఉద్రిక్తతలు సడలించడానికి తగు పద్ధతులు రూపొందించాలని అన్నారు.

జనసంఘం సభ్యులు శ్రీ బలరాజ్ మధోక్ ప్రసంగిస్తూ గత 20 సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్య పరచిందని అన్నారు.

శ్రీమతి సుధారెడ్డి (కాం) శ్రీ సంబంధం (డి. యం. కె) చర్చలో పాల్గొన్నారు.

నాథ్ పాయ్ బిల్లుపై చర్చ వాయిదా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

నాథ్ పాయ్ రాజ్యాంగ సవరణ బిల్లుపై చర్చను వాయిదా వేయాలని యస్. యస్. పి. సభ్యుడు శ్రీ మధులిమాయే చేసిన సూచనను లోక్ సభ ఆమోదించింది.

సభా నాయకునితో సంప్రదించి బిల్లుపై చర్చకు ఒకరోజు కాని. లేక ఎక్కువరోజులు కాని కేటాయించ వలసిందిగా శ్రీ లిమాయే స్పీకర్ ను కోరారు.

ప్రభుత్వం తరఫున మధులిమాయే సూచనను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, న్యాయశాఖామంత్రి శ్రీ పి. గోవిందమీనన్ లు అంగీకరించారు. బిల్లుపై చర్చను మరొక రోజు జరపవచ్చునని వారు అన్నారు.

ప్రాథమిక హక్కులను సవరించేందుకు పార్లమెంటుకు అధికారం వుండాలని శ్రీ నాథ్ పాయ్ బిల్లు కోరుతుంది గోలక్ నాథ్ కేసుపై సుప్రీం కోర్టు తీర్పు యిచ్చిన అనంతరం శ్రీ నాథ్ పాయ్ ఈ బిల్లును 1967 ఏప్రియల్ లో ప్రవేశ పెట్టారు. నాథ్ పాయ్ బిల్లును ప్రభుత్వం. సూత్రప్రాయంగా అంగీకరించి నందువలన. బిల్లుపై చర్చ జరిపేందుకు ప్రభుత్వం యిష్టమైన రోజును కేటాయించవచ్చునని శ్రీ లిమాయే అన్నారు.

విజయవాడలో అగ్ని ప్రమాదం

60 పాకలు దగ్ధం

విజయవాడ. ఫిబ్రవరి 21

విజయవాడలోని బందరు కాలువ గట్టువద్ద లీలామహల్ వెనుక ప్రాంతం ఈ రోజు రాత్రి అగ్నిప్రమాదం సంభవించి దాదాపు 60 పూరిపాకలు దగ్ధమయ్యాయి.

ప్రమాద వార్త అందినవెంటనే అగ్నిమాపక దళాలు ప్రమాద స్థలాన్ని చేరుకుని రెండు గంటలలో మంటలను అదుపులోకి తెచ్చాయి. మంటలను ఆర్పటంలో నాలుగు అగ్నిమాపక దళాలు పాల్గొన్నాయి.

అగ్నిమాపక దళాలకు అధికారులు శ్రీ సత్యనారాయణమూర్తి, శ్రీ యం. డి. నజీరుద్దీన్, శ్రీ జయ విజయరావులు నాయకత్వం వహించారు.

భారత సేవక్ సమాజ్ పై విచారణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

భారత సేవక్ సమాజ్ వ్యవహారాలపై విచారణ జరిపించడానికి కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు మాజీన్యాయమూర్తి శ్రీ కపూర్ నాయకత్వాన ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు.

వ్యవసాయకార్మికులకు కనీస వేతనం

రాష్ట్రాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మాదిరిగా వ్యవసాయ కార్మికుల రోజువారీ వేతనాన్ని రు. 3-10 నిర్ణయించ వలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను సూచించటం జరిగిందని కార్మికశాఖామంత్రి శ్రీ జైసుఖ్లాల్ హాథీ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

ఇతర ఉద్యోగాలలో నైపుణ్యతలేని కార్మికులకు రోజువారీ వేతనం 2 రూపాయలకన్న తక్కువగా ఉండరాదని, ఇటీవల కనీస వేతన చట్టంపై జరిగిన సదస్సు చేసిన సిఫార్సును రాష్ట్ర ప్రభుత్వాల పరిశీలనకు పంపించటం జరుగుతుందని శ్రీ హాథీ అన్నారు.

ఈ సిఫార్సు రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనకు పంపవద్దని శ్రీయుతులు బాలచంద్ర మీనన్. మురహరిలు కోరారు. కనీస వేతనాన్ని 2 రూపాయలుగా నిర్ణయించటం అర్థరహితమైనదని వారు అన్నారు. గోష్టిలో పాల్గొన్నవారికి జీవనపరిస్థితులు ఏమీ తెలియవని వారు విమర్శించారు. 2 రూపాయలు చెల్లించాలని కోరటం కనీసమని. అయితే దాని అర్థం ఎక్కువ వేతనాలను చెల్లించరాదని మాత్రం కాదని శ్రీ హాథీ అన్నారు.

జాతీయ కనీసవేతన నిర్ణయంపై జాతీయ లేబర్ కమిషన్ నివేదిక కొరకు ప్రభుత్వం ఎదురుచూస్తున్నదని శ్రీ హాథీ అన్నారు. బహుశా నివేదికను ఏప్రియల్ లోకాని, మార్చిలోకాని సమర్పించటం జరుగుతుందని అన్నారు.

గుంటూరు జిల్లాలో విద్యార్థుల హాజరు

విజయవాడ, ఫిబ్రవరి 21

గుంటూరుజిల్లాలో ఒకటి రెండు చోట్ల తప్ప మిగిలిన అన్ని కళాశాలలు పాఠశాలలు ఇతరవిద్యాసంస్థలలో విద్యార్థులు మామూలుగానే తరగతులకు హాజరవుతున్నారని ఇక్కడ అందిన సమాచారం ప్రకారం తెలుస్తున్నది.

గుంటూరులో నేడు పాలిటెక్నిక్ కళాశాలతో సహా ఎ. సి. కాలేజి, పోస్టుగ్రాడ్యుయేట్ సెంటర్, ఇతర హైస్కూళ్ళు మామూలుగా పనిచేశాయి. హిందూ కాలేజిలో మొదట కొంతమంది సమ్మె చేయదలిచారు. కాని తరువాత మధ్యాహ్నం మామూలుగా తరగతులు జరిగాయి

జిల్లాలో నరసరావుపేట, ఒంగోలు, చిలకలూరిపేట, బాపట్ల, మాచర్ల, పెదనందిపాడు, అమరావతి కళాశాలల్లో విద్యార్థులు తరగతులకు హాజరైనట్లు ఇక్కడికి అందిన సమాచారం తెలుపుతున్నది.

హైదరాబాద్ లో

హైదరాబాద్, ఫిబ్రవరి 21

జంటనగరాలలోవున్న అనేక ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు నేడు గైరుహాజరు అయ్యారు. వెళుతున్న బస్సులపై రాళ్ళు రువ్వారు.

అబిడ్సు సెంటర్ లో కొంతమంది విద్యార్థులు బస్సులపైన, దుకాణాలపైన రాళ్ళు రువ్వడంతో బస్సులో ప్రయాణం చేస్తున్న ఒక వృద్ధురాలికి, ఒక కుర్రవాడికి బాగా దెబ్బలు తగిలాయి. ఆ కుర్రవాడిని పోలీసులు ఆసుపత్రిలో చేర్చారు. మహబూబ్ కళాశాల ప్రాంతంలోకూడా రాళ్ళు రువ్వినట్లు వార్తలందాయి. ప్రైవేటు విద్యాసంస్థలు మామూలుగా పనిచేశాయి.

సహచరులతో శ్రీ సి.బి.గుప్తా చర్చలు

లక్నో, ఫిబ్రవరి 21

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ నాయకులు శ్రీ సి. బి. గుప్తా నేడు తనపార్టీ సహచరులతో మంత్రివర్గ ఏర్పాటు విషయమై చర్చలు జరిపారు. శ్రీ గుప్తా కాంగ్రెస్ శాసనసభ పార్టీనాయకునిగా ఫిబ్రవరి 25వ తేదీన జరిగే నాయకత్వ ఎన్నికలో ఎన్నికవుతారని భావిస్తున్నారు

శ్రీ గుప్తా మంత్రివర్గ సభ్యుల జాబితాను ఫిబ్రవరి 25న కాని, 26వ తేదీ మధ్యాహ్నం కాని గవర్నర్ కు సమర్పిస్తారని భావిస్తున్నారు

యువ కాంగ్రెసు నాయకులకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం యిచ్చేందుకు శ్రీగుప్తా ఎక్కువ సుముఖతగావున్నారు. మొదటివిడతలో మంత్రివర్గ సభ్యుల సంఖ్య చిన్నదిగా వుండటం మంచిదని ఆయన అన్నారు. అవసరమయితే మంత్రివర్గాన్ని తరువాత విస్తరింపచేయవచ్చునని ఆయన పేర్కొన్నారు.

ఖుల్నా కాల్పులల్లో 8 మంది మృతి

ఢాకా, ఫిబ్రవరి 21

తూర్పుపాకిస్తాన్ లోని ఖుల్నా పోలీసు కాల్పులలో నేడు మరో 8 మంది చనిపోయారు. ప్రదర్శకులు ఒకపోలీసును చావగొట్టారు. సంఘర్షణలో 20 మంది ప్రదర్శకులు, 6గురు పోలీసులు గాయపడ్డారు.

20 వేల మంది ప్రదర్శకులు. కమ్యూనికేషన్ల మంత్రి ఖాన్ ఎ. సాబూర్ గృహానికి నిప్పు అంటించి, మంటలు ఆర్పటానికి వచ్చిన అగ్నిమాపక దళాలను అపుచేయడంలో యీ రక్తపాతం జరిగింది.

కార్యాచరణ సమితి సమావేశం

అయూబ్ ప్రకటన వార్త తెలియటంతోనే పాకిస్తాన్ ప్రజాతంత్ర కార్యాచరణ సమితి నేడురావల్పిండిలో చర్చలు ప్రారంభించింది.

అయూబ్ ప్రకటనను దృష్టిలో పెట్టుకుని దేశ రాజకీయ పరిస్థితిపై కార్యాచరణ సమితి చర్చలు జరుపుతున్నది. ఈరోజు ఉదయం జరిగిన సమావేశంలో అనేక విషయాలపై చర్చించటం జరిగిందని నవాబ్జాదా నస్రుల్లాఖాన్ తెలియచేశారు.

అస్గర్ ఖాన్ వ్యాఖ్య

ఇండిపెండెంట్ ప్రతిపక్ష నాయకుడు ఎయిర్ మార్షల్ అస్గర్ ఖాన్ అయూబ్ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ అయూబ్ నిర్ణయం తెలివైన నిర్ణయమని అన్నారు.

మరో ఇండిపెండెంటు రాజకీయవేత్త యస్. యం. ముర్షిద్ వ్యాఖ్యానిస్తూ "సక్రమ పంథాలో" అయూబ్ ఈ నిర్ణయం చేశారని అన్నారు.

నిరుద్యోగ ఇంజనీర్లచే 'టీ' స్టాల్

జైపూర్, ఫిబ్రవరి 21

ప్రభుత్వానికి తమ నిరసనను తెలియ చేయుటంతోపాటు, తమ దుస్థితిని ప్రజల దృష్టికి తెచ్చేందుకు జైపూర్ నిరుద్యోగ ఇంజనీర్లు కొత్త పద్ధతిని చేపట్టారు.

రాజస్థాన్ యూనివర్శిటీ స్నాతకోత్సవం సందర్భంగా వారు యూనివర్శిటీ ముందు "టీ" స్టాల్ ను ఏర్పాటు చేస్తారు. స్నాతకోత్సవంలో యూనివర్శిటీగ్రాంట్సు కమిషన్ అధ్యక్షులు డాక్టర్ కొఠారి ప్రసంగిస్తారు.

"టీ" స్టాల్ ను ఏర్పాటు చేయటంవలన ఉపయోగం ఏమిటుంటుందని ప్రశ్నించగా "మేము నిరుద్యోగులమని మీకు తెలుసు" అందువలన చిల్లరఖర్చులకు అవసరమయిన దానిని సంపాదించేందుకు ఈ "టీ" స్టాల్ ఏర్పాటు చేశాం అని వారన్నారు.

మరొక నిరుద్యోగ ఇంజనీరు ఈ ప్రశ్నకు సమాధానమిస్తూ ఇంజనీర్ల నిరుద్యోగ పరిస్థితిని అధికారుల దృష్టిలోకి తేవటమే తమ ప్రధాన ఉద్దేశమని అన్నారు.

తన ఉపన్యాసాన్ని ప్రారంభించబోయే ముందు తమ 'టీ' స్టాల్ నుండి 'టీ' త్రాగవలసిందిగా డాక్టర్ కొఠారిని కోరతామనీ అన్నారు.

జెరూసలెంలో ప్రేలుడు; ఇద్దరుమృతి

జెరూసలెం, ఫిబ్రవరి 21

జెరూసలెంలోని యూదుల ప్రాంతంలోని మార్కెట్టు వద్ద ప్రేలుడు సంభవించగా యిద్దరు చనిపోయారు. ఇద్దరు ఐ. రా. స. పరిశీలకులతో సహా 9 మంది గాయపడ్డారు.

అమెరికా ప్రతిపాదనలకు ఈజిప్టు తిరస్కృతి

కైరో, ఫిబ్రవరి 22

పశ్చిమాసియా సంక్షోభ పరిష్కారానికి అమెరికా సూచించిన ప్రతిపాదనలను ఐక్యఅరబ్ రిపబ్లిక్ తిరస్కరించిందని కైరో పత్రిక అల్ అహ్రాం వ్రాసింది.

1967 నవంబరులో పశ్చిమాసియా సమస్య గురించి భద్రతా సంఘం ఆమోదించిన తీర్మానం అమలుకు [illegible] అమెరికా ప్రతిపాదనలులేవని ఆ పత్రిక తెలిపింది.

పశ్చిమాసియా సమస్యపై ఐరాస శాంతిదూత గున్నార్ జారింగ్ యంత్రాంగాన్ని మధ్యవర్తిత్వానికి విస్తరింప చేయాలన్న అమెరికా ప్రతిపాదనను తిరస్కరిస్తూ. భద్రతా సంఘం తీర్మానం జారింగ్ మధ్యవర్తిత్వానికి ఉద్దేశింపబడలేదని అల్ అహ్రాం వ్రాసింది.

పెరుంతరై నియోజక వర్గానికి కాంగ్రెస్ అభ్యర్థి

మద్రాసు, ఫిబ్రవరి 21

కోయంబత్తూరు జిల్లాలో పెరుంతరై శాసనసభా నియోజక వర్గానికి కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ కె. పి. ముత్తుస్వామిని పెట్టవలసిందిగా తమిళనాడు కాంగ్రెసు సంఘం కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు సిఫార్సు చేసింది.

శ్రీ బాలసుబ్రహ్మణ్యం (యస్. యస్. పి.) మృతివల్ల యీ ఖాళీ యేర్పడింది.

మైసూరు జౌళిమిల్లు లాకౌటు రద్దు

బెంగుళూరు, ఫిబ్రవరి 21

గత 21 రోజులనుంచి మూసివేయ బడ్డ మైసూరులోని శ్రీకృష్ణరాజేంద్ర జౌళిమిల్లును రేపటినుండి తెరుస్తారు.

కార్మికులు తమకు డి. ఏ. పెరగాలని యింకా కొన్ని సౌకర్యాలు కలిగించాలని సమ్మెచేస్తున్నారు. యజమానులు, మిల్లును ఫిబ్రవరి 1 వ తేదీన లాకౌటు ప్రకటించి మూసివేశారు.

మైసూరు కార్మికమంత్రి శ్రీ కె. పుట్టస్వామి సమక్షంలో 5 కార్మికసంఘాలకు. మేనేజిమెంటుకు మధ్య కుదిరిన ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

ఖైదీల శిక్షల తగ్గింపు

గాంధీ శతజయంతి సందర్భంగా

హైదరాబాద్, ఫిబ్రవరి 21

గాంధీ శతదినోత్సవ జాతీయకమిటీ సిఫార్సుల మేరకు రాష్ట్రంలోని జైళ్ళలో వున్న దీర్ఘ కాల ఖైదీల శిక్ష కాలాన్ని ప్రభుత్వం తన అధికారాలను వినియోగించి తగ్గిస్తుంది

తీవ్రమైన నేరాలు చేయని స్త్రీఖైదీలను [illegible] ప్రభుత్వం విడుదలచేస్తుంది.

ప్రతిసంవత్సరం జైళ్ళలో ఒకనెల శిక్షను తగ్గిస్తారు సివిల్ కోర్టుల డిక్రీల ప్రకారం జైలుశిక్ష అనుభవిస్తున్న మోసం చేయని [illegible] విడుదల చేయటం జరుగుతుంది.

ఢిల్లీ పోలీసులకు అధిక వేతనాలు

ఖోస్లా కమిషన్ సిఫారసు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

ఢిల్లీపోలీసు పని పరిస్థితులపై తయారు చేయబడిన ఖోస్లా కమిషన్ నివేదిక నేడు లోక్ సభకు సమర్పించారు.

ఢిల్లీ పోలీసుల పని పరిస్థితులమీద విచారణ జరిపించడానికే కేంద్ర ప్రభుత్వం పంజాబ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ జి. డి. ఖోస్లా కమిషన్ను నియమించిన విషయం పాఠకు లెరిగినదే.

ఢిల్లీ పోలీసులకు నెలకు కనీసం 125 రూపాయలు, కేంద్ర ప్రభుత్వ రేట్లతో సమానంగా కరువు భత్యం, పట్టణ అలవెన్సు యివ్వాలని సిఫార్సు చేసింది.

హెడ్ కానిస్టేబుల్స్ కు 150 రూపాయలు అసిస్టెంట్ సబ్ ఇన్ స్పెక్టర్లకు 250 రు. సబ్ ఇన్ స్పెక్టర్లకు 400 రూపాయలు సిఫార్సు చేసింది.

ఇవిగాక సైకిల్, ఆయా తరగతులకు అనుసరించి, ఇంటి అద్దె, ప్రయాణభత్యాలు వాషింగ్ అలవెన్సు యివ్వాలని సిఫార్సు చేసింది.

నాల్గవ ప్రణాళికలో లఘు పరిశ్రమలకు రు. 300 కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

నాలుగవ ప్రణాళికాకాలంలో చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి రు. 300కోట్లను కేటాయించాలని ప్రతిపాదించటం జరిగిందని ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీవెంకట్రామన్ తెలియచేశారు.

రెండవ. మూడవ ప్రణాళికలో కేటాయించిన మొత్తంకు ప్రస్తుతం జరిగిన కేటాయింపు సమానమని అన్నారు.

"చిన్నతరహా పరిశ్రమలకు ఋణ సౌకర్యాలు" అనే అంశంపై ఏర్పాటు చేసిన రెండురోజుల గోష్టిలో ప్రసంగిస్తూ. ప్రైవేట్ రంగం చిన్నతరహా పరిశ్రమలలో రు. 500 కోట్లు పెట్టుబడి పెట్టాలనిఅన్నారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికొరకు ఆ ప్రాంతంలో చిన్న తరహా పరిశ్రమలను నెలకొల్పే విషయమై ప్రణాళికా సంఘ బృందాలు పరిశీలన జరుపుతున్నాయని అన్నారు.

ఋణ సౌకర్యాలు అవసరమయినంత మేరకు లభించే అవకాశం వున్నందువలన వెనుకబడిన ప్రాంతాలలో చిన్న తరహా పరిశ్రమలు బాగా అభివృద్ధి పొందగలవనే ఆశాభావాన్ని శ్రీ వెంకట్రామన్ వెలిబుచ్చారు.

నాలుగవ ప్రణాళికలో చిన్న తరహా పరిశ్రమలను కేటాయింపులో సగభాగం భరించేందుకు రాష్ట్రప్రభుత్వాలు అంగీకరిస్తాయనే ఆశాభావాన్నికూడా ఆయన వెలిబుచ్చారు.

అమలాపురం సమీపంలోని గంగలకుర్రులో అగ్నిప్రమాదం సంభవించి జి. అప్పన్న అనే వ్యక్తి మృతిచెందాడు.

హైద్రాబాద్ వద్ద ట్రాక్టర్ల ఫ్యాక్టరీ

ఒప్పందంపై సంతకాలు

హైదరాబాద్ ఫిబ్రవరి 21

ప్రయివేటురంగంలో హైదరాబాదువద్ద ఒక ట్రాక్టరు ఫ్యాక్టరీని నిర్మించడానికి సంబంధించి తూర్పు జర్మనీ, ఒకపంజాబ్ సంస్థ మధ్య భాగస్వామ్య ఒప్పందం కుదిరి సంతకాలు జరిగాయి.

ఈ సంయుక్త పరిశ్రమకు డైరెక్టర్ శ్రీ హన్సేన్ నేడిక్కడ చెప్పారు.

ఫిబ్రవరి 19 న ఒక ప్రతినిధివర్గం ముఖ్యమంత్రిని కలుసుకొని యీ సమాచారం వెల్లడించింది.

ఈ ఫ్యాక్టరీ ప్రారంభంలో సంవత్సరానికి 6 వేల ట్రాక్టర్లను ఉత్పత్తి చేస్తుంది.

స్కూటర్ ఫ్యాక్టరీ

మూడు చక్రాల స్కూటర్ ఫ్యాక్టరీని నిర్మించడానికి సంబంధించి సాంకేతిక స్థాయిలో యిప్పుడు చర్చలు జరుగుతున్నాయి.

సాంకేతిక సహకారం అందచేయడానికి మద్రాసులోని ఒక సంస్థ ఉత్సాహం చూపిస్తున్నది.

త్వరలో బీహార్ కాంగ్రెస్ మంత్రివర్గ ప్రమాణ స్వీకారం?

పాట్నా, ఫిబ్రవరి 21

బీహార్ కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ హరిహరసింగ్ ఈరోజు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తమ మంత్రివర్గం ఫిబ్రవరి 25 26 తేదీలలో ప్రమాణ స్వీకారం చేస్తుందని అన్నారు.

మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసేందుకు గవర్నరు శ్రీ కనుంగో ఈరోజు మధ్యాహ్నం శ్రీ హరిహరసింగ్ ను ఆహ్వానించారు.

ప్రతిపక్షాల విమర్శ

మంత్రివర్గ ఏర్పాటుకు కాంగ్రెసును ఆహ్వానించటాన్ని ప్రతిపక్ష నాయకులు తీవ్రంగా విమర్శించారు.

ప్రతిపక్ష సంఘటన ఉపనాయకుడు, యస్. యస్. పి. శాసనసభ పార్టీ నాయకుడు అయిన శ్రీ కర్పూరి ఠాకూర్ ఒక ప్రకటన చేస్తూ గవర్నరు నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమైనదని అన్నారు, వత్తిడితో ఈ నిర్ణయం చేసివుండవచ్చునని ఆయన అన్నారు.

ప్రతిపక్ష సంఘటనకు 170 మంది సభ్యుల మద్దతు వున్నదని అన్నారు.

రాజ్యాంగ పద్ధతులను పూర్తిగా గవర్నర్ ఉల్లంఘించారని కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ ఇంద్రదీప్ సిన్హా అన్నారు. కాంగ్రెస్ మైనారిటీగా వున్నదని, ఆ పార్టీతో సహకరించేందుకు అందరు బహిరంగంగా నిరాకరించారని అన్నారు.

మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా గవర్నరు ఆహ్వానించిన తరువాత మొదట పత్రికాగోష్టిలో ప్రసంగిస్తూ. కమ్యూనిస్టుల తోను. యస్. యస్. పి. తోను, తమ పార్టీ పొత్తు పెట్టుకోదని శ్రీ హరిహర సింగ్ అన్నారు.

వివిధ పార్టీల సహకారానికై హరిహర్సింగ్ విజ్ఞప్తి

పాట్నా, ఫిబ్రవరి 22

గవర్నరుచే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగాఆహ్వానింపబడినబీహారుకాంగ్రెస్ శాసన సభాపార్టీ నాయకుడు సర్దార్ హరిహరసింగ్. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను అంతం చెయ్యడంలో తనతో సహకరించవలసిందిగా ప్రజాస్వామ్యపార్టీ లన్నింటికీ నిన్న విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసేతర మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యాలని యింతకుముందే ప్రకటించిన ఎస్. ఎస్. పి. సహకారాన్నిగాని, కమ్యూనిస్టుపార్టీ సహకారాన్నిగాని తాను కోరడంలేదని శ్రీ హరిహరసింగ్ చెప్పారు.

ఈ సందర్భంగా ప్రసంగిస్తూ తానొక మోటు రైతునని. తనకు రాజకీయ ఎత్తులూ జిత్తులూ తెలియవని. తను పెద్ద విద్యావంతుడను కూడా కానని. తన లోకజ్ఞానంమీద ఆధారపడి తన జీవితపు చివరి దశలో ప్రజాసేవచెయ్యాలనుకుంటున్నానని, నలుగురూ తనతో సహకరిస్తే అదేమంత పెద్దపని కాదని శ్రీ హరిహరసింగ్ చెప్పుతున్నారు.

మీకు శాసనసభలో మెజారిటీ ఉందా అన్న ప్రశ్నకు జవాబిస్తూ యీనాడే తనకు మెజారిటీ వుందని శ్రీ సింగ్ చెప్పారు.

మరి మెజారిటీ యిప్పుడేవుంటే గవర్నరును అయిదు రోజుల గడువెందుకు అభ్యర్థించారన్న ప్రశ్నకు, యిష్టంవచ్చినట్లు చెయ్యటానికి తనకు స్వేచ్ఛలేదనీ. తన పార్టీకి చెందిన అగ్రనాయకులను ఢిల్లీలో కలుసుకొని సంప్రదింపులు జరపాలికదా అన్నారు.

ఇతర పార్టీలతో జరిపిన సంప్రదింపుల ఫలితాన్ని గురించి అమీ తుమీ తేల్చటానికి శ్రీ సింగ్ యిష్టపడలేదు.

ఓటింగును నిర్బంధం చేయాలని కోరుతూ అనధికార బిల్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

ఓటింగును నిర్బంధం చేయాలని కోరుతూ నేడు లోక్ సభలో అనధికార బిల్లును ప్రవేశ పెట్టారు బిల్లును యస్. యస్. పి సభ్యులు శ్రీ మహారాజ్ సింగ్ భారతి ప్రవేశ పెట్టారు.

బిల్లును ప్రవేశ పెడుతూ ప్రజలలో ప్రజాతంత్రభావాలను మేలుకొల్పేందుకు మైనారిటీ వర్గాలను వోటింగ్ చేయకుండా నిరోధించే పద్ధతిని నిర్మూలించేందుకు నిర్బంధవోటింగ్ అవసరమని శ్రీ భారతి అన్నారు.

ఈరోజు మరో 12 అనధికార బిల్లులను శ్రీయుతులు జోగేంద్రఝా (కమ్యూనిస్టు). మధులిమాయే (ఎస్. ఎస్. పి). కె. యల్ గుప్తా, కొఠారి (జనసంఘ్) సి. సి దేశాయ్. (స్వతంత్ర) టి. విశ్వనాథం, బి. కె. దాసు చౌదరి (ఇండిపెండెంట్లు) ప్రవేశపెట్టారు.

యూనివర్శిటీలలో విద్యార్థి యూనియన్లు కేంద్ర యూనివర్శిటీలలో విద్యార్థి ప్రతినిధులకు ప్రాతినిధ్యం యివ్వాలని కోరుతూ ఈ బిల్లులను ప్రవేశ పెట్టారు. గోల్డు కంట్రోలు. ఆదాయపు పన్ను, యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్. ఆహారకార్పొరేషన్ చట్టాలను సవరించేందుకూడా ఈ బిల్లులు ఉద్దేశింపబడినవి.

శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజీనామాచేయాలని శ్రీ లచ్చన్న డిమాండ్

విజయవాడ, ఫిబ్రవరి 21

తెలంగాణా రక్షణల అమలుపై తెలంగాణా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజీనామా చేయాలని శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న డిమాండ్ చేశారు.

తెలంగాణా రక్షణలను ఖచ్చితంగా అమలు జరిపినట్లయితే తెలంగాణా ప్రాంతం గణనీయంగా అభివృద్ధి చెందివుండేది. మరొక ఐదు సంవత్సరాలపాటు తెలంగాణా రక్షణలను పొడిగించ వలసిన అవసరం కూడా వుండేదికాదు అని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మార్చి ఆఖరుకు తెలంగాణా నిధుల లెఖ్కలు

హైదరాబాదు, ఫిబ్రవరి 21

గత 12 సంవత్సరాల తెలంగాణా రెవిన్యూ మిగులు నిధుల లెక్కలు ఈనెల చివరి లోపల పూర్తి చేయగలనని ప్రత్యేక అక్కౌంటెంట్ జనరల్ శ్రీ [illegible] తెలియచేశారు.

అయితే తన నివేదికను సమర్పించేందుకు మరికొన్ని రోజులు పడుతుందని ఆయన పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ తెలియ చేశారు. తన నివేదికను భారత ఆకౌంట్సు జనరల్ కు సమర్పిస్తానని అన్నాడు.

ఖాట్మండూలో విచిత్రవ్యాధి వల్ల 30 మంది మృతి

ఖాట్మండూ, ఫిబ్రవరి 22

నేపాల్ లోని మక్వాన్ పూర్ జిల్లాలో ఒక విచిత్రమైన వ్యాధివల్ల దాదాపు 30 మంది చనిపోయినట్లు నేషనల్ న్యూస్ ఏజెన్సీ భోగట్టా. ఈ వ్యాధివల్ల ప్రజలకు నాలుక నలుపుగా ఔతుంది. ఈ వ్యాధికి గురవుతున్న ప్రతివారు చనిపోతున్నట్లు తెలుస్తూంది.

ఈ వ్యాధి అగ్రా. దైల్కారూ భూమిస్థాన గ్రామాలకుకూడా విస్తరించింది. ఖాట్మండూ నగరం ఫ్లూ, మరియు లివరు వ్యాధులతో నిండియున్నది.

జాంజిబార్ మాజీ ప్రధాని విడుదల

దార్-యీ-సలాం, ఫిబ్రవరి 22

జాంజిబార్ మాజీ ప్రధాన మంత్రి షేక్ మహమ్మద్ షంతే హమదీ. పోర్టుఫోలియో లేని మరో మంత్రి బబుని సలెహాలను జైలు నుండి విడుదల చేస్తూ టాంజానియా అధ్యక్షుడు జూలియస్ నైరేరీ నిన్న ఉత్తర్వు చేశారు.

ఆఫ్రో-షిరాజీ పార్టీ [illegible] జరిగిన 1964 నుండి వారు నిర్బంధంలో ఉన్నారు.

షేక్ షంతే వయస్సు 62 సంవత్సరాలు. 32 రోజులు మాత్రమే ప్రధానిగా వున్నారు.

మీనాక్షి దేవస్థానానికి హరిజన అధ్యక్షుడు

మదురై, ఫిబ్రవరి 21

మీనాక్షి దేవస్థానం ట్రస్టీబోర్డు అధ్యక్షులుగా డి. యమ్. కె. నాయకుడు శ్రీ ఎ. బాలమురుగేశన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు శ్రీ మురుగేశన్ హరిజనుడు.

ఇంతవరకు శాసనమండలి సభ్యులు శ్రీ ఏకాంబరం మొదలియార్ ట్రస్టీబోర్డు అధ్యక్షులుగా వుండేవారు.

ఇజ్రాయిల్ పట్ల బ్రిటన్ పక్షపాతం

అరబ్ దేశాల నిరసన

లండన్, ఫిబ్రవరి 21

పశ్చిమాసియా సమస్యపై బ్రిటన్ అవలంబిస్తున్న ఇజ్రాయిల్ అనుకూల వైఖరికి అయిదు అరబ్ దేశాల రాయబారులు నేడు బ్రిటన్ విదేశాంగమంత్రి స్టీవర్ట్ కు నిరసన తెలిపారు.

ఈజిప్టు ఇరాక్. సౌదీ అరేబియా, లెబనాన్ ల రాయబారులు స్టీవర్ట్ ను కలుసుకుని ఈ నిరసనపత్రం అందచేశారు.

ఇజ్రాయిల్ కు ఆయుధాలు యివ్వటానికి బ్రిటన్ చేస్తున్న ప్రయత్నాలను గర్హించారు. బ్రిటన్ వైఖరిలో ఎటువంటి మార్పు లేదని, అరబ్ దేశాలు భావించుతున్నట్లు, ఇజ్రాయిల్ కు ఆయుధాలు యివ్వాలని, బ్రిటన్ వాంఛించటంలేదని అన్నారు.

భద్రతాసంఘం ఆమోదించిన 1967 నవంబరు తీర్మానాన్ని అమలు పర్చాలని బ్రిటన్ కోరుకుంటున్నదని చెప్పారు.

పశ్చిమాసియాకు అదనపు ఆయుధాలు వెళ్ళకుండా చూడాలనేదే బ్రిటిష్ ఆశయమని అన్నారు.

ఇజ్రాయిల్ విమానాలచే లెబనాన్ గగనతలాతిక్రమణ

బీరుట్, ఫిబ్రవరి 22

ఇజ్రాయిల్ విమానాలు నిన్న లెబనాన్ దక్షిణ భాగంపైన ఎగిరాయి అయితే లెబనాన్ విమానవిధ్వంసక దళాల కాల్పుల ఫలితంగా వెనుదిరిగి పోయాయని గత రాత్రి ఇక్కడ సైనిక ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఇజ్రాయిల్ విమానాలు లెబనాన్ గగనతలాన్ని అతిక్రమించటానికి ప్రయత్నించటాన్ని ఇజ్రాయిల్ సైనిక ప్రతినిధి నిరాకరించాడు.

గోవా శాసనసభలో ప్రతిపక్ష సభ్యుల గైరుహాజరు

పనాజి, ఫిబ్రవరి 21

నేడు ప్రారంభమైన గోవాశాసనసభ బడ్జెటు సమావేశంలో ప్రతిపక్షమైన యునైటెడ్ గోవన్సు సభ్యులు మొత్తంగా గైరుహాజరయ్యారు.

లెఫ్టినెంట్ గవర్నరు నకుల్ సేన్ ప్రసంగం చేశారు.

గవర్నరు ప్రసంగం అనంతరం యునైటెడ్ గోవన్సునాయకుడు శ్రీ [illegible] ప్రతిపక్షం ప్రచురించిన లేఖప్రతులను పంచిపెట్టారు.

బందోద్కర్ ప్రభుత్వంపై ఆ లేఖలో 15 ఆరోపణలు చేశారు.

ఆహారరంగంలో ప్రభుత్వం వైఫల్యత, మతతత్వ వ్యాప్తి తదితర విషయాలను ఆ లేఖలో పేర్కొన్నారు.

వివిధ రంగాలలో ప్రభుత్వ వైఫల్యాన్ని బహిర్గతం చేసే ఉద్దేశంలో శాసనసభను బహిష్కరించామని ప్రతిపక్షం తెలిపింది.

జారింగ్ శాంతి కృషి తిరిగి ప్రారంభం

పశ్చిమాసియా సమస్యపై

న్యూయార్క్, ఫిబ్రవరి 22

నాలుగు అగ్ర రాజ్యాల తోడ్పాటుతో. అరబ్ ఇజ్రాయిల్ మంత్రులతో చర్చలు జరపటానికి పశ్చిమాసియా సమస్యపై శాంతి యత్నాలు జరుపుతున్న ఐరాస శాంతిదూత గున్నార్ జారింగ్ తిరిగి పశ్చిమాసియా రావాలని నిన్న నిశ్చయించుకున్నారని ఇక్కడ దౌత్యవర్గాలు తెలిపాయి.

నాలుగు అగ్రరాజ్యాల కొత్త ప్రయత్నాల కొరకు ఎదురుచూస్తూ జారింగ్ జనవరి మాసం నుండి న్యూయార్క్ లో వున్నారు.

ఈ గుర్తు చూడండి...
అది నాణ్యతకు మీకు గ్యారంటీ.
తక్కావికి ఆమోదింపబడినది



5. H. P. 1500 R. P. M.

హెచ్. టి. సి.
డీసెల్ ఇంజన్లు
మరియు
పంపింగ్ సెట్లు
ప్రతిచోట దొరుకును.
సోల్ డిస్ట్రిబ్యూటర్లు :
అసోసియేటెడ్ ట్రేడర్స్
(దక్కన్)
'కె. జి. మాన్షన్'
8670/2, రాష్ట్రపతిరోడ్,
సికింద్రాబాద్-3.

కడుపు సం॥మైన నొప్పులకు, బాధల చికిత్సకు

బాక్లా

(భారత ప్రభుత్వ రిజిష్టర్డ్ నం. 168344)
ఉదరశూల, అమ్లశూల, కడుపు నొప్పి, లివరులో నొప్పి, గుండెలో మంట, పుల్లత్రేన్పులు. మలబద్ధకము మొ॥ వాటికి దివ్యౌషధం.
1 సీసా రూ॥ 3/- 3 సీసాలు రూ॥ 8.50 ప్యాకింగ్ మరియు పంపుటకయ్యే ఖర్చులు అదనం. కోరినచో స్టాకు ధరలు తెలుపబడును.
ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి.
ది బాక్లా ఔషధాలయం
149, మహాత్మా గాంధీ-రోడ్, కలకత్తా-7

నేటి ప్రపంచం

(3 వ పేజీ తరువాయి)

పాలసీ, సోవియట్‌తో ఒప్పందం చేసుకోవాలనీ, ఎందుకూ కొరగాని "సెంటినల్" రక్షణ పథకానికి వేలకోట్లు ఖర్చు చేయరాదనీ సాంకేతిక నిపుణులు, శాస్త్రజ్ఞులుకూడా వాదించుతున్నారు.

ఐతే, ఈ హితబోధలు మారణాయుధాల పరిశ్రమలో లాభాలు గడించుతున్న గుత్త వ్యాపారులకు, బలాధిక్యతపై ఆధారపడి, ప్రత్యర్థులతో నిరాయుధీకరణ బేరాలు సాగించాలని తాపత్రయపడుతున్న అధ్యక్షుడు నిక్సన్‌కు రుచించక పోవచ్చు.

XB-70 - సూపర్‌సోనిక్ విమానం

ధ్వనికంటే వేగంగాపోయే, గంటకు 2వేల మైళ్ళకు మించి పోయేసూపర్‌సోనిక్ బాంబర్ విమానాన్ని నిర్మించాలని ఐసెన్ హోవర్ అధ్యక్షుడుగా వుండగా అమెరికన్ సేనానులు ప్లాను వేశారు. 1400 కోట్ల డాలర్లు అందుకొరకు ఖర్చుచేశారు ఇలాంటి ఆధునిక విమానాలు 200 లతో ప్రత్యేక సూపర్‌సోనిక్ విమాన దళాన్ని నిర్మించాలని పథకం వేశారు.

కాని మెక్ నమారా రక్షణ మంత్రిగా వచ్చాక పై పథకం నిరుపయోగమని తేల్చాడు. రెండు మోడళ్ళు తయారుచేస్తే చాలునన్నారు మిస్సైళ్ళు, రాకెట్లు హెచ్చుగా వినియోగించుతున్న ఆధునిక యుద్ధంలో ఒక్కో బాంబరు విమానానికి 600 కోట్ల డాలర్లుఖర్చు చేయనందండుగని ఎంచారు.

నిక్సన్ హయాంలో తిరిగి ఎక్స్ బి-70 పథకానికి పునర్జీవం పోసినట్లు కన్పించుతుంది. లోగడ నిర్మించిన ఎక్స్ బి-70 విమానం మోడల్ టెస్టు ప్రయోగంలో గంటకు 1880 మైళ్ళవేగంతో ప్రయాణం చేసిందట! అందుచేత ఐసెన్ హోవర్ హయాంలో విమాన దళాధికారులు వేసిన పథకాన్ని పునరుద్ధరించాలంటున్నారు. ఒక్కొక బాంబరు ఖరీదు 800 కోట్లనుంచి 1200 కోట్ల డాలర్లవరకు అవుతుందనీ చెబుతున్నారు. అలాంటి బాంబరుదళం అమెరికన్ గొప్పతనానికి ఆవశ్యకమంటున్నారు.

ఒక్క మాటలో చెప్పాలంటే నిక్సన్ హయాంలో ఆయుధాల పోటీ తీవ్ర రూపం ధరించబోతున్నది. కొందరు ప్రపంచ శాంతి కాముకులాశించినట్లుగా నిరాయుధీకరణవైపు మొగ్గు కన్పించడం లేదు.

పశ్చిమాసియా సంక్షోభం

సోవియట్ - ఫ్రాంసు దేశాల ప్రతిపాదనలను ఎట్టకేలకు ఆమోదించి, మంత్రివర్గ స్థాయిలో నాలుగు అగ్రరాజ్యాలు పశ్చిమాసియా శాంతికొరకు కృషిప్రారంభించేందుకు అమెరికన్ అధ్యక్షుడు నిక్సన్ అంగీకరించాడు.

ఇదిలా వుండగా, పశ్చిమాసియాలో శాంతి పునరుద్ధరణ కొరకు ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ సహేతుకమైన ప్రతిపాదనలు చేశాడు. కాని ఇజ్రాయిల్ అధ్యక్షుడు లెవీ ఇష్కోల్ వాటికి సుముఖత కనబరచలేదు.

ఇజ్రాయిల్ గుర్తింపును శాంతి సంప్రదింపులకు మాటమాత్రంగా హర్షం వెల్లడించినా, ఆక్రమించిన అరబ్ ప్రాంతాల నుండి - ముఖ్యంగా కీలకమైన జెరూసెలం నగరంలోని అరబ్ ప్రాంతం, జోర్డాన్ నదిపడమటిగట్టు, సిరియన్ కొండ ప్రాంతాల నుండి - వైదొలగే ఆలోచనకే తావులేదని ఇష్కోల్ చెబుతున్నాడు. అకాబా జలసంధి ముఖద్వారం తమ సైనికరక్షణలో వుండాలని పట్టుబడుతున్నాడు. సినాయ్ ద్వీపకల్పం, గాజా కాందిశీక కేంద్రం వగైరా విషయమై దానికి తాము సుముఖంగానే వున్నట్లు నటించుతున్నారు.

ఇజ్రాయిల్ మొండివైఖరి

ఇజ్రాయిల్‌ను అరబ్‌రాజ్యాలన్నీ గుర్తించడాన్ని, సూయజ్ కాలువను అంతర్జాతీయ రవాణామార్గంగా వినియోగించుకునేందుకు ఇజ్రాయిల్‌కు వీలుకల్పించడాన్ని, వీటన్నిటికి అగ్రరాజ్యాల హామియిచ్చినా, దురాక్రమణ ప్రాంతాలన్నిటినుండి ఇజ్రాయిల్ వైదొలగే సమస్యేలేదని ఇష్కోల్ భీష్మించాడు. ఇవన్నీ న్యూస్ వీక్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో - ఫిబ్రవరి 17 సంచికలో తేటతెల్లమయ్యాయి.

ఇజ్రాయిల్ అధ్యక్షుడు ఇంతమొండిగా సమాధాన మివ్వగలిగాడంటే అమెరికా మద్దతు తమకుంటుందనే ధీమాతోనే ఇలా అనగలుగుతున్నాడా? పశ్చిమాసియా తగాదా శాంతియుతంగా పరిష్కారమైతే సోవియట్ పలుకుబడి అరబ్ దేశాలలో ప్రబలమౌతుందనే దుర్బుద్ధితో అమెరికన్ సామ్రాజ్యవాదులు ఇజ్రాయిల్‌ను ప్రోత్సహించుతున్నారేమో? అని ఎంచవలసి వస్తున్నది!

అయూబ్ రాజీబేరాల వైఫల్యం!

ఫిబ్రవరి 17 తేదీన ప్రతిపక్షనాయకులతో సంప్రదింపులకు పాకిస్తాన్ నియంత అయూబ్ ప్రయత్నం పూర్తిగా విఫలమయింది. డెమాక్రటిక్ కార్యాచరణ సమితిలోని 8 పార్టీలు సమావేశంలో పాల్గొనడానికి నిరాకరించాయి. భుట్టో పీపుల్సుపార్టీ, నేషనల్ అవామీలీగ్ నాయకుడు భషానీకూడ తిరస్కరించారు.

అయూబ్ అధికారంనుంచి దిగిపోతేగాని పాకిస్తాన్ భవిష్యత్ రాజ్యాంగాన్ని నిర్ణయించడానికి వీల్లేదని ప్రతిపక్షాలన్నీ అంటున్నాయి. తూర్పు పాకిస్తాన్ మాజీచీఫ్ జస్టిస్ విప్లవం ద్వారానైనా కొత్త రాజ్యాంగం ఏర్పడాలి; లేదా వయోజన ఓటింగుతో కొత్త పార్లమెంటుకు ఎన్నికలు జరిపి, అదే నూతన రాజ్యాంగాన్ని ఏర్పరచే కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీగా పనిచేయాలని సహేతుకమైన ప్రకటన చేశాడు.

ప్రతిపక్షాలన్నీ ఈ ప్రతిపాదనకు అంగీకరించగలవని ఆశించవచ్చు. ఏమైనప్పటికీ అయూబ్‌ఖాన్ నియంతృత్వాధికారానికి అంతిమ ఘడియలు సమీపించుతున్నాయనేది సుస్పష్టం. సైన్యాలను దించినా, నిత్యం కాల్పులు, హింసాకాండ జరుగుతున్నా, తూర్పు పశ్చిమ పాకిస్తాన్, ఉభయప్రాంతాల నగరాలన్నిటిలోనూ ప్రజావిజృంభణ పెరుగుతున్నది. ఏ పాలకవర్గం భవిష్యత్తునైనా నిర్ణయించేది చివరకు ప్రజలే! అయూబ్‌ను ప్రజలంతా ప్రధాన శత్రువుగా పరిగణించుతున్నదున అతడి అధికారానికి త్వరలోనే తిలోదకాలివ్వడం తప్పనిసరే కాగలదు

21.2.69

స్విరిడినోవ్‌చే లోక్‌సభ సందర్శన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

సుప్రీం సోవియట్ అధ్యక్షులు ఐ. వి. స్విరిడినోవ్ నిన్న లోక్‌సభా కార్యక్రమాలను రాష్ట్రపతి స్థానం నుండి తిలకించారు.

పార్లమెంటు ఆహ్వానంపై వీరు ఐదు రోజులు పర్యటించే నిమిత్తం భారతదేశం వచ్చారు.

స్విరిడినోవ్‌ను స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి లోక్ సభలోకి ఆహ్వానిస్తుండగా, సభలో హర్షధ్వానాలు మిన్నుముట్టాయి

తాష్కెంటు ఒప్పందం అమలుకు భారత, పాక్ దేశాలు మందకొడిగా చేస్తున్న ప్రయత్నాలపట్ల స్విరిడినోవ్ విచారం వ్యక్తపరిచారు. కాని ఈ విషయంలో ఎవరు చొరవ తీసుకోవలసినదన్న ప్రశ్నకు ఆయన ఏమీ చెప్పలేదు

ఉభయదేశాలమధ్య అపరిష్కృత సమస్యలెన్నో వున్నాయని ఇవి శాంతియుత సంప్రదింపులద్వారా పరిష్కారం చేసుకోవాలని ఆయన చెప్పారు.

తదనంతరం జరిగిన ఒక పత్రికా విలేకరుల సమావేశంలో చైనావిధానాలపై వచ్చిన ప్రశ్నకు సమాధానమిస్తూ, చైనా పూర్తిగా ఒంటరిదవడంవల్ల ఆదేశవిధానాలు చెప్పడం కష్టమన్నారు.

భారత ప్రధాని, ఇతర ప్రభుత్వ నాయకులు, వాణిజ్యవేత్తలు, వ్యవసాయదారులతో తాను జరిపిన చర్చలు ఉభయ దేశాలమధ్య మరింత సదవగాహనకు దారితీయగలవని స్విరిడినోవ్ చెప్పారు.



తెలుగులో
వి. ఐ. లెనిన్ గ్రంథాలు

1.	సోవియట్ సోషలిస్టు ప్రజాస్వామ్యం —వి. ఐ. లెనిన్		రు. 1—20
2.	మార్క్స్ - ఏంగెల్స్ - మార్క్సిజం	,,	రు. 2-70
3.	మార్క్సిజంయొక్క చారిత్రకాభివృద్ధిలో కొన్ని విశిష్ట లక్షణాలు	,,	రు. 0-15
4.	రాజ్యాంగ యంత్రం - విప్లవం	,,	రు. 0—35
5.	సోషలిస్టు భావశాస్త్రము, సంస్కృతి	,,	రు. 0.25
6.	విప్లవ పదజాలం	,,	రు. 1—20
7.	లెనిన్‌గురించి ఆత్మబంధువుల స్మృతులు	,,	రు. 1—80
8.	రాజ్యాంగ యంత్రం	,,	రు. 0 10

పోస్టేజి అదనం — ప్రతులకు:

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, (ఏలూరురోడ్) విజయవాడ-2
విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్

ADMARK

బెంగుళూరులో నిరుద్యోగ మహాసభ

బెంగుళూరు, ఫిబ్రవరి 22

బెంగుళూరులో మార్చి 8, 9 తేదీలలో జరుగనున్న నిరుద్యోగుల మహాసభను జయప్రదం చేయడానికి చురుకుగా సన్నాహాలు జరుగుతున్నవి. వెయ్యిమందికి పైగా ప్రతినిధులు హాజరు కానున్నారు.

అఖిలభారత విద్యార్థి యువజన ఫెడరేషన్ల అనుబంధ సంస్థలలైన విద్యార్థి యువజనసభలు ఈ మహాసభను నిర్వహించడానికి కార్మికులు, ఉద్యోగులు, న్యాయవాదులు తదితర వర్గాల ప్రతినిధులతో విశాల ప్రాతిపదికపై సన్నాహక కమిటీని ఏర్పరచేందుకు చొరవతీసుకున్నది.

సన్నాహక కమిటీ అధ్యక్షులుగా ప్రముఖ న్యాయవాది శ్రీ బి. ఎల్. రామనాథన్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎం ఎస్ కృష్ణన్, ఎం. ఎల్. ఏ లు ఎన్నుకోబడ్డారు. సన్నాహక కమిటీ ఆఫీసు బేరర్లలో మాజీ డిప్యూటీ మేయర్, ఉద్యోగుల ప్రతినిధులు కన్నడ రచయితలు, విద్యార్థులు తదితరులున్నారు.

ఈ మహాసభకు సన్నాహంగా ఇప్పటికే, విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులు, నిరుద్యోగులైన యువకుల గ్రూపుమీటింగులు అనేకం జరిగాయి. ఈ సమావేశాలు నిర్వాహకులకు పాల్గొంటున్న వారికి ప్రోత్సాహకారిగా వున్నవి.

ఈ సన్నాహాలలో ద్వితీయ ఘట్టంగా నగరంలోని పలు ప్రాంతాల్లో బహిరంగ సభలు నిర్వహించబడుతున్నవి.

ఫిబ్రవరి 12 న ట్రేడ్ యూనియన్ ప్రతినిధుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో 25 ట్రేడ్ యూనియన్లు ప్రాతినిధ్యం వహించాయి. మహాసభను జయప్రదం చేయడానికి ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులు తమ పూర్తి సహకారం నిస్తామని ప్రకటించారు. సాధ్యమైనంత మంది ప్రతినిధులను [illegible] చేస్తామనీ, మహాసభకు విరాళాలు వసూలు చేస్తామని వారు చెప్పారు.

ఈ మహాసభకు వెయ్యిమందికిపైగా ప్రతినిధులు హాజరు కానున్నారని నిర్వాహకులు భావిస్తున్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ప్రయత్నాలు చురుకుగా సాగుతున్నవి. బెంగుళూరులో అన్ని వర్గాల ప్రజలను ఈ మహాసభ ఆకర్షిస్తున్నది. అఖిల భారత విద్యార్థి యువజనఫెడరేషన్ దేశవ్యాపితంగా నిర్వహిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక ఉద్యమంలో భాగంగా ఈమహాసభ జరుగనున్నది. ఈ సమస్యపై రాష్ట్రవ్యాపిత ఉద్యమాన్ని నిర్వహించడానికి ఈమహాసభతగునిర్ణయాలు గైకొంటుంది.

నిరుద్యోగ సమస్యను ప్రజలకు వివరించడానికి, ఈ సమస్య వివిధ అంశాల గురించి విభిన్న వ్యక్తులు రచించిన వ్యాసాలతో ఒక పుస్తకాన్ని తీసుకురావాలనిమహాసభనిర్వాహకులు నిశ్చయించారు. విద్యార్థి, యువజన సభవారుగతంలో వియత్నాం, భాషా సమస్య, అబోషేషన్ తదితర సమస్యలపైపుస్తకాలను ప్రచురించారు. అవన్నీ చాలా ఉపయోగంగా వున్నవి.

స్థానిక నాయకులతోపాటు అఖిల భారత విద్యార్థి, యువజన ఫెడరేషన్‌ల నాయకులు ఈ మహాసభకు హాజరు కానున్నారు.

విద్యార్థి, యువజన సభ ప్రయత్నాలకు కమ్యూనిస్టుపార్టీ - బెంగుళూరుజిల్లా కౌన్సిల్ హర్షం ప్రకటించింది ఈ మహాసభ సన్నాహాలలో చురుకుగా పాల్గొని, విజయవంతం చేయవలసిందిగా పార్టీ యూనిట్లనుకోరింది.

కిల్లాడ పంచాయతీ సభ్యుని హత్య

పాలకొండ, ఫిబ్రవరి 21

కిల్లాడ పంచాయతీ సభ్యుడు, సహకార సంఘం అధ్యక్షుడు అయిన శ్రీ బి. సంగన్నను ఈ నెల 14 వ తేదీన నక్సలైట్లు దారుణంగా చంపారు. బలింగిడి గూడ వద్ద ఒక ఏటిగట్టున అతని శవం పూడ్చిపెట్టి వుండగా కనిపించింది. 16 గురు పోలీసులు, 40మంది గ్రామప్రజలు వెళ్ళి శవాన్ని కనుగొన్నారు. 19 వ తేదీన శవాన్ని పోస్టుమార్టం కోసం పాలకొండ తెచ్చారు.

నక్సలైట్ల దాడులను ప్రతిఘటించడంలో సంగన్న చనిపోయేవరకు అగ్రశ్రేణిలో నిలిచారు. కిల్లాడ సర్పంచ్‌గావుండిన నక్సలైట్ అనుకూల వ్యక్తిపై అవిశ్వాస తీర్మానంతెచ్చి అతడిని పదవీచ్యుతి గావించారు. కిల్లాడ పంచాయతీలో నక్సలైట్ నాయకులైన శ్రీయుతులు కూరంగి మల్లయ్య, సూర్యనారాయణ, నోవీస్‌రావు, యమ్ కె లింగంలకు ఈ హత్యతో సంబంధమున్నట్లు తెలుస్తోంది. వీరిపై ఇదివరకే క్రిమినల్ కేసులున్నాయి. వీరు రహస్యంగా తిరుగుతున్నారు.

ఈ హత్యసందర్భంగా కొందరిని పోలీసులు అరెస్టుచేశారు. మిగిలినవారు కొండ ప్రాంతాలకు పారిపోయారు.

గత 15 రోజుల్లో నక్సలైట్లు చేసిన హత్యల్లో యిది రెండవది. మొదటిది 6 వ తేదీన జరిగింది. అప్పుడు మరణించిన ఒక వ్యక్తి ఒక చిన్న వ్యాపారి.

మరొక సందర్భంలో ఒక పశువుల వ్యాపారికి చెందిన 6 ఎద్దుల్ని బలవంతంగా తోలుకు పోయారు.

ఏజెన్సీప్రాంతంలోభద్రతపూర్తిగాలేకుండా పోయిందని స్థానిక తహసిల్‌దారు జిల్లా కలెక్టరుకు నివేదిక పంపినట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితి కారణంగా తాలూకాలో పంపిణీ చేయవలసిన తక్కావీ ఋణాలు (లక్ష రూపాయలు) పంపిణీ చేయటం సాధ్యం కాలేదని పార్వతీపురం తహసీల్‌దారు కలెక్టరుకు వ్రాసినట్లు తెలుస్తోంది.

రాబోయే అసెంబ్లీ సమావేశంలో సమగ్ర విద్యాపథకం

విద్యామంత్రి వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 22

రాబోయే రాష్ట్ర శాసనసభ సమావేశంలో ఒక సమగ్ర విద్యా పథకం ప్రవేశపెట్టబడుతుందనీ, దానికి ప్రస్తుతం తుది మెరుగులు దిద్దబడుతున్నాయని విద్యా మంత్రి నిన్న యిక్కడ చెప్పారు.

వార్షిక పరీక్షల వాయిదా ?

ఇటీవల జరిగిన తెలంగాణా ఆందోళన సందర్భంగా విద్యా సంస్థల బోధన దినాలు నష్టపడిన దృష్ట్యా రాష్ట్రంలో సంవత్సరాంత పరీక్షలను వాయిదా వేసే అవకాశం ఉన్నట్లు విద్యామంత్రి శ్రీ పి.వి. నరసింహారావు నిన్న పత్రికా విలేకరుల సమావేశంలో సూచించారు.

విద్యాసంస్థలు సక్రమంగా పనిచెయ్యడం ప్రారంభించిన తర్వాత మంచి చెడ్డలన్నీ బేరీజువేసి, ప్రభుత్వం యీ విషయంలో ఒక నిర్ణయం చేస్తుందని శ్రీ నరసింహారావు విలేకరులతో చెప్పారు.

రాష్ట్రంలో విద్యాసంస్థలు తెరచి ఉంచబడతాయనీ, హాజరవటం, కాకపోవటం విద్యార్థుల యిష్టానిష్టాలకు సంబంధించిన విషయమనీ విద్యామంత్రి చెప్పారు.

విద్యాసంస్థలు సక్రమంగా పనిచెయ్యనారంభించిన తర్వాత బోధన దినాలు ఎన్ని నష్టపడినదీ అంచనావేసిన పిమ్మట ఆ ప్రాతిపదికపై ప్రభుత్వం యీ విషయమై ఒక నిర్ణయం చేస్తుందని విద్యామంత్రి చెప్పారు.

భువనేశ్వర్‌లో నిరశనవ్రతుని మృతి

భువనేశ్వర్, ఫిబ్రవరి 21

రాజకీయ బాధితులకు పెన్షన్ కాక భూములు యివ్వాలని భువనేశ్వర్‌లో ప్రభుత్వ సచివాలయంముందు సత్యాగ్రహంచేసిన 94 మంది సత్యాగ్రహులలో ఒకరైన బిహారీ సమంత్రాయ నిన్న మరణించారు ఈ సత్యాగ్రహం ఫిబ్రవరి 18 వ తేదీన ముగిసింది.

సమంత్రాయి మరణానికిగల కారణాలను గురించి పరిశీలన జరుగుతోంది ఈయనకు ఆరోగ్యం క్షీణించినప్పుడే పోలీసులు తమ అధీనంలోకి తీసుకొన్నారు.

పుదుచ్చేరి ఎన్నికల్లో డి. యం. కె. పోటీ

మద్రాసు, ఫిబ్రవరి 21

మార్చి 9 వ తేదీన జరగనున్న పుదుచ్చేరి మధ్యంతర ఎన్నికలలో ద్రవిడ మున్నేట్ర కళగం 19 మంది అభ్యర్థులను మొట్టమొదటసారిగా పోటీ పెట్టింది.

ఈ విషయాన్ని డి. యం. కె కార్యదర్శి శ్రీ నటరాజన్ నేడిక్కడ తెలిపారు. కమ్యూనిస్టు పార్టీతోనూ, ముస్లింలీగ్‌తోనూ తమ పార్టీ ఎన్నికల సర్దుబాట్లు చేసుకున్నదని ఆయన చెప్పారు.

9 స్థానాలలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు

9 స్థానాల్లో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు, ఒక స్థానంలో ముస్లింలీగ్ అభ్యర్థి పోటీ చేస్తున్నారు

కాంగ్రెసుపార్టీ 30 స్థానాలలోనూ పోటీ చేస్తున్నది.

పుదుచ్చేరిలోని 20 సీట్లలో 13 సీట్లకు, కరైకాల్‌లోని 7 సీట్లలో 6 సీట్లకు డి యం. కె పోటీ చేస్తున్నది. మాహె, యానాం సీట్లలో ఇండిపెండెంట్లను డి యం. కె బలపరుస్తున్నది.

మార్క్సిస్టుపార్టీ తోడ్పాటునుకూడ డి. యం. కె అర్థించింది.

కేరళలో మార్చి 6 న విజయోత్సవం

ఐక్య సంఘటన నిర్ణయం

తిరువనంతపురం, ఫిబ్రవరి 21

కేరళ ఐక్య సంఘటన ప్రభుత్వానికి రెండేళ్ళు నిండిన సందర్భంగా మార్చి 6 వ తేదీన ప్రజాస్వామ్యానికి విజయోత్సవంగా జరపాలని కేరళ ఐక్యసంఘటన సమన్వయ కమిటీ నిన్న యిక్కడ నిర్ణయించింది.

సమన్వయ కమిటీ సమావేశం 3 రోజుల పాటు జరిగింది.

ఆ రోజున రాష్ట్ర వ్యాపితంగా బహిరంగ సభలు జరుపుతామని, గత రెండు సంవత్సరాలలో సాధించిన విజయాలను ప్రజలకు వివరిస్తామని సమన్వయ కమిటీ కన్వీనరు శ్రీ అటికోడ్ రాఘవన్ పత్రికా విలేకరులతో అన్నారు.

కేరళపట్ల కేంద్రం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి స్వస్తి చెప్పేందుకు ప్రజలు సమీకృతులు కావలసిందిగా కూడ ఐక్యసంఘటన పిలుపిచ్చింది.

మార్చి 6 వ తేదీన జిల్లా కేంద్రాలలో జరిగే బహిరంగసభలలో రాష్ట్ర మంత్రులు, ఐక్య సంఘటన నాయకులు ప్రసంగిస్తారు.

అయితే, మార్చి 6 వ తేదీన ఐక్యసంఘటన దుష్కృత్యాలు చేసిందని ఆరోపిస్తూ విద్రోహదినం జరపాలని కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ నిర్ణయించింది.

విద్యకు అధిక కేటాయింపులు

అవసరమని డాక్టర్ కొఠారి ఉద్ఘాటన

జైపూర్, ఫిబ్రవరి 22

వనరుల కొరత కారణంగా విద్యావ్యవస్థ పునర్నిర్మాణం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నదని తాను భావిస్తున్న కారణంగా, పంచవర్ష ప్రణాళికలో విద్య కొరకు నిధులను ఎక్కువగా కేటాయించాలని విశ్వవిద్యాలయ[illegible] గ్రాంట్సు కమిషన్ అధ్యక్షు[illegible] డా॥ డి. యస్. కొఠారి నే[illegible]డ రాజస్థాన్ విశ్వవిద్యాలయంలోస్నాతకోత్సవ ప్రసంగం చేస్తూ ఉద్ఘాటించారు.

ప్రస్తుతం 3 శాతాన్ని విద్యకు వినియోగిస్తున్నారు. 1786 నాటికి విద్యపై వినియోగం 6 శాతానికి చేరుకోవాలని విద్యా కమిషన్ సూచించిందని ఆయన చెప్పారు.

ప్రతి పది సంవత్సరాలకు శాస్త్రీయ విజ్ఞానం రెట్టింపు అవుతున్నది. మన విద్యా విధానంలో అధునాతన శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రవేశ పెట్టడం ఆవశ్యకం మరింత ఉన్నదని మారిన పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ విజ్ఞానాన్ని యిముడ్చుకోవాలని ఆయన నొక్కి చెప్పారు.

నిన్నటి విద్యా విధానం నేటి పరిస్థితులకు, రేపటి అవసరాలకు, త్వరితంగా మారుతున్న నేటి ప్రపంచంలో సరిపడదని ఆయన అన్నారు.

విజ్ఞానాన్ని వినియోగించుకోవడం వృత్తి పని వరకే పరిమితం కారాదు. సమాజాన్ని స్తబ్దతా స్థితినుంచి పురోగమనం వైపు మళ్ళించేందుకు వినియోగించాలని ఆయన చెప్పారు.

పటుతరమైన, అభ్యుదయకరమైన విశ్వ విద్యాలయాల ఆవశ్యకత ఉన్నది. ఇవి విజ్ఞానాన్ని అభివృద్ధి చేసే, వెదజల్లే కేంద్రాలుగా ఉండాలి. విశ్వవిద్యాలయాలు తన విద్యార్థులను, సిబ్బందిని, సభ్యులను సాంఘిక బాధ్యత కలిగిన వ్యక్తులుగా, జాతిలో మిళితమయ్యేటట్లుగా తయారు చేయాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.

గోల్కొండ ఎక్స్‌ప్రెస్

రాజధాని నుంచి 6 గంటల్లో విజయవాడ చేరిక

విజయవాడ, ఫిబ్రవరి 22

విజయవాడ సికింద్రాబాద్‌ల మధ్య మార్చి 1 వ తేదీనుంచి ప్రారంభమయ్యే గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ను ప్రయోగరీత్యా నిన్న రైల్వే అధికారులు నడిపారు.

నిన్న సికింద్రాబాదులో మధ్యాహ్నం 3 25 గంటలకు బయలుదేరి విజయవాడకు 9 25 గంటలకు చేరుకుంది. రెండు స్టేషన్ల మధ్యనున్న 350 కిలోమీటర్ల దూరాన్ని, గంటకు 58 కిలోమీటర్ల వేగం చొప్పున 6 గంటలలో పూరిచేసింది.

7 బోగీలున్న ఈ ఎక్స్‌ప్రెస్‌లో 36 ఫస్ట్ క్లాస్ సీట్లు వుంటాయి. థర్డుక్లాస్‌లో 400 సీట్లు వుంటాయి. ఇవికాక, భోజన వసతి సౌకర్యాలుంటాయి.

ప్రత్యేక రంగులువేసిన ఈ ట్రైన్‌లో, టిక్కెట్లు, సీట్లపై ప్రత్యేక గుర్తులు వుంటాయి.

మార్చి 1 వ తేదీనుంచి గోల్కొండ ఎక్స్‌ప్రెస్ ప్రతిరోజూ విజయవాడ సికింద్రాబాద్ మధ్య నడుస్తుంది. ఈరైలు ఖమ్మం, డోర్నకల్, వరంగల్ ఖాజీపేట స్టేషన్‌లలో ఆగుతుంది.

గుంటూరు, నర్సాపురం, మద్రాసునుంచి వచ్చే ప్రయాణీకులకు ఈ ఎక్స్‌ప్రెస్ అందుబాటులో వుండే విధంగా దీని రాకపోకల వేళలు నిర్ణయించబడ్డాయి అలాగే సికింద్రాబాద్ నుంచి ఈ ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడ చేరుకున్న ప్రయాణీకులకు రాజమండ్రి, గుంటూరు వెళ్ళడానికి విజయవాడ రైల్వే స్టేషన్‌లో రైళ్ళుసిద్ధంగా వుంటాయి.

మంత్రులు నటులు కానున్నారా?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి22

మంత్రులు సినీ నటులకు సన్నిహిత మౌతున్నారని, బహుశా [illegible] భావిలో వీరి పాత్రలవారు, వారి పాత్రలు వీరు మార్చుకొనవచ్చునని హిందీ చలన చిత్రరంగ హాస్య నటుడు శ్రీ ఐ. ఎస్. జోహార్ చలోక్తి విసిరారు.

గాలిబ్ సంస్మరణ సభలో నిన్న సాయంత్రం ప్రసంగిస్తూ, మంత్రులు నటులకు సన్నిహితులౌతున్నారు. నటులు మంత్రులు, మంత్రులు నటులయినా కావచ్చునని ఆయన వ్యాఖ్యానించారు.

కొందరు మంత్రులు తమ వేషధారణ, పద్ధతులను నటులను పోలియుంటున్నారు అని అన్నారు.

యుగోస్లావ్ వ్యాపార బృందం ఆగమనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

ఇతర దేశాలలో భారతీయ వాణిజ్యవేత్తలతో కలసి పరిశ్రమలను స్థాపించే అవకాశాలపై చర్చించేందుకు 16 మంది సభ్యులుగలయుగోస్లావియా వ్యాపారబృందం నేడు యిక్కడకు వచ్చింది.

మేజర్ మిర్కో నాయకత్వాన గతవారంలో యిక్కడకు వచ్చిన యుగోస్లావేకియా ప్రభుత్వ బృందం, భారత ప్రభుత్వ అధికారులతో దీర్ఘకాల వాణిజ్య ఒప్పందం విషయమై చర్చలు జరుపుతున్నది' గత 5 రోజులుగా ఈ చర్చలు అధికారస్థాయిలో జరుగుతున్నాయి. ఒకటి, రెండు రోజులలో సంప్రదింపులు ముగిసిన అనంతరం ఒప్పందం విషయమై ప్రకటన వెలువడవచ్చునని భావిస్తున్నారు.

16 మంది సభ్యుల వాణిజ్య బృందానికి బోజిదరెవిక్ నాయకత్వం వహిస్తున్నారు. యిక్కడకు వచ్చిన వెంటనే పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఇతర విషయాలతో పాటు భారతీయ వస్తువులను యుగోస్లావియా కొనుగోలుచేసే విషయం కూడా చర్చలు జరుగుతాయని అన్నారు.

జంటనగరాల్లో రైల్వే టర్మినల్

రేషనలైజేషన్ రద్దుకు విజ్ఞప్తి

హైదరాబాదు, ఫిబ్రవరి 22

జంటనగరాల రైలుస్టేషన్లు రెండింటిలోనూ తూర్పు, పశ్చిమాలనుండి వచ్చే రైళ్ళన్నీ ఆగే ఏర్పాటుచేసి, ప్రస్తుతం చెలరేగుతున్న వివాదాన్ని పరిష్కరించవలసిందిగా కోరుతూ కమ్యూనిస్టు నాయకులు, శాసనమండలి సభ్యులు శ్రీ మఖ్దూమ్ మొహియుద్దీన్ ఆంధ్ర ముఖ్యమంత్రికి ఒక మెమొరాండంలో నిన్న విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రాంతంలో రైలు మార్గం ఏర్పాటయిన నాటినుండీ హైదరాబాదు, సికింద్రాబాదుల మధ్యగల దూరాన్నీ, ప్రజల సౌకర్యాన్నీ దృష్టిలో ఉంచుకొని, హైదరాబాదుకూ, సికిందరాబాదుకూ కూడ రైళ్ళువెళ్ళే ఏర్పాటు ఉండేది. అలాంటిదిప్పుడు పొదుపు (రేషనలైజేషన్) పేరున తూర్పుకు వెళ్ళే, తూర్పు నుండి వచ్చే రైళ్ళను సికిందరాబాదులోనూ, పశ్చిమానికి వెళ్ళే పశ్చిమంనుండి వచ్చే రైళ్ళను హైదరాబాదులోనూ ఆపి వేసే కొత్త మార్పువల్ల ప్రజలు అనేక యిబ్బందులకు గురవుతారు. జంటనగరాల విస్తృతి దృష్ట్యా ఒక ప్రాంతానికీ మరో ప్రాంతానికీ మధ్య 10-15 మైళ్ళ దూరం కూడా ఉంటున్నది ఒక్కొక్కరూ తమకుదగ్గర రైలుస్టేషన్‌ను - హైదరాబాదుగాని సికింద్రాబాదుగాని - చేరుకోవాలంటే మూడేసి బస్సులు మారవలసి రావటం, కొన్ని ప్రాంతాల్లో బస్సుసౌకర్యం లేకపోవడం వలన ప్రజలు యిబ్బందుల పాలవుతున్నారు.

సికింద్రాబాదు హైదరాబాదుల మీదుగా నేరుగా ప్రయాణం చేసేవారికి కూడా యీ రేషనలైజేషన్ పథకం అనుకూలంగాలేదు. రైళ్ళు అర్థరాత్రివేళ, అపరాత్రివేళ జంటనగరాలను చేరుకునే అవకాశముండి బస్సు సౌకర్యంలేక ప్రజలు యిబ్బంది పడుతున్నారని, అందుచేత రేషనలైజేషన్ పథకాన్ని రద్దుచేసి, హైదరాబాదు, సికిందరాబాదులు ఎప్పటివలెనే రైళ్ళను నడిపే పూర్వపద్ధతిని పునరుద్ధరించాలనీ శ్రీ మఖ్దూమ్ తన మెమొరాండంలో కోరారు.

కొత్తగా ప్రారంభించనున్న గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌కు హైదరాబాద్ బ్రాడ్‌గేజిస్టేషనే మొదటి, ఆఖరు స్టేషనుగా ఉండాలనికూడా ఆ మెమొరాండం యాచించింది.

జంటనగరాలకు జంటరైలు మార్గం

రేషనలైజేషన్ పథకాన్ని రద్దు చేసి, చతుర్థ ప్రణాళికా కాలంలో హైదరాబాదు, సికిందరాబాదుల మధ్యమార్గాన్ని జంటమార్గ నిర్మాణపథకంలో చేర్చాలి. అవసరమైతే యిందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం కూడా కొంత వ్యయాన్ని భరించాలి గత ప్రణాళిక కాలంలో యీ ప్రాంతపు రైలు మార్గాల నిర్మాణాభివృద్ధులకు కేటాయించబడిన నిధులలో ఖర్చు కాకుండా మిగిలిపోయిన మొత్తాలను యీ జంట మార్గ నిర్మాణానికి వినియోగించాలి.

ఇటువంటి తీవ్రమైన మార్పులు చేయటానికి పూనుకొనే ముందు రైల్వేశాఖ ప్రజాభిప్రాయాన్ని పరిగణించి ఉండాల్సి వుంది. రైల్వే యూజర్స్ కమిటీలో విస్తృత ప్రాతినిధ్యం కల్పించాలనీ కూడా మెమొరాండంలో శ్రీ మఖ్దూం సూచించారు.

దక్షిణ మధ్యరైల్వే అధికారులు యీ సంవత్సరం జనవరి 1 నుండి 'రేషనలైజేషన్ ఆఫ్ టెర్మినల్స్' పథకాన్ని అమలు జరుపుతున్నసంగతి పాఠకులకు తెలిసినదే. పూరీ ప్యాసింజరుకు, విజయవాడ ప్యాసింజరుకు అన్వయించబడిన యీపథకం పట్ల ఎం. ఎల్. ఏలు, శాసనసభ్యులు, ప్రజలు, పెక్కు రాజకీయపార్టీలు తమ అసమ్మతిని వ్యక్తం చేస్తున్న విషయంకూడా తెలిసినదే.



చూచినంత మేర భూముల పచ్చని పంట
మనసుకి కలిగిస్తుంది సంతోషపు విలువ
పోగొడుతుంది కడుపులోని ఆకలి మంట
అది కూపర్ డీజెల్ పంపుసెట్టు చలవ

కూపర్ డీసెల్ పంపుసెట్టు
COOPER
వర్టికల్ ఇంజన్స్: 3-15 బి.హెచ్.పి.
హారిజాంటల్ ఇంజన్స్: 5-40 బి.హెచ్.పి.
కూపర్ ఇంజనీరింగ్ లిమిటెడ్

కూపర్ ఇంజనీరింగ్ లిమిటెడ్, 11 బ్లాక్, 8570-1-1 రాష్ట్రపతి రోడ్, 3 వ ఫ్లోర్, సికింద్రాబాద్-3
శ్రీకాకుళం జిల్లాకు డీలరు : మెసర్స్ మాస్టర్ మిల్‌స్టోర్సు, మెయిన్ రోడ్, విజయనగరం, శ్రీకాకుళంజిల్లా
కృష్ణాకు డీలరు : మెసర్స్ వెల్డన్ మెషినరీ & స్పేర్స్ కాన్వెంట్ స్ట్రీట్, విజయవాడ(ఆం.ప్ర)
హైదరాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, అదిలాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్, ఖమ్మం, నల్లగొండలకు డీలరు : మెసర్స్ షా ఆటో ఇంజనీరింగ్ కంపెనీ ప్రై. లిమిటెడ్, రాష్ట్రపతిరోడ్, పి.బి. నెం. 83, సికింద్రాబాద్.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: వేములపల్లి శ్రీకృష్ణ, ముద్రణ : స్వతంత్ర ఆర్టుప్రింటర్స్, విజయవాడ-4.